
ఆదివారం 14 జూన్ 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఆర్జీయూకేటీ బీటెక్ ప్రవేశాల


**ఎంపిక జాబితా విడుదల**

మంత్రి నారా లోకేష్ అభినందన

- వివరాలు 2 లో..

# గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ

- జలధార-జలహారతి పనుల్లో అధిక ప్రాధాన్యం
- ఉపాధి హామీ నిధులు పూర్తిగా వినియోగం
- వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రణాళిక సిద్ధం
- ప్రతి జిల్లా ఒక వినూత్న విధానం అమలు చేయాలి
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు



2

జలధార-జలహారతి పనుల్లో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ-అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జలధార పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. నీటి భద్రత విషయంలో ప్రతి జిల్లా ఒక వినూత్నమైన విధా నాన్ని అమలు చేయాలని, జలధారలో స్థానికులు, రైతులు, నీటి సంఘాలను భాగస్వాములు చేయాలని తెలిపారు. జిల్లాల వారీగా భూగర్భ జలాల పునరుద్ధరణ లెక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

# పెట్టుబడుల వేటలో..

- నేటి నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు
- సీఐఐ పెట్టుబడుల సన్నాహక రోడ్‌షోకు హాజరు
- ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో భేటీలు



2

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం సింగపూర్ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. 15వ తేదీన భారత హైకమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సమావేశం అవు తారు. పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు హాజరవుతారు. అనంతరం వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. 16వ తేదీన కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సీబీఎన్‌ఏ361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. తర్వాత 'వరల్డ్ సిటీస్ సమ్మిట్' లీడర్‌షిప్ ప్లీనరీతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. చివరిగా సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. అదేరోజు రాత్రి స్వదేశానికి తిరిగి రానున్నారు.



### రాక్షస పాలన పోయింది..
### రామరాజ్యం వచ్చింది



- గొడ్డలిపార్టీని హిందువులు బహిష్కరించాలి
- ధర్మబద్ధ పరిపాలనకు మద్దతు ఇవ్వాలి
- ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షుడు అట్లూరి, స్వామీజీలు
- తిరుపతిలో హిందూ ఐక్యతా యాత్ర

4

# తోకముడిచిన గొడ్డలి పార్టీ

**మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు డుమ్మా**

**కూటమి నేతల సవాల్‌కు పరార్**

మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ దుష్ప్రచారం బట్టబయలైంది. అబద్ధాల నిరుద్యోగుల్లో ఆందోళన సృష్టించడం, ప్రజలను తప్పు దారి పట్టించడమే లక్ష్యంగా ఆ పార్టీ కొన్నిరోజులుగా విషప్రచారం చేస్తోంది. ఇందుకు విద్యాశాఖ ఆధారాలతో కౌంటర్ ఇచ్చింది. అయినా గొడ్డలి పార్టీ నేతలు రోజూ విషం చిమ్ముతూనే ఉన్నారు. డీఎస్సీ నియామకాలు, స్పోర్ట్స్ కోటాపై తాజాగా బహిరంగ చర్చకు రావాలని కూటమి సవాల్ విసరగా డుమ్మా కొట్టింది. దీంతో జగన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్త వాలు, రాజకీయ దురుద్దేశపూరితమైనవేనని తేలింది.




11

చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం కేసు..

# అటవీ ప్రాంతం జల్లెడ పట్టండి

**మరిన్ని బృందాలను రంగంలోకి దించండి**

**ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం**

కాకినాడ జిల్లా తుని మండల పరిధిలోని సీహెచ్ అగ్ర హారంలో వారం క్రితం అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి ఘటనపై డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆరా తీశారు. కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన ఆచూకీ కనుగొనేందుకు మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. దట్టమైన అడవుల్లోకి సైతం వెళ్లగలిగే అటవీశాఖ నైట్ వాచర్స్, బేస్ క్యాంప్ వాచర్స్, నిపుణుల సాయం తీసుకుని పరిసర అటవీ ప్రాంతాలను జల్లెడ పట్టాలని ఆదేశించారు.



# పంచాయతీలకు పండగ

- ఏపీకి కేంద్రం నుంచి భారీ గ్రాంట్
- రూ.16,627 కోట్లు మంజూరు
- ఈసారి అదనంగా రూ.3,827 కోట్లు
- 16వ ఆర్థిక సంఘంలో రాష్ట్రానికి ప్రాధాన్యం

- వివరాలు 3 లో..




గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించింది. రూ.16,627 కోట్లు గ్రాంట్ రూపంలో మంజూరు చేసింది. ఇందులో బేసిక్ గ్రాంట్ కింద రూ.13,302 కోట్లు.. పెర్ఫార్మెన్స్ గ్రాంట్ కింద రూ. 3,225 కోట్లు ఇచ్చింది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించి రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ నిధులు రాష్ట్రా నికి వస్తాయి. 15వ ఆర్థిక సంఘం నిధుల కన్నా ఈసారి అదనంగా రూ.3,827 కోట్లు ఇస్తూ ఏపీకి ప్రాధాన్యం ఇచ్చారు.

చైతన్యరథం

# గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ

- జలధార - జలహారతి పనుల్లో అధిక ప్రాధాన్యం
- ఉపాధి హామీ నిధులు పూర్తిగా వినియోగం
- వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రణాళిక సిద్ధం
- ప్రతి జిల్లా ఒక వినూత్న విధానం అమలు చేయాలి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): ప్రస్తుతం జరుగుతున్న జలధార-జలహారతి పనుల్లో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ-అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జలధార పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జలధా ర-జలహారతి పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. ఉపాధి హామీ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా జల ధార పనులు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ నిధుల వినియోగంలో అలసత్వాన్ని ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. నీటి మిగులు బేసిన్ల నుంచి తక్కువ నీటి లభ్యత ఉన్న బేసిన్లను కనెక్ట్ చేసే పనులను చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. జలధార పనుల కింద చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్‌లు, కాంటూర్ కందకాల పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. చిన్న వాగుల అభివృద్ధికి వాల్మీకిపురం వాగు అభివృద్ధి మోడల్ పరిశీలించాలని సూచించా రు. నీటి భద్రత విషయంలో ప్రతి జిల్లా ఒక వినూత్నమైన విధా నాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. జలధార మొదటి విడత పనులు పూర్తయిన తర్వాత చెక్ డ్యామ్‌లు, ఫామ్ పాండ్‌లు, చెరువులకు గండ్లు పడకూడదన్నారు. నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా కాలువలు, కరకట్టలలో అడ్డంకులు తొలగిం చాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. జలధార వల్ల కలిగే లాభాలను ఇరిగేషన్, అవేర్ వంటి సంస్థలు ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు. జిల్లాల వారీగా భూగర్భ జలాల పునరుద్ధరణ లెక్కలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. జలధార కార్యక్రమంలో స్థానికులు, రైతులు, నీటి సంఘాలను భాగస్వాములు చేయాలని.. దీనికి ప్రజా ప్రతిని ధులు, అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

# పెట్టుబడుల వేటలో..

- నేటి నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు
- సీఐఐ పెట్టుబడుల సన్నాహక రోడ్‌షోకు హాజరు
- ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో భేటీలు



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు. 14 తేదీ ఉద యం 11.35 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి వెళ్ల నున్నారు. సింగపూర్ చేరుకున్న అనంతరం 15వ తేదీన సింగపూ ర్ కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు ఆ దేశం లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సమావేశం అవుతారు. పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం హాజర వుతారు. అనంతరం యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్‌తో విందు సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రిలో యెన్ లింగ్‌తో సమావేశం అవుతారు. తర్వాత గూగుల్ క్లౌడ్ ఏపీఏపీ అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్‌తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాబర్ట్ యాప్‌తోనూ, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్‌తో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తోనూ భేటీ అవుతారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావే శం అవుతారు. హోంమంత్రి కె.షణ్ముగమ్, మానవవనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో చివరిగా భేటీ అవుతారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సీబీఎస్ఏ361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఏపీఏసీ సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొం టారు. సుర్బానా జురాంగ్-అమరావతి ప్లానింగ్ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సింగపూర్ ఉప ప్రధానమంత్రి, వాణి జ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో సమావేశం అవుతారు. తర్వాత 'వరల్డ్ సిటీస్ సమ్మిట్' లీడర్‌షిప్ ప్లీనరీలో పాల్గొని ప్రసం గిస్తారు. తర్వాత వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు. సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్ల అలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్ ప్రధానంగా పరిశీలిస్తారు. సీట్రియమ్ సమావేశంలోనూ పాల్గొంటారు. పర్యటనలో చివరిగా సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. సింగపూర్ పర్యటనకు ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్ర మల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఈడీబీ సీఈవో షన్మోహన్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా వెళ్లనుంది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు సహా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దుకు సీఎం బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. 16 తేదీ రాత్రి 10 గంటలకు ముఖ్యమంత్రి స్వదేశానికి తిరిగి రానున్నారు.

---

### ఆర్జీయూకేటీ బీటెక్ ప్రవేశాల

## తాత్కాలిక ఎంపిక జాబితా విడుదల

- 4,040 మంది విద్యార్థుల అర్హత
- 96.7 శాతం మంది ప్రభుత్వ విద్యార్థులే
- మంత్రి నారా లోకేష్ అభినందన

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) ఆరు సంవ త్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సు 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తాత్కాలిక ఎంపిక జాబితాను ఏపీ విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు ఆన్‌లైన్‌లో ఎంపిక ఫలితాలను మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా విడుదల చేశారు. నూజివీడు, ఆర్కే వ్యాలీ, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ప్రవేశాల కోసం ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తం 44,104 దరఖాస్తులు అందగా, వాటిలో 4,040 మంది విద్యార్థులను తాత్కాలికంగా ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో 96.7 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ఉండటం విశేషం. గ్రామీణ ప్రతిభకు పెద్దపీట వేస్తూ ప్రవేశాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఎంపిక లేఖలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల సహా యం కోసం వాట్సాప్ హెల్ప్‌డెస్క్ నెంబర్ - 9552300009ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యారంగంలో సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని, గ్రామీణ విద్యార్థుల సాధికారతకు ఈ ప్రవేశాలు దోహదపడ తాయని ఏపీ విద్యాశాఖ అధికారులు తెలిపింది. ఎంపికైనా అభ్యర్థులకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.



---



# పలాస ఎయిర్‌పోర్టుకు ముందడుగు

**భూములు ఇచ్చేందుకు రైతులు సిద్ధం**

**కలెక్టర్ సమక్షంలో అంగీకారం**

పలాస(చైతన్యరథం): పలాస నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన ఏయిర్‌పోర్టుకు అవసరమైన భూములను ఇచ్చేందుకు బిడిమి, బహడాపల్లి, భేతాళపురం, రాంపురం, లక్ష్మీపురం, గంగువాడ గ్రామాల రైతులు సుముఖం వ్యక్తం చేశారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో గత శుక్రవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గౌతు శిరీష, జేసీ ఫర్మాద్ అహ్మద్‌ఖాన్, ఆర్డీవో అప్పలరాజు సమక్షంలో రైతుల భూములకు నష్ట పరిహారం, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై చర్చించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. సమగ్ర అభివృద్ధి కృషి చేస్తానని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు నిర్మా ణానికి సహకరిస్తామని, తమ భూములు ఇచ్చేందుకు సిద్ధమని రైతులు అంగీకారం తెలిపారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడు తూ రైతుల సుముఖంతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ముందడుగు పడిందన్నారు. ఇదే స్ఫూర్తితో భావితరాల భవిష్యత్తు అభివృద్ధి కోసం మిగతా రైతులు కూడా ముందుకు రావాలని కోరారు.

# ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సీఎం పర్యటన

## నెలాఖరులోపు కొండపి, గిద్దలూరుకు వచ్చే అవకాశం

ఒంగోలు(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెలాఖరు లోపు ఉమ్మడి జిల్లాలో పర్యటించ నున్నారు. ఈనెల 20 నుంచి 27వ తేదీలోపు ఇటు ప్రకాశం, అటు మార్కాపురం జిల్లాలోనూ ఆయన పర్యటనకు రానున్నారు. ఆ మేరకు ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఇతర ముఖ్యనేతలకు సమాచారం కూడా ఇచ్చారు. ప్రాథమికంగా అందుతున్న సమాచా రం ప్రకారం ఈనెల 20న ప్రకాశం, 27న మార్కా పురం జిల్లాలకు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తం గా విస్తృతంగా పర్యటనలు చేస్తున్న సీఎం చంద్రబాబు ప్రతి నియోజకవర్గాన్ని కనీసం ఒక్కసారైనా సందర్శిం చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత ప్రకాశంజిల్లాలోని ఎస్ఎన్‌పాడు, కందుకూరు, దర్శి నియోజకవర్గాలు.. మార్కాపురం జిల్లాలోని మార్కాపురం, వైపాలెం, కనిగిరి నియోజ కవర్గాల్లో పర్యటనలు పూర్తిచేశారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రధా నమైన ప్రభుత్వ పథకం ప్రారంభోత్సవం లేదా



కీలక అంశంపై ప్రజాచైతన్యం లక్ష్యంగా ఆయన పర్యటనలు సాగుతున్నాయి.

### జలధార-జలహారతిపై అవగాహన

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార-జలహారతి కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కోసం నిర్వహించే కార్యక్ర మాన్ని ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేయాలని భావిస్తు న్నారు. సీఎం ఇక జిల్లాలోని ఒంగోలు, అద్దంకి, కొండపి నియోజ కవర్గాల్లో పర్యటించాల్సి ఉంది. సెప్టెంబరులో ఒంగోలు మునిసి పాలిటీ 150 ఏళ్ల ఉత్సవాలకు వస్తారని సమాచారం. దీంతో అద్దంకి లేదా కొండపి సెగ్మెంట్లలో జలధార కార్యక్రమం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఆ రెండుచోట్ల నుంచి ప్రాతినిథ్యం వహిస్తు న్న మంత్రులు గొట్టిపాటి రవికుమార్, స్వామి చర్చించుకుని తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉండగా కొండపివైపే వారు మొగ్గుచూపినట్లు సమాచారం. దీంతో ఆ నియోజకవర్గంలోనే పర్యటన ఉండే అవకాశం ఉంది.

### గిద్దలూరులో 'సంజీవని'

హెల్త్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన సంజీవని కార్యక్రమాన్ని ఈనెల 27న ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ప్రయోగాత్మకంగా కుప్పం నియోజకవర్గంలో, చిత్తూరు జిల్లాలో ఈ పథకం అమలు చేపట్టారు. ఈ ఏడాది ఆగస్టు 15లోపు మొత్తం పీహెచ్‌సీల పరిధిలో అమలు చేయాలని నిర్ణ యించారు. అలా మూడో విడత సంజీవని కార్యక్రమాన్ని ఈనెల 27న గిద్దలూరు నియోజకవర్గం నుంచి ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు రానున్నట్లు సమాచారం. అందుకు సంబంధించి అక్కడి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి కూడా సమాచారం ఇచ్చారు. రెండు, మూడురోజుల్లో పూర్తి స్పష్టత రానుంది.

# పంచాయతీలకు పండగ




- ఏపీకి కేంద్రం నుంచి భారీ గ్రాంట్
- రూ.16,627 కోట్లు మంజూరు
- ఈసారి అదనంగా రూ.3,827 కోట్లు
- 16వ ఆర్థిక సంఘంలో రాష్ట్రానికి ప్రాధాన్యం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభి వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. 16 ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు 16,627 కోట్ల రూపా యలను గ్రాంట్ రూపంలో మంజూరు చేసింది. ఇందులో బేసిక్ గ్రాంట్ కింద రూ.13,302 కోట్లు.. పెర్ఫార్మెన్స్ గ్రాంట్ కింద రూ.3,225 కోట్లు ఇచ్చింది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించి రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ నిధులు రాష్ట్రా నికి వస్తాయి. గత ఐదేళ్ల కాలానికి 15వ ఆర్థిక సంఘం రూ. 12,800 కోట్లు కేటాయించగా.. 16వ ఆర్థిక సంఘం కాలానికి అదనంగా రూ.3,827 కోట్లు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ రూపంలో వస్తున్న నిధులతో గ్రామాల్లో తాగునీటి సరఫ రా, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలకు ఖర్చు చేయాలి. ఈ నిధుల నుంచి రోడ్ల పనులకు 10 శాతం వరకు మాత్రమే వెచ్చించాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తాన్ని గ్రామంలో ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల అవసరాల కోసం వినియోగించాల్సి ఉంటుంది.

### గ్రామ పంచాయతీలకు 70 శాతం

రాష్ట్రానికి కేటాయించిన మొత్తం నిధుల్లో 70 శాతం గ్రామ పంచాయతీలకు, 15 శాతం మండల పరిషత్‌లకు, మరో 15 శాతం జిల్లా పరిషత్‌లకు కేటాయిస్తారు. ఈ నిధులు విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. పం చాయతీ, జిల్లా, మండల పరిషత్తులకు ఎన్నికలు నిర్వహించాలి. మూడు గ్రామీణ సంస్థలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాలి. గ్రామం నుంచి మండల, జిల్లా స్థాయి వరకు అభివృద్ధి ప్రణాళికలను ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

### గత ప్రభుత్వంలో నిధుల మళ్లింపు

గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థలు, పారిశుద్ధ్యం గురించి అస్సలు పట్టించుకోలేదు. ఇక రోడ్లు ఎంత దారుణంగా ఉండేవో ప్రజలం దరికీ తెలుసు. అప్పట్లో కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్లించడంతో.. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జాడ లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరా.. సిమెంట్ రోడ్ల నిర్మాణం వంటి పనులతో రూరల్ ఏరియాల్లో డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేస్తోంది. 16వ ఆర్థిక సంఘం నిధులతో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అవకాశం ఉంటుంది.

# ల్యాండ్ పూలింగ్‌కు సహకరించండి

## రైతుల సందేహాలను నివృత్తి చేసిన మంత్రి నారాయణ

అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిలోని హరిశ్చంద్రపురం, వడ్డమాను గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. సభల్లో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, సీఆర్డీఏ అధికారులు హాజరయ్యారు. మంత్రి నారాయణ సమక్షంలో పలువురు రైతులు ల్యాండ్ పూలింగ్‌కు తమ భూములు అందించారు. రైల్వే స్టేషన్, రైల్వే లైన్, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ చేపడుతోందని మంత్రి వివరించారు. భూములను త్వరగా పూలింగ్‌కు ఇస్తే అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత వచ్చిన నేపథ్యంలో ఎప్పటికీ రాజధాని మారదని మంత్రి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్‌పై రైతులు అడిగిన సందేహాలను మంత్రి సభలోనే నివృత్తి చేసి, త్వరితగతిన భూములు అందించాలని కోరారు.

# వేదవతి ఎత్తిపోతలకు కదలిక

***వాప్కోస్‌కు డీపీఆర్ తయారీ బాధ్యత***

***రిపోర్ట్ వచ్చాక నిధుల విడుదలపై దృష్టి***

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు వేదవతి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. కర్నూలు జిల్లా హాలహర్వి మండలం గుల్యం గ్రామం వద్ద వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జలసంఘం మార్గదర్శకాల ప్రకారం డీపీఆర్ తయారుచేసే బాధ్యతను వాప్కోస్‌కు అప్పగిస్తూ జలవనరుల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డీపీఆర్ వచ్చాక నిధుల విడుదలపై దృష్టి సారిస్తుం ది. 80 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన ఈ పథకానికి అటవీ, పర్యావరణ శాఖ అనుమతులు సాధించే బాధ్యతను వాప్కోస్‌కే అప్పగించారు.



# మచిలీపట్నం అభివృద్ధికి ముందుకొచ్చిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్

- గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సదుపాయాలకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్
- యువత, మహిళల స్వయం ఉపాధికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్
- మంత్రి కొల్లుతో సమావేశం
- ప్రతిపాదనలు వివరించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు

మచిలీపట్నం (చైతన్య రథం): మచిలీపట్నంలో తాగునీరు, స్వయం ఉపాధికి అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ (బెంగళూరు) ముందుకొచ్చింది. మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీతో ఆర్ట్ ఆఫ్



లివింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు జయచంద్ర, యాదవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని తీర ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత, మహిళలకు స్వయం ఉపాధికి అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదించారు. తీర ప్రాంతంలో పచ్చదనం పెంపు, సివిల్ సర్వీసెస్ ఆశావాహులకు అవసరమైన ఉచిత శిక్షణా కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించారు. పైలెట్ ప్రాజెక్టుగా మచిలీపట్నం మండలంలోని పెదపట్నం, పల్లెతుమ్మలపాలెం గ్రామాల్లో తాగునీటి ప్రాజెక్టు అమలుకు సంస్థ ప్రతినిధులు తమ ప్రణాళికను వివరించారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వానికి ప్రజలే సుప్రీం లీడర్స్

- ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి మా ప్రథమ కర్తవ్యం
- గత ఐదేళ్లు సమస్య చెప్పుకునే దిక్కులేకుండా చేశారు
- బ్రిటీష్ దోపిడీకంటే వైసీపీ దోపిడీలే ఎక్కువ
- గొడ్డలి పార్టీకి గడ్డి పెట్టినా బుద్ధి రాలేదన్న మంత్రి కొల్లు



మచిలీపట్నం (చైతన్య రథం): కూటమి ప్రభుత్వానికి ప్రజలే సుప్రీం అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండడం, వారి సమస్యల్ని పరిష్కరించడం కోసమే వారంలో ఒకరోజు తప్పకుండా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ రాష్ట్రంలో అలజడులు సృష్టించడం, గొడవలు చేయడం తప్ప అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కానీ నేడు ప్రజల నుండి సమస్యలన్నీ తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. మచిలీపట్నం నియోజకవర్గంలో ఇప్పటి వరకు 408 ఫిర్యాదులు రాగా 318 పరిష్కరించాం. మిగిలినవి కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

“2014-19 మధ్య రాష్ట్రాన్ని ఒక్కో ఇటుక పేర్చి నిర్మించుకున్నాం. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. దోపిడీయే పరమావధిగా పీడించారు. ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం చేసి జేబులు నింపుకున్నారు. ప్రభుత్వ ఖజానాను ఊడ్చిపడేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ రాష్ట్ర నిర్మాణం చేపట్టాం. ఇబ్బందులన్నింటినీ ఎదురొడ్డి పోరాడుతున్నాం. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా 63 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ చేశాం.

గత ఐదేళ్లు రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలంటేనే భయపడే పరిస్థితి కల్పించారు. లులూ, అమరరాజా లాంటి ప్రఖ్యాత కంపెనీలు ఏపీని వదిలి వెళ్లిపోయేలా చేశారు. కానీ నేడు ఏపీకి పెట్టుబడులు వస్తున్నాయి. ఏపీ బ్రాండ్ ఇమేజ్ పునఃప్రతిష్ఠించడంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టాయి. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల మంది ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం. గుంతలు లేని రోడ్లను సాకారం చేసి చూపించాం. సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తున్నాం. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రాయలసీమలో హంద్రీనీవా పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. మేము అభివృద్ధిపై దృష్టి పెట్టి పని చేస్తుంటే.. జగన్ రెడ్డి మాత్రం రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొట్టడమే లక్ష్యంగా దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నాడు. వెన్నుపోటు అంటూ ప్రజల్ని రెచ్చగొడుతున్నాడు. జగన్ రెడ్డిని మించిన వెన్నుపోటుదారుడు దేశంలో ఎవరైనా ఉన్నారా? 151 మంది ఎమ్మెల్యేలుండి కూడా ఐదేళ్లలో ఈ గొడ్డలి పార్టీ కనీసం అభివృద్ధి చేయలేదు. కానీ నేడు పోల వరం, అమరావతి, స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ లాంటి అనేక ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయి.

లక్ష కోట్లతో పుట్టపర్తిలో యుద్ధవిమానాల తయారీ సంస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. లక్షన్నర కోట్లతో అనకాపల్లిలో అర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన చేశాం.లక్ష కోట్లతో గూగుల్ డేటా సెంటర్ తీసుకొచ్చాం. రాయలసీమలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకు తయారీ సంస్థ వచ్చింది.అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటుచేశాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో పోర్టులు పూర్తి చేస్తున్నాం. అన్ని ప్రాంతాలను అనుసంధానిస్తూ రోడ్లు నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక జగన్‌రెడ్డి దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నాడు. ఐదేళ్లు రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచిందే కాక.. ఇప్పుడు మళ్లీ కుట్రలు చేస్తున్నాడు. బ్రిటీషర్ల దోపిడీ కంటే జగన్‌రెడ్డి దోపిడీయే ఎక్కువ అన్నట్లు తయారైంది. తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సంతకాలు సేకరించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. బాబాయిని గొడ్డలి వేటువేసిందే కాక.. న్యాయం చేయమన్న సోదరిపై నెపం నెట్టి వెన్నుపోటు పొడిచాడు.

జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజాప్రతినిధులంతా పోటీపడి నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. గ్రామస్థాయి నుండి మనంచేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడు తీసుకోవాలి” అని మంత్రి కొల్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, బాబాప్రసాద్, పట్టణాధ్యక్షులు లోగిశెట్టి స్వామి, గ్రామీణ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## రాక్షస పాలన పోయింది..

# రామరాజ్యం వచ్చింది

- వైసీపీని హిందువులు బహిష్కరించాలి
- ధర్మబద్ధ పరిపాలనకు మద్దతు ఇవ్వాలి
- ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షుడు
- అట్లూరి నారాయణరావు, స్వామీజీలు
- తిరుపతిలో హిందూ ఐక్యతా యాత్ర
- పాల్గొన్న హిందూ సంఘాలు, భక్తులు
- గొడ్డలిపార్టీకి వ్యతిరేకంగా నినాదాలు

తిరుపతి(చైతన్యరథం): రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మఠాధిపతులు,పీఠాధిపతులు,స్వామీజీలు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలో రాక్షస పాలనకు ముగింపు- రామరాజ్యానికి రెండేళ్లు పేరిట హిందూ ఐక్యత భారీ బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం కచ్చపి ఆడిటోరియం నుంచి అలిపిరి వరకు హిందూ ఐక్యత పాదయాత్ర చేపట్టారు.రాక్షస పాలన పోయింది..రామరాజ్యం వచ్చింది అంటూ పెద్దఎత్తున ప్లకార్డులు ప్రదర్శించారు. హిందూ ఐక్యత యాత్రలో సుమారు 800మంది స్వామీజీలు, హిందూ సంఘాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏపీ సాధు పరిషత్ గౌరవ అధ్యక్షుడు అట్లూరి నారాయణరావు,పలువురు స్వామీజీలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వపాలనలో రాష్ట్రవ్యాప్తంగా 300కు పైగా దేవాలయాలపై దాడులు, ధ్వంస ఘటనలు చోటుచేసుకున్నాయని ధ్వజమెత్తారు.తిరుమలలో భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అన్నదానంలో నాణ్యత లోపించిందని, లడ్డూ ప్రసాదం విషయంలో కూడా వివాదాలు తలెత్తాయని పేర్కొన్నారు. అలాగే తిరుమ లలో క్రైస్తవ ప్రచారం జరిగిందని తాము ఆధారాలతో సహా గతంలో వెల్లడించామని గుర్తుచేశారు. హిందూ సమాజం భవిష్యత్తులో మరింత అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలని స్వామీ జీలు పిలుపునిచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు బాధ్యతగా వ్యవహరించాలని, సమాజంలో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రంలో ధర్మపాలన, సనాతన సంప్రదాయాల పరిరక్షణ కొనసాగాలని, ప్రజలు ఎల్లప్పుడూ ధర్మబద్ధమైన పరిపాలనకు మద్దతు ఇవ్వాలని కోరారు. హిందువుల ఐక్యతే సమాజ బలమని, అందరూ కలిసికట్టుగా హిందూ ధర్మ రక్షణకు కృషి చేయాలని పాదయాత్ర ద్వారా సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు, స్వామీజీలు, భక్తులు, శ్రీనివాసానంద సరస్వతి స్వామి, శివానంద స్వామి, తిరు క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్, దయానంద స్వామి, గణపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.




---

## తుది దశకు

# విశాఖ-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే

### జామి దగ్గర ఇంటర్ ఛేంజ్ పూర్తి

### పర్యాటకులను ఆకట్టుకునేలా వ్యూ

అమరావతి(చైతన్యరథం):ఉత్తరాంధ్ర వాసుల దశాబ్దాల నిరీక్షణకు తెరపడనుంది. వాణిజ్య ప్రగతికి సరికొత్త రహదారిపడనుంది. విశాఖపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్ కేవలం ఆరేడు గంటల్లో చేరుకునేలా చేపట్టిన ఆరువరుసల యాక్సెస్ కంట్రోల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఏపీ మీదుగా వెళ్లే మరో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పనులు ముగింపుదశకు వచ్చాయి. ఉత్తరాంధ్రలో కీలకమైన ఈ హైవేకు సంబంధించి విజయనగరం జిల్లా జామి దగ్గర ఇంటర్‌ఛేంజ్ కూడా పూర్తిచేశారు. జామి దగ్గర ఈఇంటర్ ఛేంజ్ చూడటానికి అందంగా కనిపిస్తోంది. ఈ ఇంటర్ ఛేంజ్ చుట్టూ పచ్చని పొలాలు మధ్యలో నల్లగా చూడటానికి సుందరంగా కనిపిస్తోంది. డ్రోన్ వ్యూలో ఈ ప్రదేశం పర్యాటకులను ఆకర్షిస్తోంది. అలాగే ఈ ఎక్స్‌ప్రెస్ వే పనులు ముగింపు దశగా రాగా త్వరలోనే వాహనాలను అనుమతించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం రాయ పూర్ వెళ్లాలంటే విశాఖ పట్నం నుంచి సాలూరు, కోరాపుట్, జైపూర్ మీదుగా వెళ్లాలి. లేదంటే బొబ్బిలి, పార్వతీ పురం, రాయ గడ వైపు నుంచి వెళ్లొచ్చు. ఈ రెండు దారుల్లోనూ ప్రయాణానికి సుమారు 13గంటలు పడుతుంది. ఈ కొత్త దారి నిర్మాణంతో కేవలం 6 నుంచి 7 గంటల్లోనే గమ్యస్థానం చేరుకునే అవకాశ ముంది. ఈ ఇంటర్‌ఛేంజ్ ద్వారా ప్రయాణికులు విజయనగరం, శృంగవరపు కోటకు చేరుకోవచ్చు. ఈ ప్రాంతాల నుంచి ఎక్స్‌ప్రెస్ వేపైకి కూడా ప్రవేశించవచ్చు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీలో నేషనల్ హైవేలపై ఫోకస్ పెట్టింది. అలాగే అమరావతికి నేషనల్ హైవేలను కనెక్ట్ చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన విశాఖపట్నం-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణ పనులు ముగింపు దశకు వస్తు న్నాయి. ఈ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేపైకి చేరాలన్నా, రెండు వైపులకు వెళ్లాలన్నా ఈ ఇంటర్ ఛేంజే చాలా కీలకం. ముఖ్యంగా విజయనగరం జిల్లాలోని గంట్యాడ, జామి, ఎస్.కోట మండలాల



రాకపోకలకు ఉద్దేశించిన ఈ రింగ్ రోడ్డుతో ప్రస్తుతం ఆ ప్రాంత రూపురేఖలే మారిపోయాయి. ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ నుంచి విశాఖపట్నం వరకు 6 వరుసలుగా ఈ హైవేను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ హైవేతో ఉత్తరాంధ్రలోని జిల్లాలకు కొత్త కళ వచ్చింది. విజయనగరంజిల్లా గంట్యాడమండలం కొర్లాం నుంచి కొత్తవలస మండలం కంట కాపల్లి వరకు చేపట్టిన ఈ హైవే పనులు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే మిగిలిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ హైవే పూర్తి చేస్తే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య త్వరలో రవాణా సులువు కానుంది. విశాఖ - రాయపూర్ మధ్య ఆరు వరుసల రహదారి నిర్మాణం కూడా పూర్తవుతోంది..ఈహైవేకోసం కేంద్రం రూ.20 వేల కోట్ల నిధులను ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి తెచ్చింది. ఈ హైవే పూర్తయితే విశాఖపట్నం రాయపూర్ మధ్యదూరం తగ్గుతుందని చెబుతున్నారు. దీనిని విశాఖ-రాయపూర్ ఎకనామిక్ కారిడార్ ఎక్స్‌ప్రెస్ హైవేగా పిలుస్తారు. ఏపీలో 100కి.మీ మేర ఈ రహదారిని నాలుగు ప్యాకేజీలుగా విభజించి పనులు చేస్తుండగా 70శాతం పూర్తయ్యాయి. విశాఖ నుంచి రాయపూర్‌కు మొత్తం 464కి.మీ ఆరులైన గ్రీన్‌ఫీల్డ్ హైవే ఉంటుంది. దీనివల్ల ఉత్తరాంధ్రకు పలు ప్రయోజనాలుకలగనున్నాయి.విశాఖపోర్టుకు కనెక్టివిటీ పెరుగుతుంది.యువతకు ఉపాధిఅవకాశాలు రానున్నాయి.

చైతన్యరథం

# వెన్నుపోటు.. గొడ్డలివేటు.. జగన్ బ్రాండ్!

- హామీలన్నీ తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజానీకానికి వెన్నుపోటు
- పరిశ్రమలను తరిమేసి రాష్ట్రానికి వెన్నుపోటు
- ఉద్యోగ నోటిఫికేషన్లపై మడమ తిప్పి యువతకు వెన్నుపోటు
- అమరావతి, పోలవరం ప్రాజెక్టుల్ని పాడుబెట్టి మరో వెన్నుపోటు
- కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన
- జగన్ కుట్రలు, కుతంత్రాల పట్ల ప్రజలు అప్రమత్తం
- మీడియా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

మంగళగిరి (చైతన్య రథం): ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డిని మించిన వెన్నుపోటుదారుడు రాష్ట్రంలో మరొకరు లేరని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. గొడ్డలివేటుకు, వెన్నుపోటుకు జగన్‌రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. ఈమేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల్లో అడ్డగోలు హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అన్నారు. బాబాయి హత్య కేసులో నిందితులకు కొమ్ము కాస్తూ తోడబుట్టిన చెల్లిపైనే తిరిగి నిందలేసిన నీచుడు జగన్‌రెడ్డి అని విమర్శించారు. ఐదేళ్ల అరాచక పాలన, మోసం చూసిన ప్రజలు ఈ సైకో మాకొద్దని కూటమికి 94 శాతం సీట్లతో గెలిపించారు. 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ సిగ్గులేకుండా ఇంకా కుట్రలనే నమ్ముకున్నాడని, నిబద్ధతతో ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వంపై నీచమైన కుతంత్రాలకు పాల్పడుతున్నాడని మంత్రి విమర్శించారు.

అధికారం కోసం అలవికాని హామీలిచ్చిన జగన్‌రెడ్డి, అధికారంలోకి రాగానే ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టాడన్నారు. సంపూర్ణ మద్య నిషేధాన్ని గాలికి వదిలేసి కల్తీ బ్రాండ్లు, సొంత బ్రాండ్లతో ప్రజల జేబులకు చిల్లుపెట్టి తాడేపల్లి ఖజానా నింపుకున్నాడని, సుమారు రూ.3,500 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని ఆరోపించారు. జగన్‌రెడ్డి కల్తీ మద్యంతో 30 వేలమందికి పైగా మహిళల మాంగల్యాలు తెంపాడని, లక్షలాది మంది కిడ్నీ, లివర్, లంగ్స్, మెదడు సమస్యలతో ఇప్పటికీ ప్రాణాలతో పోరాడుతున్నారని పేర్కొన్నారు. మద్య నిషేధం చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్తానన్న హామీకి తిలోదకాలిచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని మంత్రి అన్నారు.

విద్యుత్ ఛార్జీలు 9సార్లుపెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై నేరుగా మోపాడని, పీపీఏలు రద్దు చేసి విద్యుత్ సంస్థలకు రూ.1.29 లక్షల కోట్ల నష్టం చేకూర్చి ఆ భారాన్ని కూడా ప్రజల నెత్తిన వేశాడని ఆరోపించారు. మెగా డీఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండర్ పేరుతో యువతకు వెన్నుపోటు పొడిచాడని, జగన్ రెడ్డి దగాకోరు మాటల కారణంగా గత ఐదేళ్లలో ఏకంగా 4,100 యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. అందరికీ అమ్మఒడి హామీని గాలికొదిలి కొందరికే అంటూ విద్యార్థులకు వెన్నుపోటు పొడిచాడని, జీవో నెం.117 తీసుకొచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు దగ్గరగా ఉండే స్కూళ్లను రద్దు చేసి చదువులు దూరం చేశాడని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రాగానే ఆ జీవోను రద్దు చేసి బడుగు, బలహీన వర్గాల ప్రజల చదువులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన వందలాది సంక్షేమ పథకాలు రద్దు చేశాడని, బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కుదించి వెన్నుపోటు పొడిచాడని అన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కంటే రూ.1,000 ఎక్కువ జీతం ఇస్తానని మాటిచ్చి అధికారంలోకి వచ్చాక వెన్నుపోటు పొడిచాడని, సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేశాడని, పొరుగు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోలవరం ప్రాజెక్టు ఎత్తుని తగ్గించి రాష్ట్ర రైతాంగానికి వెన్నుపోటు పొడిచాడని మంత్రి రవీంద్ర విమర్శించారు. అమరావతే రాజధాని అని ఎన్నికలకు ముందు చెప్పి గెలిచాక మూడు



రాజధానులు, మావిగన్ అంటూ రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచాడని, రాజధాని రైతుల్ని లాఠీలతో కొట్టించాడని అన్నారు. తండ్రి ఆస్తిలో వాటా అడిగినందుకు తోడబుట్టిన చెల్లిని, చెల్లికి అండగా నిలిచినందుకు కన్న తల్లిని ఇంట్లో నుంచి గెంటేశాడని, బాబాయి హత్య కేసులో నిందితులకు అండగా నిలిచి సొంత చెల్లికి వెన్నుపోటు పొడిచాడని మంత్రి ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి తెలిపారు. కేంద్రం నుండి అదనపు నిధులు రప్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ వంటి అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామని అన్నారు. గతంలో ఏపీలో పెట్టుబడి అంటేనే భయపడే పరిస్థితి నుండి ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశం వస్తే చాలు అనేలా ఏపీ బ్రాండ్ ఇమేజ్ అభివృద్ధి చేశామని, 25కి పైగా పాలసీలు తీసుకొచ్చి పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరిచామని, రెండేళ్లలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చేలా చేశామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమం, ప్రతి ఒక్కరికీ ఉపాధి నినాదంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, మత్స్యకారుల సేవలు లాంటి సంక్షేమ పథకాలు అమలు చేశామని, రైతులకు 24 గంటల్లోనే మద్దతు ధర అందిస్తున్నామని మంత్రి తెలిపారు. దీపం 2 పథకంతో 4.26 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించామని, 71 కోట్ల మంది ఉచిత బస్సుతో లబ్ధి పొందారని, 269 అన్న క్యాంటీన్లు పున:ప్రారంభించామని చెప్పారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్, 50 శాతం సబ్సిడీ కల్పించామని, వడ్డెరలకు బిల్డింగ్ మెటీరియల్ క్వారీల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించామని, నాయీ బ్రాహ్మణ, రజకులకు 200 యూనిట్లు, చేనేతల మరమగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూంకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

విభజనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో జరిగిన నష్టమే ఎక్కువని మంత్రి రవీంద్ర అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా చూస్తూ అభివృద్ధి బాటలో నడుస్తున్నామని తెలిపారు. 16,400 డీఎస్సీ, 6,000 కానిస్టేబుల్ ఉద్యోగాలిచ్చామని, 20 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పరిశ్రమలు రప్పిస్తున్నామని చెప్పారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా ప్రాజెక్టులు పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జగన్ రెడ్డి 25 లక్షల ఇళ్ల పేరుతో రూ.7,000 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని, కానీ కూటమి ప్రభుత్వం ఇప్పటికే 5 లక్షల ఇళ్లు ఇచ్చిందని, మరో 5 లక్షల ఇళ్లు అందించబోతున్నామని తెలిపారు. 90 శాతానికి పైగా హామీలను అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు.

ప్రజలిచ్చిన అధికారాన్ని వాడుకుని జగన్ రెడ్డి తన జేబులు నింపుకోవడం తప్ప చేసిందేమీ లేదని, సంక్షేమంలో మోసం, అభివృద్ధి శూన్యం అని మంత్రి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా చూస్తుంటే జగన్ రెడ్డి కుట్రలు చేస్తూ రాష్ట్రంలో అలజడులకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. మళ్లీ గొడ్డలి పార్టీ మోసం చేయడమే లక్ష్యంగా ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని అన్నారు. క్రూర మనస్తత్వం కలిగిన జగన్ రెడ్డి లాంటి దుర్మార్గులను రాజకీయంగా సమాధి చేయాలని, ఈ విషయంలో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి గొడ్డలి పార్టీని భూస్థాపితం చేద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

---

## మద్యపాన నిషేధం మాట తప్పి

# రూ.3500 కోట్లు దోచుకున్నారు

- 30 వేలమంది పుస్తెలు తెంచిన గొడ్డలి పార్టీ నాయకుడు జగన్
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఆగ్రహం

మంగళగిరి (చైతన్య రథం): పాముపుట్టలోనుంచి బయటికి వచ్చినట్టుగా కుంభకోణాల్లో రోజుకొక గొడ్డలి పార్టీ నాయకుడి పేరు బయటికి వస్తుందని సాంఘిక శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. గత ఐదేళ్లలో ఎన్నికల్లో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మద్యాన్ని పూర్తిగా ఆదాయ వనరుగా మార్చుకున్నారని వైసీపీని దుమ్మెత్తిపోశారు. శనివారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మద్యం డిపోలనుంచి మద్యం దుకాణాలకు ఉన్న చార్జీలు రూ.13నుంచి రూ.35కు పెంచి రూ.400 కోట్లు దోచుకున్నారని, వాసుదేవరెడ్డిని బేవరేజ్ ఎండీగా చేసి రూ.3,500 కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు. మీరు ప్రజలకు సమాధానం చెప్పాల్సింది పోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని జగన్‌పై మంత్రి స్వామి ఫైర్ అయ్యారు.

మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ పీఏ కేఎన్‌ఆర్ వేల కోట్ల రూపాయలు దోపిడీ



చేశాడంటే అసలు లబ్ధిదారుడు జగన్ ఎంత దోచుకున్నాడో ప్రజలు అర్థం చేసుకోగలరన్నారు. కల్తీ మద్యం ద్వారా 30 వేల మంది ఆడపడుచుల పుస్తెలు తెంచినటువంటి నీకు ఆడపడుచుల ఉసురే తగిలిందనే విషయాన్ని ఒకసారి గుర్తు తెచ్చుకోమని హెచ్చరించారు. చిన్నాన్నను చంపేసిన నీకు రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, వాళ్ల ప్రాణాలు లెక్కలేదని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. దేశంలో ఎక్కడైనాగానీ విక్రయించే మద్యంలో ఆల్కహాల్ ఉంటుందని, కానీ జె-బ్రాండ్స్‌లో మాత్రం పైరోగలాల్, డై ఇథైల్ థాలేట్, ఐసోప్రొపిలిక్ యాసిడ్ వంటి హానికారక రసాయనాలు ఉన్నాయని తెలిపారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు ప్రతిచోటా వైసీపీ నాయకుల పాత్ర ప్రాధాన్యత ప్రజలకు అర్థమవుతోందని అన్నారు.

చెవిరెడ్డి దగ్గర నుంచి కారుమూరి నాగేశ్వరరావు, మిథున్ రెడ్డి వీళ్లందరిని ఈడీ ప్రశ్నిస్తుందంటే ఒకసారి ఆలోచించుకోవాలని హెచ్చరించారు. మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే, గొడ్డలి పార్టీ నాయకుడైన సైకో జగనేనని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం పాలసీని తీసుకొచ్చి నాణ్యమైన మద్యాన్ని ఇస్తున్నామని, ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే యాప్ తీసుకొచ్చి మద్యం ఎక్కడైనా నకిలీ, కల్తీ జరగకుండా పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

కారుమూరి నాగేశ్వరరావు సుదర్శన్ కన్స్ట్రక్షన్ సంస్థ పేరుతో రూ.15 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 2023 డిసెంబర్ 16 తర్వాత కాట్పాడులని ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్‌కు రవాణా కాంట్రాక్ట్ అప్పించిన వాస్తవం కాదా? అని నిలదీశారు. ఈ సంస్థ ద్వారా కిలోమీటర్‌కు రూ.35.30 పైసలు (నెల్లూరు, కోస్తా), రూ.35.90 (ఉత్తరాంధ్ర) లెక్కన రవాణా చార్జీలు చెల్లించేలా కాంట్రాక్టు ఖరారు చేసుకొని దోపిడీ చేసిన వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన బ్రాండ్లు ఇవ్వడమే కాకుండా 3,396 మద్యం షాపులను లాటరీ పద్ధతిలో కేటాయించి పారదర్శకంగా నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తూ, పేదలను దృష్టిలో ఉంచుకొని రూ.99కే అంతర్జాతీయ, జాతీయ కంపెనీల మద్యాన్ని ఇస్తున్నామని తెలిపారు.

కల్తీ మద్యం ద్వారా వచ్చిన సొమ్ముతో బంగారు కొనుగోలు, రియల్ ఎస్టేట్, సినిమాలు తీయడం, జింబాబ్వే, టాంజానియా, జాంబియా వంటి దేశాల్లో మైనింగ్, దుబాయ్, ఆఫ్రికా దేశాల్లో షెల్ కంపెనీల ద్వారా తరలించడం, ఎన్నికల్లో ఖర్చు పెట్టడం, వైసీపీ నాయకులు అక్రమ సొమ్మును పంచుకోవడం, ఇవన్నీ దర్యాప్తులో బయటకు రావడం వాస్తవమేనని మంత్రి అన్నారు. ప్రజా తీర్పులోనే మిమ్మల్ని ఇంటికి పంపించిన పరిస్థితి గుర్తు చేసుకోమని హెచ్చరించారు. తొందరలోనే తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా మద్యం మూలాలు చేరతాయని హెచ్చరించారు.

జగన్ రెడ్డి సైకో వర్తన వల్ల రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి పోయిందని, చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని, రాష్ట్రంలో శాశ్వతంగా గొడ్డలి పార్టీని ప్రజలు మూసి వేశారని అన్నారు. దేశం, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కూటమి ప్రభుత్వానికి 90 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారనే విషయాన్ని గొడ్డలి పార్టీ గుర్తు చేసుకోవాలని అన్నారు. మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేసి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపారని మంత్రి విమర్శించారు.



# వెంకన్న సన్నిధిలో అచ్చెన్న

- కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనం
- కాణిపాకంలో వరసిద్ధి వినాయకుడి దర్శనం చేసుకున్న మంత్రి

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సమేతంగా తిరుమల వేంకటేశ్వర స్వామి, తిరుచానూరులోని పద్మావతి అమ్మవారిని, కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలు, రైతాంగ సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్టు మంత్రి తెలిపారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం, సహకారంతో ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పారదర్శక పాలన, సంక్షేమం, అభివృద్ధి అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. దేవాదాయ దర్శనాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుభిక్షం కలగాలని వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు, వరసిద్ధి వినాయక స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.ప్రజల విశ్వాసమే మా బలం, రాష్ట్రాభివృద్ధే మా ధ్యేయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ప్రజాదర్బార్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి (చైతన్య రథం): రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల మంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రికి వినిపించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విన్న మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల ఆశీర్వాదంతో మరింత సేవ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దురిశెట్టి రామయ్యకు డిప్యూటీ సీఎం అభినందనలు

అమరావతి (చైతన్య రథం): పురాతన జానపద వాయిద్యం కడ్డీతంత్రిపై స్వరాలు వినిపిస్తున్న కళాకారుడు,తెలంగాణలోని పెద్దపల్లిజిల్లాకి చెందిన దురిశెట్టి రామయ్య జాతీయ సంగీత నాటక అవార్డుకి ఎంపిక కావడం సంతోషకరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. శతాబ్దాలనాటి జానపద వాయిద్యంపై సంగీతాన్ని పలికిస్తున్న రామయ్యకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ వాయిద్యంపై తంత్రులు మీటుతూ రామాయణ, భారత, భాగవత, ఆధ్యా త్మిక గాథలు వినిపించే రామయ్య కళా సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. అరుదైన వాయిద్య, జానపద కళాకారులను కేంద్రప్రభుత్వం గుర్తించి సముచితంగా గౌరవిస్తోందని అన్నారు. కడ్డీ తంత్రి, 12మెట్ల కిన్నెర లాంటి వాయిద్యాల విశిష్టతను భావితరాలకి తెలియ చేయడానికి ఇటువంటి సత్కారాలు దోహదం చేస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు.

# అమరావతి నిర్మాణాలపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- హ్యాపీనెస్ట్ నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3,393 మాత్రమే
- కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌కంటే తక్కువ ఖర్చు
- గెజిటెడ్ అధికారుల నివాసాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే
- మున్సిపల్ మంత్రి నారాయణ స్పష్టీకరణ
- కొండవీటి వాగు, పాలవాగులపై బ్రిడ్జి పనులను పరిశీలించిన మంత్రి



అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, నిర్మాణ వ్యయాలపై కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శనివారం అమరావతిలో పర్యటించిన మంత్రి కొండవీటి వాగు, పాలవాగులపై నిర్మిస్తున్న బ్రిడ్జిల నిర్మాణ పనులను పరిశీలించారు. వర్షాకాలంలో ఆయా బ్రిడ్జిల వద్ద నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరావతి నిర్మాణాలపై వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వాస్తవ గణాంకాలను పరిశీలిస్తే రాజధానిలో నిర్మిస్తున్న భవనాల వ్యయం పూర్తిగాసహేతుకంగానే ఉందని చెప్పారు. అమరావతిలో నిర్మిస్తున్న హ్యాపీనెస్ట్ నివాస సముదాయాలకు రూ.984 కోట్లతో టెండర్ ఖరారైందని, నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు కేవలం రూ.3,393 మాత్రమే అవుతోందని తెలిపారు. అలాగే గెజిటెడ్ అధికారుల నివాసాల నిర్మాణానికి రూ.1,003 కోట్లతో టెండర్ ఖరారైందని, చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే వ్యయం అవుతోందని పేర్కొన్నారు.

ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.1,234 కోట్లతో టెండర్ ఖరారైందని, దాని నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3,945గా ఉందని మంత్రి వెల్లడించారు. ఈ గణాంకాలను పోల్చిచూస్తే అమరావతిలో నిర్మిస్తున్న హ్యాపీనెస్ట్, గెజిటెడ్ అధికారుల నివాసాల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ కంటే తక్కువగా ఉందని స్పష్టమవుతోందన్నారు.

రాజధానిలో నిర్మిస్తున్నఅనేక భవనాలు సాధారణ భవనాలుకాదని, రాష్ట్ర ప్రతిష్ఠను చాటే ఐకానిక్ నిర్మాణాలని మంత్రి తెలిపారు. భవిష్యత్తు అవసరాలు, ఆధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలు, దీర్ఘకాలిక వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. అందువల్ల కొన్ని ప్రత్యేక భవనాలకు వ్యయం ఎక్కువగా కనిపించినా, వాటి నాణ్యత మరియు ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

దేశంలో పార్లమెంట్ భవనం నిర్మాణం, తెలంగాణ సచివాలయం నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల విషయంలో కూడా మొదట పిలిచిన టెండర్ల అంచనాలతో పోలిస్తే పనులు పూర్తయ్యే సమయానికి వ్యయం పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే అమరావతి నిర్మాణాల విషయంలో ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోందని తెలిపారు.

ఈ సందర్భంగా కొండవీటి వాగు, పాలవాగులపై జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి, రాజధాని నిర్మాణంలో వరద నీటి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కొండవీటి వాగు, పాలవాగులపై మొత్తం 69 బ్రిడ్జిలు నిర్మిస్తున్నామని, అందులో వాగులపై 43 బ్రిడ్జిలు, ఎల్పీఎస్ లేఅవుట్లలో మరో 26 బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జిల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థలు, నీటి ప్రవాహ మార్గాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా మని, ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బ్రిడ్జిల నిర్మాణం వల్ల నీటి ప్రవాహ సామర్థ్యం తగ్గకుండా అన్ని సాంకేతిక ప్రమాణాలు పాటిస్తున్నామని పేర్కొన్నారు.

అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో రాజధాని అభివృద్ధి మరింత వేగవంతం కానుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఒకే ప్రాంతంలో పనిచేసే విధంగా అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నామని తెలిపారు. వైసీపీ నాయకులు అమరావతి నిర్మాణాలపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని మంత్రి హితవు పలికారు. ప్రజలకు వాస్తవాలు తెలుసునని, అభివృద్ధిని అడ్డుకునే విధంగా అసత్య ప్రచారాలు కొనసాగిస్తే ప్రజల నుంచి మరింత తిరస్కరణ ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని, ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

**మంత్రి పార్థసారథికి ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ వినతిపత్రం**

ప్రొద్దుటూరు (చైతన్య రథం): ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. శనివారం ప్రొద్దుటూరు పర్యటనకు విచ్చేసిన మంత్రికి ఆర్‌డబి అతిథి గృహంలో జర్నలిస్టులు వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి, జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.





## స్టీల్ ప్లాంట్ కార్మికుడు సూరిబాబు మృతిపై పల్లా సంతాపం



విశాఖపట్నం (చైతన్య రథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు సూరిబాబు శనివారం మృతి చెందడంపట్ల గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే కేజీహెచ్‌కు చేరుకున్న ఆయన, సూరిబాబు పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. పోస్ట్‌మార్టం సహా అధికారిక ప్రక్రియలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, యాజమాన్యం తరపున అందాల్సిన నష్టపరిహారం, ఇతర సహాయాలు తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్న పల్లా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యం మరింత అప్రమత్తంగా వ్యవహరించి అవసరమైన భద్రతా చర్యలను పటిష్టం చేయాలని సూచించారు.

## కేంద్ర సంగీత నాటక అకాడమీ

# పురస్కార విజేతలకు శుభాకాంక్షలు

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్య రథం): భారతీయ కళా రూపాల పరిరక్షణలో విశిష్ట సేవలందించిన కళాకారులకు ప్రదానం చేసే ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డులకు ఎంపికైన తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాకారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 2024, 2025 సంవత్సరాలకు ప్రకటించిన పురస్కారాలకు రెండు తెలుగు రాష్ట్రాలనుంచి 18మంది కళాకారులు ఎంపిక కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ నాటక రంగానికి చేసిన సేవలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేయడం సంతోషకరమని తెలిపారు. రంగస్థలంపై పౌరాణిక నాటకాలలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, హరిశ్చంద్రుడులాంటి పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించారని పేర్కొన్నారు. ప్రసిద్ధ కూచిపూడి నృత్యకారులు పసుమర్తి రత్తయ్యశర్మ లాంటి కళాకారులు కేంద్ర నాటక అకాడమీ అందించే ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌కు ఎంపిక కావడం మరింత ఆనందాన్నిచ్చిందని అన్నారు. కూచిపూడి నృత్యంతోపాటు యక్షగాన బాణీ పరిరక్షణలో రత్తయ్యశర్మ సేవలకు దక్కిన గుర్తింపు ఇదని చెప్పారు. 2024 సంవత్సరానికిగాను కొమండూరి శేషాద్రి, రాజేశ్వరి సాయినాథ్, సూర్యనారాయణ కుమార్, ఓలేటి రంగమణి, 2025 సంవత్సరానికిగాను పంతుల రమ, డి. శ్రీనివాస్, నాగజ్యోతి, సింధె చిదంబరరావు, వీరితో పాటు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కారాలకు ఎంపికైన లహరి కొలచెల, పేరి త్యాగరాజు, అజయ్ శ్రీనివాస్ చక్రవర్తి, షేక్ మహబూబ్ సుభాని, బి.సుచిత్ర, వేదాంతం సిద్ధేంద్ర వరప్రసాద్, పావని పసుమర్తిలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



## ప్రొద్దుటూరులో మంత్రి పార్థసారథి జిల్లా పర్యటన

ప్రొద్దుటూరు (చైతన్య రథం): ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ప్రొద్దుటూరు పట్టణంలో ముందుగా శ్రీకృష్ణ ఆలయాన్ని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి కొలుసు పార్థసారథికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజార్చనలు, తీర్థప్రసాదాలు సమర్పించారు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని బొల్లవరం హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించి, ఇళ్ల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లపోతుల నాగరాజు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జకీర్ హుసేన్, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, కొండారెడ్డి, శివ చంద్రరెడ్డి, కుతుబుద్దీన్, జమ్మలమడుగు ఆర్డీఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో వ్యవస్థీకృత కుట్ర!

- సచివాలయ ఉద్యోగాల పేరిట దారుణ మోసాలు
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్



మంగళగిరి (చైతన్య రథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019లో జరిగిన సచివాలయ నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని, అర్హులైన లక్షలాది నిరుద్యోగుల పొట్టగొట్టి తమ సొంత కేడర్‌కు ఉద్యోగాలు ఇచ్చుకున్నారని ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, నైతికత, ప్రతిభ గురించి మాట్లాడే కనీస అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి లేదని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తే, ఓర్వలేక రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం బురద జల్లే ప్రెస్‌మీట్లు పెడుతున్నారని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం జాతీయస్థాయి అత్యున్నత ప్రమాణాలతో కూడిన టీసీఎస్ ఐయాన్ కంప్యూటర్ ఆధారిత పరీక్షా వేదిక ద్వారా డీఎస్సీని పూర్తి నిష్పక్షపాతంగా నిర్వహించిందని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా, 42 వేల ప్రశ్నలతో రూపొందించిన పూర్తి రాండమైజ్డ్ క్వశ్చన్ బ్యాంక్, అధునాతన ఫేషియల్ ఐడీ వెరిఫికేషన్, ఎన్‌క్రిప్టెడ్ డిజిటల్ సెక్యూరిటీని ఉపయోగించి, మొత్తం 89 సెషన్లలో ఒక్క ప్రశ్నపత్రం కూడా లీక్ కాకుండా కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థను అమలు చేశామన్నారు. అభ్యర్థుల అభ్యంతరాల పరిష్కారం కోసం ప్రత్యేకంగా మూడంచెల గ్రీవెన్స్ మెకానిజం ఏర్పాటు చేసి, 33 వేలకు పైగా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిష్పక్షపాతంగా పరిష్కరించామని గుర్తు చేశారు. ఎస్సీఈఆర్‌టీలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా ఉంటూ, ఆ విషయాన్ని దాచిపెట్టి నిబంధనలకు విరుద్ధంగా పరీక్ష రాసిన పురమా నవీన్‌కు టాప్ ర్యాంక్ వచ్చినప్పటికీ, రూల్స్ ఉల్లంఘించినందుకు మా ప్రభుత్వం అతనికి ఉద్యోగం ఇవ్వలేదని, పరీక్షల నిర్వహణతో, పరీక్షా విభాగపు మౌలిక సదుపాయాలతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న ఇన్సైడర్లకు ఉద్యోగాలు ఇవ్వకూడదనే కఠిన సూత్రానికి, అడ్మినిస్ట్రేటివ్ మొరాలిటీకి కట్టుబడిన మచ్చలేని చరిత్ర కూటమి ప్రభుత్వానిదని స్పష్టం చేశారు.

మరి 2019 సచివాలయ నియామకాలపై ఎలాంటి ఆరోపణలు లేవని, అంతా సక్రమంగానే జరిగిందని డబ్బా మాటలు చెప్పుకుంటున్న జగన్, నాటి వ్యవస్థీకృత కుంభకోణంపై వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆనాడు అత్యంత కఠినంగా, యూపీఎస్సీ సివిల్స్‌కంటే క్లిష్టంగా ఉందన్న పంచాయతీ సెక్రటరీ గ్రేడ్–5 పరీక్షలో 150 మార్కులకుగాను 112.25 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా నిలిచిన జి అనితమ్మ (అనితారెడ్డి), ఏపీపీఎస్సీ ఆఫీసులోని ఎగ్జామ్ సెక్షన్‌లో ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కంప్యూటర్ టైపిస్ట్ కాదా? అని ప్రశ్నించారు. రహస్య ప్రశ్నపత్రాలను హ్యాండిల్ చేసే యాక్సెస్ ఉన్న ఆమెకు ఫస్ట్ ర్యాంక్ వస్తే పొగడ్తలతో ముంచెత్తి నియామక పత్రమిచ్చిన జగన్‌కు, నేడు నవీన్ విషయంలో ఎందుకు అంత ధర్మాగ్రహం వస్తోందని నిలదీశారు. అలాగే ఆర్ట్స్ (కేటగిరీ–1), సైన్స్ (కేటగిరీ–2)లాంటి రెండు పరస్పర విరుద్ధమైన సాంకేతిక, హ్యూమానిటీస్ విభాగాల్లో దొడ్డ వెంకట్‌రెడ్డి అనే ఒకే అభ్యర్థికి టాప్ ర్యాంకులు ఎలా వచ్చాయో? అతను ఏపీపీఎస్సీ కాన్ఫిడెన్షియల్ డేటా విభాగం సంరక్షక డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డికి సాక్షాత్తు తోడబుట్టిన తమ్ముడు కాదా? అని కడిగిపారేశారు. నాడు వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ "దాదాపు 90శాతం ఉద్యోగాలు మన కేడర్‌కే వచ్చేసాయి" అని ప్రకటించడం, అర్హులైన నిరుద్యోగుల శ్రమను వంచించి, ప్రభుత్వ నియామకాలను తమ పార్టీ సంక్షేమ పథకంగా మార్చుకున్న దానికి సజీవ సాక్ష్యం కాదా? అని నిప్పులు చెరిగారు.

నాడు ప్రశ్నపత్రాలు, డిజిటల్ కీలను హ్యాండిల్ చేసే ఇన్‌సైడర్ల నెట్‌వర్క్, వారి బంధువులు 111కు పైగా మార్కులు సాధిస్తుంటే, మరోపక్క లక్షలాది సాధారణ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు కనీస అర్హత మార్కులు (40 శాతం, 35శాతం, 30శాతం) కూడా సాధించలేకపోయారని విజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల డిజిటల్ అసిస్టెంట్, యానిమల్ హస్బెండ్రీ, అగ్రికల్చర్, హార్టికల్చర్ పోస్టుల్లో 70 శాతం నుండి 80 శాతం ఓపెన్ సీట్లలో స్థానికంగా అర్హత సాధించిన అభ్యర్థులే లేక 30 వేలకు పైగా సాంకేతిక పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయని, ఆ ఘోర వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి రాత్రికి రాత్రే జీవో నెంబర్ 166ను తీసుకొచ్చి, ఏకంగా 15 గ్రేస్ మార్కులను ఫ్రీగా కలిపి,పరీక్షతో సంబంధం లేకుండా అర్హతలేని వారిని వెనుక దారిలో చొప్పించిన ఘనత జగన్‌మోహన్ రెడ్డిదని దుయ్యబట్టారు. పరీక్షకు ముందే డిజిటల్ కీలను లీక్ చేసిన అప్పటి రిటైర్డ్ పరిపాలన అధికారిని మచ్చ రాకుండా కాపాడటమే కాకుండా, నాటి అక్రమాలపై ఏపీపీఎస్సీ స్కానింగ్ సర్వర్లు, కాంట్రాక్ట్ ఆపరేటర్ల కంప్యూటర్ ఐపీ లాగిన్ డేటాపై ఎలాంటి స్వతంత్ర ఫోరెన్సిక్ ఆడిట్ జరపకుండా, ఓఎంఆర్ లాగ్స్ ధృవీకరించకుండానే కోర్టులో పిటిషన్లను మేనేజ్ చేసి నియామక ప్రక్రియను ముగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లక్షలాది అభ్యర్థులు విఫలమైన చోట, ఏపీపీఎస్సీ ఇన్‌సైడర్లు,వారి తోడికోడళ్లు, బంధువులు టాపర్లుగా నిలవడం వెనుక సర్వర్ల వెనుక సాగిన అంతర్గత సర్దుబాట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను మోసం చేసి ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వైసీపీ నేతలు, నేడు రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే నియామకాలను అత్యంత పారదర్శకంగా చేస్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్‌పై బురద జల్లడం హాస్యాస్పదమన్నారు. ఏపీపీఎస్సీ, గ్రూప్–1 నియామకాలను హైలాండ్‌లాంటి ప్రైవేట్ రిసార్టులలో కూర్చొని అనర్హుల చేత ప్రశ్నపత్రాలు దిద్దించి భ్రష్టుపట్టించిన చరిత్ర జగన్‌దైతే, అధునాతన కంప్యూటరీకృత పారదర్శకతతో నిరుద్యోగులకు భరోసా ఇస్తున్న చరిత్ర కూటమి ప్రభుత్వానిదని, ఈ తేడాను ఆంధ్రప్రదేశ్ ప్రజలు గమనించాలని విజయ్‌కుమార్ కోరారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో 28 శాతం పెరిగిన వైద్య సిబ్బంది హాజరు

- ఓపీ, ఐపీ సేవల్లో భారీ ఉన్నతి
- గత రెండేళ్లలో 37 శాతం అధికంగా శస్త్ర చికిత్సలు
- 56 శాతం పెరిగిన వ్యాధి నిర్ధారణ పరీక్షలు
- ప్రభుత్వాసుపత్రులపట్ల ప్రజల విశ్వాసం పెరిగిందన్న మంత్రి సత్యకుమార్
- ఆరోగ్యశ్రీ కంటే డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద భారీగా పెరిగిన లబ్ధిదారులు, వ్యయం
- దుష్ప్రచారంపై జగన్‌రెడ్డిని వాస్తవాలతో నిలదీసిన మంత్రి
- 'సంజీవని'తో ప్రజల ఆరోగ్య నిర్వహణలో విప్లవాత్మక మార్పులు
- కూటమి రెండేళ్ల పాలనపై 8 పేజీల సమగ్ర నివేదిక విడుదల చేసిన మంత్రి

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రభుత్వాసుపత్రుల వాసి, రాశి ఇతోధికంగా పెరిగి, మొదటి సంవత్సరంలో మొదలైన మార్పు రెండో ఏడాది పటిష్ఠంగా విస్తరించిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. గత రెండేళ్లుగా ప్రజారోగ్య పరిరక్షణ, సంరక్షణ కోసం కూటమి చేస్తోన్న ప్రభుత్వ ప్రయత్నాలు, ఫలితాలను విజయవాడలో శనివారంనాడు రెండు గంటలపాటు సాగిన పత్రికా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగానే ప్రభుత్వాసుపత్రుల నిర్వహణ, సాధించిన ఫలితాలపై మంత్రి 8 పేజీల వివరణాత్మక నివేదికను విడుదల చేశారు.

### విస్తృత స్థాయిలో సానుకూల ఫలితాలు

గత రెండేళ్లుగా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్ల ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు 28.13 శాతం పెరిగిందని, దీని కారణంగా వైద్య సేవల సంఖ్య, నాణ్యతలో భారీ వృద్ధి నమోదైందని మంత్రి వివరించారు. సిబ్బంది హాజరు 2023-24లో 65.36 శాతం మాత్రమే ఉండగా అది 2025-26 నాటికి 83.75 శాతానికి పెరిగిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అదే స్థాయిలో మరియు కొన్ని అంశాల్లో దానికి మించి పురోగతి కనబడిందని పేర్కొన్నారు.

ఈ రెండేళ్ల కాలంలో శస్త్ర చికిత్సల్లో 37.38 శాతం పెరుగుదల నమోదైందని, 2023-24లో మొత్తం 15.13 లక్షల శస్త్ర చికిత్సలు జరగ్గా ఆ సంఖ్య 2025-26 నాటికి 20.79 లక్షలకు పెరిగిందని, వ్యాధి నిర్ధారణ కోసం చేసే వివిధ రకాల డయాగ్నస్టిక్ పరీక్షల్లో అధికంగా 56.14 శాతం పురోగతి నమోదైందన్నారు. 2023-24లో 7.98 కోట్ల వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరగ్గా ఈ సంఖ్య 2025-26కు 12.47 కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు. సిబ్బంది హాజరు, ఓపీ, ఐపీ సేవల్లో, శస్త్రచికిత్సలు, వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో గత రెండేళ్లలో వెల్లడైన పెంపుదల కారణంగా ప్రజలకు ప్రభుత్వాసుపత్రులు అందించిన వైద్య సేవల్లో నాణ్యత బాగా పెరిగినట్లు స్పష్టమవుతోందని మంత్రి తెలిపారు.

### మార్పునకు మూలం.. హాజరే కీలకం

గత ప్రభుత్వ హయాంలో నియంత్రణ మరియు జవాబుదారీతనం లోపించడంతో సిబ్బంది హాజరు అతి తక్కువగా ఉందని, ఈ అంశంలో మార్పు కోసం కూటమి ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపట్టిందని, దీర్ఘకాలంపాటు విధులకు గైర్హాజరీ అయిన 51 మంది ఉన్నత వైద్యులకు సేవల నుంచి ఉద్వాసన పలకడం, ఇతర క్రమశిక్షణ చర్యలు చేపట్టడం, సక్రమంగా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించడం వంటి చర్యల ద్వారా సిబ్బంది హాజరులో భారీ మార్పు వచ్చిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

తన పర్యటనలు, సమావేశాల సందర్భంగా ప్రభుత్వాసుపత్రుల్లో సేవలు పొందే వారి సంఖ్య దినదినాభివృద్ధి చెందుతోందని పలువురు తరచుగా తనకు తెలిపారని, దీనిని నిర్ధారించుకోవడానికి వివిధ ఆన్‌లైన్ వేదికలపై నిరంతరం నమోదయ్యే హాజరు వివరాలను పరిశీలించగా సిబ్బంది హాజరు బాగా మెరుగుపడినట్లు స్పష్టమైందని మంత్రి అన్నారు. ప్రభుత్వాసుపత్రులకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, పలుచోట్ల భారీ క్యూల పట్ల వచ్చిన సమాచారం మేరకు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో గత రెండేళ్లలో అదనంగా 168 ఓపీ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఆసుపత్రుల కేటగిరీలు, ప్రాంతాలకు అతీతంగా ఈ మార్పు స్పష్టమైందని మంత్రి సోదాహరణంగా వివరించారు.

ప్రాథమిక ఆసుపత్రులకు సంబంధించి విజయనగరం జిల్లాలోని మధురవాడ పీహెచ్‌సీలో ఓపీ సేవలు 31 శాతం మేరకు, కర్నూలు జిల్లాలోని కొళ్లి పీహెచ్‌సీలో 23 శాతం మేరకు పెరిగాయని మంత్రి వెల్లడించారు. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఓపీ సేవలు 20 శాతం మేరకు, ఐపీ సేవలు 16 శాతం మేరకు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు 43 శాతం మేరకు పెరిగాయని, పలమనేరు ప్రాంతీయ ఆసుపత్రిలో ఓపీ సేవలు 33 శాతం, శస్త్రచికిత్సలు 18 శాతం, రోగ నిర్ధారణ పరీక్షలు 67 శాతం మేరకు పెరిగినట్లు మంత్రి తెలిపారు.

ప్రభుత్వ బోధనాసుపత్రులకు సంబంధించి తిరుపతి బోధనాసుపత్రిలో ఓపీ సేవలు 39 శాతం, విశాఖపట్నం కేజీహెచ్‌లో శస్త్రచికిత్సలు 38 శాతం, కర్నూలు బోధనాసుపత్రిలో శస్త్ర చికిత్సలు 53 శాతం పెరిగినట్లు మంత్రి తెలిపారు.

### జగన్‌రెడ్డి అబద్ధాలను ఎండగట్టిన మంత్రి

కూటమి పాలనలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు నిర్వీర్యమైనట్లు మాజీ సీఎం జగన్‌రెడ్డి తరచుగా చేసే ఆరోపణలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. పలు అంశాలకు సంబంధించి వాస్తవాల ఆధారంగా జగన్‌రెడ్డిని మంత్రి నిలదీశారు. గత రెండేళ్ల కూటమి పాలనలో ఈ పథకం కింద లబ్ధిదారుల సంఖ్య 2 లక్షలకు పెరగ్గా, పథకం నిర్వీర్యమైందని ఎలా అంటారని మంత్రి ప్రశ్నించారు. జగన్ పాలనలో సగటున ప్రతి ఏడాది 8 లక్షల మంది మాత్రమే లబ్ధి పొందగా కూటమి పాలనలో సంవత్సరానికి లబ్ధిదారుల సంఖ్య 14 లక్షలకు పెరిగి 70 శాతం వృద్ధి నమోదైందని మంత్రి స్పష్టంచేశారు. జగన్ పాలనలో సగటున ప్రతి ఏడాది రూ.2,315 కోట్లు మాత్రమే ఖర్చు నమోదు కాగా కూటమి



పాలనలో సంవత్సరానికి రూ.3,805 కోట్లు వ్యయం నమోదైందని మంత్రి వెల్లడించారు. ఈ వాస్తవాలతో భయపడిన జగన్‌రెడ్డి తన దుష్ప్రచారంతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకానికి వారిని దూరంగా ఉంచాలని జగన్‌రెడ్డి కుట్రపన్నారని మంత్రి ఆరోపించారు.

జగన్ హయాంలో 108, 104 సేవలు నిరర్థకం కాగా, కూటమి ప్రభుత్వం వాటిని ఎంతో ప్రజోపయోగంగా తీర్చిదిద్దినట్లు మంత్రి తెలిపారు. జగన్ హయాంలో 108 సేవల కోసం ఫోన్ చేసిన వారికి పట్టణ ప్రాంతాల్లో 27.03 నిమిషాల్లో వాహనం చేరుకోగా గత రెండేళ్ల కూటమి పాలనలో 17.34 నిమిషాల్లో 108 వాహనం చేరుతోందని, వాహనం చేరే సమయంలో పట్టణ ప్రాంతాల్లో గతంలో కంటే 9 నిమిషాలకు ముందుగా, గిరిజన ప్రాంతాల్లో 10 నిమిషాలు ముందుగా వాహనాలు ఘటనా స్థలాలకు చేరుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం 'గోల్డెన్ అవర్' నిబంధన ప్రవేశపెట్టడంతో 95 శాతం కేసుల్లో 108 వాహనాలు రోగులను ఫోన్ చేసినప్పటి నుంచి గంటలోగానే వివిధ ఆసుపత్రులకు చేరుకున్నాయన్నారు. గతంలో 34 శాతం కేసుల్లో మాత్రమే వాహనాలు ఘటనా స్థలాలకు చేరుకున్నట్లు మంత్రి వివరించారు.

### రాజకీయ జోక్యం, అవినీతి మాయం

జగన్ హయాంలో ఉద్యోగ నియామకాలు, పోస్టింగులు, బదిలీల్లో భారీ స్థాయిలో రాజకీయ జోక్యం, అవినీతి జరిగిందని కూటమి ప్రభుత్వం వీటికి అడ్డుకట్ట వేసిందని మంత్రి స్పష్టంచేశారు. గత రెండేళ్లలో జరిగిన 12 వేల నియామకాలు, 25 వేలకు పైగా బదిలీలు, వందలాది పదోన్నతులు మరియు పోస్టింగులకు సంబంధించి ప్రసార మాధ్యమాల్లో ఒక్క వ్యతిరేక వార్త కూడా రాలేదని, కూటమి అవలంబించిన స్వచ్ఛమైన విధానాలకు ఇది నిదర్శనమని మంత్రి అన్నారు. ఈ విషయాల్లో పలువురు ప్రముఖులు సిఫారసులు చేసినప్పటికీ నియమ నిబంధనలకు విరుద్ధంగా తాను వ్యవహరించలేదని, తద్వారా నిరసనలను, వ్యతిరేకతను ఎదుర్కోవల్సి వచ్చిందని, అయినా వైద్య సేవలకు ఉల్లంఘన జరిగే విధంగా నడుచుకోవద్దని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కట్టుబడి వ్యవహరిస్తున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

### ప్రజల్లో పెరిగిన సానుకూలత

గత రెండేళ్లుగా ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల ప్రమాణాలను, ఆసుపత్రుల నిర్వహణను మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్ల ప్రజల్లో ప్రభుత్వాసుపత్రులపట్ల ఆదరణ గణనీయంగా పెరిగిందన్నారు. సానుకూలతను ఈ సంవత్సరం చివరి నాటికి 85 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అన్నారు.

### సంజీవని - ఆరోగ్యాంధ్ర దిశగా...

దార్శనికులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రజారోగ్య నిర్వహణ తీరుతెన్నులను సమగ్రంగా మార్చే దిశగా దిశానిర్దేశం చేశారని, ఈ మేరకు తమ మంత్రిత్వ శాఖ ప్రయత్నాలను చేపట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వ్యాధులు వచ్చినప్పుడు చికిత్స చేసే సంప్రదాయానికి భిన్నంగా వ్యాధులను ముందుగానే పసిగట్టి నిరోధించేందుకు తాము కృషి చేస్తున్నామని, దీని వల్ల వ్యాధుల భారం పెరగకుండా తొలి దశలోనే నియంత్రించేందుకు వీలుంటుందని చెప్పారు. వివిధ ఆసుపత్రులు, పలు పథకాల కింద విస్తృత స్థాయిలో పౌరుల ఆరోగ్య స్థితి, రోగ నిర్ధారణ పరీక్షల ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒకరి ఆరోగ్య వివరాలను డిజిటల్‌గా క్రోడీకరించి వ్యక్తి స్థాయిలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామన్నారు. తద్వారా ఎవరైనా, ఎక్కడ్నుంచైనా వైద్య సేవలు పొందే దిశగా పటిష్ఠమైన డిజిటల్ వేదికలను రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ లక్ష్యంతోనే రూపొందించిన సంజీవని పథకాన్ని ఈ సంవత్సరం ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

### మున్ముందుకు...

గత రెండు సంవత్సరాల అనుభవంతో కూటమి ప్రభుత్వం ముందుస్తు లక్ష్యాలను నిర్ధారించుకున్నట్లు మంత్రి వివరించారు. ఇందులో భాగంగా ఉన్నత స్థాయిలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ల పాలన మరియు నిర్వహణ సామర్థ్యాన్ని పెంచేందుకు, వైద్య విద్య ప్రమాణాలు పెంచి, రాష్ట్రంలోని వైద్య కళాశాలలను దేశస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పెరిగిపోతున్న అరుదైన వ్యాధుల నివారణ కోసం డిజిటల్ ఆరోగ్య సేవల ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వైద్య సేవల్లో అంతరాన్ని తగ్గించేందుకు, వైద్యం కోసం సామాన్య మానవులు తమ జేబు నుంచి పెట్టే ఖర్చు తగ్గించేందుకు మరియు నూతన జనాభా నిర్వహణ విధానం అమలు మరియు ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి వెల్లడించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజల ఆశలు మరియు ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రభుత్వాసుపత్రుల సేవల వాసి, రాశిని పెంచేందుకు వైద్యులు, ఇతర సిబ్బంది చేసిన కృషికి ధన్యవాదాలు మరియు అభినందనలు తెలుపుతూ, చిరునవ్వుతో, ప్రేమపూర్వకంగా రోగులపట్ల వ్యవహరించాలని వారిని మంత్రి కోరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

---

కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం సందర్భంగా

## గవర్నర్‌కు గుమ్మడి గోపాలకృష్ణ కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): ప్రతిష్ఠాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా తన గురించి గౌరవపూర్వకంగా ప్రస్తావిస్తూ ప్రశంసలు తెలియజేసిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ, పద్యనాటక రంగానికి తాను చేసిన సేవలను గుర్తించి, తెలుగు శాస్త్రీయ నాటక సంప్రదాయ పరిరక్షణకు, ప్రోత్సాహానికి అవసరమైన ప్రేరణను అందించినందుకు గవర్నర్‌కు వినమ్ర ప్రణామాలు తెలియజేశారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం తనకు లభించడం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, తెలుగు పద్యనాటక రంగానికి, కళాకారులకు, నాటకాభిమానులకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ పురస్కారం తెలుగు నాటక రంగం, సంస్కృతి, సాంప్రదాయ కళారూపాల అభివృద్ధికి మరింత అంకితభావంతో సేవలు అందించేందుకు తనకు నూతన ఉత్సాహాన్ని, స్ఫూర్తిని కలిగించిందని అన్నారు. తెలుగు నాటక సంప్రదాయ వైభవాన్ని భావి తరాలకు అందించేందుకు, యువతలో నాటక కళపై ఆసక్తి పెంపొందించేందుకు, రాష్ట్ర నాటక అకాడమీ ద్వారా మరింత కృషి కొనసాగిస్తానని గుమ్మడి గోపాలకృష్ణ తెలిపారు.



# బస్‌స్టేషన్‌లో షాపులపై వైసీపీ నేతల కన్ను

- అద్దె చెల్లించకపోగా.. షాపులు ఆక్రమిస్తున్నారు
- అసైన్డ్ భూమిని కబ్జాచేసిన వైసీపీ మాజీ సర్పంచ్
- టీడీపీకి అనుకూలంగా ఉన్నారంటూ కుటుంబంపై దాడి
- టీడీపీ కేంద్ర కార్యాలయ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించిన మంత్రులు డోలా, యాతగిరి
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



మంగళగిరి (చైతన్య రథం): బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామలకు చెందిన కొందరు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి.. "గ్రామంలోని సర్వే నెం.76లో 0.25 సెంట్ల స్థలమును ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ గ్రామ పంచాయతీకి బదిలీ చేసింది. సదరు స్థలము గ్రామ ముఖ్య కూడలిలో ఉండటంతో ప్రజా సౌకర్యార్థం 1997లో బస్‌షెల్టర్ నిర్మించారు. ఇటీవల మాజీ సర్పంచ్ సదరు బస్‌షెల్టర్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పంచాయతీ ఆదాయం కొరకు పదమూడు షాపులు నిర్మించారు. తరువాత ఆ షాపుల్లోని కొన్నింటిని స్థానిక వైసీపీ నాయకులు అనధికారికంగా ఆక్రమించారు. మరికొన్నింటిలో అద్దె కట్టకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు" దీనిపై రెవెన్యూ అధికారులతో సమగ్ర విచారణ చేపట్టి గ్రామ అభివృద్ధికి సహకరించాలని అర్జీ ఇచ్చారు.

శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఏపీ ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ యాతగిరి రాంప్రసాద్‌లు గ్రీవెన్స్ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం చినాపురానికి చెందిన తాడికొండ నాగిరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి.. "1970లో మా తాతగారు తాడికొండ రెడ్డికి ప్రభుత్వం అసైన్డ్ భూమి మంజూరు చేసింది. ఆ తర్వాత అది వారసత్వంగా ప్రస్తుతం నాకు సంక్రమించింది. సదరు భూమి సర్వే నెం.153/3లో 2.13 ఎకరాలు, సర్వే నెం.228/12లో 0.41 ఎకరాలకు సంబంధించి అడంగల్, రెవెన్యూ రికార్డులు, పంచనామా, స్వాధీన అప్పగింత పత్రాలు ఇతర ఆధారాలు నా వద్దనే ఉన్నాయి. ఈ భూమిలో వైసీపీ మాజీ ప్రెసిడెంట్ జన్ను రాఘవరావు అండదండలతో పండురాజు, గాంధీరాజు కిరణ్ కుమార్ అక్రమంగా ప్రవేశించి చేపల చెరువు తవ్వారు. అంతేకాకుండా భూమిని పక్కనే ఉన్న 100 ఎకరాల చెరువులో కలిపి చేపలు సాగు చేస్తున్నారు" సదరు భూమిపై విచారణ చేపట్టి తిరిగి తనకు అప్పగించాలని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు.

మార్కాపురం జిల్లా, పెద్దారవీడు మండలం, పోతంపల్లె గ్రామానికి చెందిన చెంకెల పాలంకి రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి.. "గ్రామంలోని సర్వే నెం. 68, సర్వే నెం. 345లో మాకు వారసత్వంగా కొంత భూమి సంక్రమించింది. నేను చాలా కాలంగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నాను. దీంతో వైసీపీ నాయకులు నాపై కక్ష కట్టారు. నా వల్లనే గ్రామంలో ఓట్లు చీలిపోయాయని పగ పెంచుకున్నారు. సదరు సర్వే భూమిలో ఈ మధ్య ప్రభుత్వం వారు రీ-సర్వే చేస్తున్నారు. మా భూమిని కూడా రీ-సర్వే చేయమనగా వైసీపీ పార్టీకి చెందిన సుమారు 10 మంది వరకు అడ్డుకుంటున్నారు. ఎదురు తిరిగితే మా కుటుంబ సభ్యులపై కర్రలతో, రాళ్లతో దాడి చేయుటకు మూకుమ్మడిగా వచ్చారు. వారి వల్ల మా కుటుంబానికి ప్రాణహాని ఉంది." దీనిపై విచారణ చేపట్టి తమ కుటుంబానికి రక్షణగా నిలవాలని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు.

కర్నూలు పట్టణ కేంద్రం జోహరాపురం గ్రామానికి చెందిన శివ ప్రియ నగర్, సర్వే నెం. 161, ప్లాట్ల ఓనర్స్ అసోసియేషన్ వారు గ్రీవెన్స్‌లో అర్జీ ఇస్తూ.. "మేము గత 30 సంవత్సరాల క్రితం జోహరాపురం గ్రామానికి సంబంధించిన శివ ప్రియ నగర్ సర్వే నెంబరు 161లో 11.27 ఎకరముల విస్తీర్ణంలో భూమి కొనుగోలు చేశాం. అందులో గుడిసెలు నిర్మించుకున్నాం. వాటికి సంబంధించిన వేకెంట్ ల్యాండ్ ట్యాక్సులు, కరెంటు బిల్లులు కూడా కడుతున్నాము. సదరు స్థలాన్ని పి. బంగారయ్య అనే వ్యక్తి ప్లాట్లు వేసి అమ్ముతున్నారు. దీనిపై మేము కోర్టుకు కూడా వెళ్లాం. కానీ వాళ్లు న్యాయస్థానం ఉత్తర్వులు పట్టించుకోకుండా మరికొందరికి ప్లాట్లు వేసి అమ్ముతున్నారు. దీనిపై ఉన్న డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 4357/2026, డబుల్ జీపీఏలను రద్దు చేయాలి" అని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు.

కృష్ణా జిల్లా కోడూరు మండల శివారు గ్రామాలైన హరిపురం, ఉల్లిపాలెం, వేణుగోపాలపురం, సాలెంపాలెం గ్రామాలకు చెందిన కొందరు రైతులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి.. "తమ నాలుగు గ్రామాలకు ఈ డొంక రోడ్డుకు ఇరువైపులా సుమారు 400 ఎకరాల మాగాణి భూములు ఉన్నాయి. ఈ గ్రామాల రైతులు పండించిన పంటను బయటికి తీసుకురావడానికి ఈ రోడ్డు మార్గమే సాయపడుతుంది. పొలాల నుంచి పశుగ్రాసం తీసుకురావాలన్నా చాలా ఇబ్బందిగా ఉంది." ఈ సమస్యపై దృష్టి పెట్టి నాలుగు గ్రామాలకు ఉపయోగపడేలా రోడ్డు నిర్మించాలని అర్జీ ఇచ్చారు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెజ్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి డోలా, యాతగిరి.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# మన్యంలో జోరుగా జలధార

- రూ.302 కోట్లతో 5,196 సంరక్షణ పనులు
- ఇప్పటికే 2,781 పనులు పూర్తి
- నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు
- సాగునీటి సదుపాయాల కల్పనే లక్ష్యం

పాడేరు(చైతన్యరథం): జలధార-జలహారతిలో నీటి సంరక్షిం చడంతో పాటు వ్యవసాయానికి వెన్నుదన్నుగా ఉండేలా సాగునీటి సదుపాయాలను మెరుగుపరుస్తున్నారు. ఏజెన్సీలో వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు అంటున్నారు. చెరువులు, పంట కుంటలు, పంట కాల్వలు, సాగు నీటి వనరులైన చెక్‌డ్యామ్‌లు, వాటి చానళ్లు బలోపేతం చేయ డమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జలధార-జలహారతి





కార్యక్రమాన్ని చేపడుతున్నది. అందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నీటి సంరక్షణకు అవసరమైన పనులను గుర్తించి, వాటిని చేపట్టడంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు, సిబ్బంది బిజీబిజీగా ఉన్నారు. నీటి సంరక్షణలో భాగంగా చెరువుల్లో, కాలువల్లో పూడికతీత, చెరువు గట్లు బలోపేతం, పంట కుంటలు, చెక్‌డ్యామ్‌ల్లోని పూడికతీతతోపాటు చానళ్లల్లో పూడికతీత పనులు చేపట్టారు. అలాగే కొండవాలుగా ఉన్న ప్రాంతాల్లో వాన నీటి సంరక్షణతోపాటు భూసార సంరక్షణకు గానూ కందకాలు తవ్వించారు. ఏజెన్సీలో ఉపాధి హామీ పథకం ద్వారా జలధార- జలహారతిలో భాగంగా చేపడుతున్న పనులు జోరుగా సాగుతు న్నాయి. ఏజెన్సీ వ్యాప్తంగా 5,196 పనులు మంజూరు కాగా ఏప్రిల్ రెండో వారంలో పనులు ప్రారంభించారు. దాదాపుగా 50 రోజుల్లోనే 2,781 పనులు పూర్తయ్యాయి. దీంతో జలధార-జలహారతి పనుల్లో మిగిలిన జిల్లాల కంటే అల్లూరి సీతారామ రాజు జిల్లా ముందంజలో ఉందని అధికారులు అంటున్నారు. మిగిలిన పనులు సైతం ఖరీఫ్ వ్యవసాయ సీజన్ నాటికి పూర్తవుతాయని అంటున్నారు.

### జిల్లాలో జలధార- జలహారతి పనుల వివరాలు

| వ.సం | మండలం | మంజూరైన పనులు | మంజూరైన నిధులు(రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 1. | జీకేవీధి | 665 | 37.51 |
| 2. | ముంచంగిపుట్టు | 284 | 18.01 |
| 3. | పాడేరు | 899 | 34.86 |
| 4. | హుకుంపేట | 359 | 25.99 |
| 5. | జి.మాడుగుల | 577 | 31.88 |
| 6. | అనంతగిరి | 383 | 31.08 |
| 7. | పెదబయలు | 281 | 18.42 |
| 8. | కొయ్యూరు | 501 | 25.32 |
| 9. | చింతపల్లి | 330 | 14.70 |
| 10. | అరకులోయ | 504 | 32.81 |
| 11. | డుంబ్రిగుడ | 413 | 31.88 |
| | మొత్తం | 5,196 | 302.45 |

చైతన్యరథం

# జగన్ తీరు విడ్డూరం!

## ఏపీ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

అమరావతి (చైతన్య రథం): చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిందని, 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరిట శుక్రవారం తిరుపతిలో ఎన్డీయే భారీ బహిరంగ సభ నిర్వహించిందని అప్పసాని రాజేష్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఎన్డీయే ప్రభుత్వం ముందుకు సాగుతుంటే, రెండేళ్ల క్రితం ప్రజాగ్రహంతో ఎన్నికలలో ఘోర పరాభవం పొందిన వైసీపీ వెన్నుపోటు పేరిట నిరసనలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ఐదేళ్ల పాలనలో వెన్నుపోటుకు గురయ్యామని 151 సీట్లనుంచి వైసీపీని ప్రజలు 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని తెలిపారు. ఇంత ఘోరమైన ఓటమిని ప్రజలు ఎందుకు ఇచ్చారో సమీక్షించుకోకుండా వైసీపీ ఎన్డీయే ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

జగన్‌మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు ఎంత వరకు ప్రజలకు తెలీంది కాదని వ్యాఖ్యానించారు. 2014-2019 చంద్రబాబు పాలనలో రాయలసీమ ప్రాంతంలో రైతులకు అధిక ఆదాయం కల్పించడానికి 90 శాతం సబ్సిడీతో 17 లక్షల ఎకరాల డ్రిప్ ఇరిగేషన్‌ను కల్పించారని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే దీనిని మరింత విస్తృతపరిచి అమలు చేస్తారని రాయలసీమ ప్రజలు ఆశించారని, కానీ జగన్ ఆ పథకాన్ని నీరుగార్చారన్నారు. చంద్రబాబు పాలనలో ఇరిగేషన్‌పై రూ. 12,500 కోట్లు ఖర్చు చేస్తే, జగన్‌మోహన్ రెడ్డి పాలనలో కేవలం రూ. 2,100 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శించారు.

వలసలను నివారించాలని చంద్రబాబు ప్రతి జిల్లాను అభివృద్ధి చేశారని, కర్నూల్ జిల్లాను దేశంలోనే అతిపెద్ద సోలార్ ప్లాంట్‌ను వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేశారని, అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ కియా కార్ల తయారీ పరిశ్రమను తీసుకొచ్చారని అప్పసాని గుర్తు చేశారు. అలాగే చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీలో మొబైల్ మ్యానిఫ్యాక్చరింగ్ యూనిట్, అపోలో టైర్స్‌వంటి వాటిని తీసుకొచ్చారని, 2014-15లో 5 లక్షలమందికి ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలో కొత్త పరిశ్రమలను తీసుకురాకపోగా జూవారి సిమెంట్, అమర్‌రాజా సంస్థకు చెందిన లిథియం బ్యాటరీ విస్తరణ పరిశ్రమవంటి వాటిని పొల్యూషన్ పేరుతో రాష్ట్రంనుంచి తరలిపోయేట్లు చేశారని ఆరోపించారు.

కర్నూల్ జిల్లాను అతిపెద్ద సీడ్‌బౌల్‌గా చంద్రబాబు హయాంలో తీర్చిదిద్దే ప్రయత్నం చేశారని,



జగన్‌మోహన్ రెడ్డి వల్ల రాయలసీమకు ఇరిగేషన్, ఉపాధి పరంగా తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. 2024 ఎన్నికలలో రాయలసీమలో వైసీపీని ఏడు స్థానాలకే ప్రజలు పరిమితం చేశారని, కడప జిల్లాలో కూడా ఎన్డీయే కూటమి ఏడు స్థానాలు గెలుచుకుందని తెలిపారు. వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత జగన్‌మోహన్ రెడ్డికి లేదని, అలాగే రాష్ట్రాన్ని పాలించే అర్హత కూడా వైసీపీ పార్టీకి లేదని, 2019 ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును 2024లో వెనక్కి తీసుకున్నారని అప్పసాని వ్యాఖ్యానించారు.

ఉత్తరాంధ్రలో చంద్రబాబు హయాంలో అరకు కాఫీకి బ్రాండింగ్ తీసుకురావడం జరిగిందని, జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడ్డా ఆ మూలాలు అరకు పరిసర ప్రాంతాలలో తేలేవని అప్పసాని గుర్తు చేశారు. 2019 ఎన్నికలకు ముందు అమరావతి మాత్రమే రాజధాని అని తుళ్లూరు సభలో ప్రకటించిన జగన్‌మోహన్ రెడ్డి.. అధికారంలోకి వచ్చాక అక్కడి రైతులను ఎంత ఇబ్బంది పెట్టారో, ఎంత హేళన చేశారో చూశామన్నారు. మద్యం నిషేధిస్తామని చెప్పి మహిళలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా పొలాల హద్దురాళ్లపై కూడా జగన్‌మోహన్ రెడ్డి ఫోటోను రూ. 700 కోట్లు ఖర్చు పెట్టి ముద్రించుకున్నారని విమర్శించారు. వ్యక్తిగత ఆస్తులకు కూడా జగన్‌మోహన్ రెడ్డి పాలనలో భద్రత లేకుండా చేశారన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క క్షణం కూడా కొనసాగించకూడదని అన్ని వర్గాల ప్రజలు, అన్ని ప్రాంతాల ప్రజలు ఏకోన్ముఖంగా నిర్ణయించుకుని 2024 ఎన్నికలలో ఓడించారని తెలిపారు. అసలు సిసలు వెన్నుపోటుదారుడు జగన్‌మోహన్ రెడ్డి అని ప్రజలకు స్పష్టత వచ్చిన తరువాత ఉత్తరాంధ్రతో పాటు అన్ని ప్రాంతాలలో ప్రజలు వైసీపీని తుడిచిపెట్టేశారని, జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఈ విషయాన్ని గుర్తిస్తే మంచిదని అప్పసాని రాజేష్ పేర్కొన్నారు.

# నవ నిర్మాణ వెలుగుల్లో నవ్యాంధ్ర

రాష్ట్ర విభజన సంక్షోభాన్ని, అసమర్థ పాలకుల విధ్వంసాన్ని అవకాశంగా మార్చుకుని శిథిలం నుంచి శిఖరం దిశగా సాగుతోంది నవ్యాంధ్ర ప్రస్థానం. కష్టాల కోరల్లోంచి బయటపడి సమగ్ర అభివృద్ధి అనే లక్ష్యంతో ఆధునిక సాంకేతికతను, సంప్రదాయ విలువలను మేళవిస్తూ ఒక అద్భుతమైన భవిష్యత్తు వైపు నవ్యాంధ్ర వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నవ నిర్మాణ వెలుగులు కేవలం మౌలిక వసతుల కల్పన మాత్రమే కాదు... ఇది ప్రతి ఆంధ్రుడి ఆత్మవిశ్వాసానికి, ఆకాంక్షలకు ప్రతిబింబం. నవ్యాంధ్ర నిర్మాణం అనేది ఒక నిరంతర ప్రక్రియ. ఎన్నో అడ్డంకులు ఎదురైనా పట్టుదలతో ముందుకు సాగుతున్న దార్శనికత నాయకత్వం, ప్రజల విజ్ఞతే ఈ నవ నిర్మాణానికి ప్రధాన బలం. భవిష్యత్తు తరాలకు ఒక గొప్ప రాష్ట్రాన్ని అందించాలనే సంకల్పం, పారదర్శకమైన పాలనలో నవ్యాంధ్ర కచ్చితంగా దేశానికే ఆదర్శంగా నిలవనున్నది. రాజధాని లేని రాష్ట్రంగా ప్రారంభమైన నవ్యాంధ్ర ప్రయాణం... ఆర్థిక ఇబ్బందులు, పారిశ్రామిక వెనుకబాటు, యువతలో పెరిగిన నిరాశ వంటి ఎన్నో సవాళ్లను గత దశాబ్ద కాలంగా ఎదుర్కొని నేడు అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోంది. కష్టాల్లో కూడా క్రమశిక్షణతో ముందడుగు వేస్తూ నవ నిర్మాణ వెలుగుల్లో సరికొత్త శకానికి నాంది పలుకుతోంది. భవిష్యత్తు తరాలకు ఒక సుస్థిరమైన, సమ్మిళిత ఆంధ్రప్రదేశ్‌ను అందించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రస్థానం వెనుక ఉన్న దార్శనికత ఎంతైనా ఉంది. రెండేళ్లనాడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. అభివృద్ధిని కేంద్ర బిందువుగా చేసుకుని పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతి, ఉపాధి కల్పన, సంక్షేమం-అభివృద్ధి సమతుల్యత వంటి అంశాల్లో వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మరోసారి అభివృద్ధి దిశగా పయనిస్తున్న రాష్ట్రంగా దేశం దృష్టిని ఆకర్షిస్తోంది.

### పారిశ్రామిక రంగానికి కొత్త ఊపు...

రెండేళ్లలో కూటమి ప్రభుత్వం ప్రజల్లో ఒక నమ్మకాన్ని నింపింది. యువతకు, రైతులకు భరోసా కల్పిస్తూ పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కలిగించి రాష్ట్ర భవిష్యత్తుపై ఆశావాదాన్ని పెంపొందించింది. అనిశ్చితి, ఆర్థిక ఇబ్బందులు, అభివృద్ధి మందగమనం వంటి సవాళ్లను ఎదుర్కొన్న రాష్ట్రం, నేడు నవ నిర్మాణ సంకల్పంతో ముందుకు సాగుతోంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షిస్తోంది. దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ పారిశ్రామిక రంగానికి కొత్తఊపు తీసుకు వచ్చింది. గతంలో నిలిచిపోయిన అనేక ప్రాజెక్టులను తిరిగి గాడినపెట్టారు. పరిశ్రమలు వస్తేనే ఉద్యోగాలు వస్తాయని, ఉద్యోగాలు వస్తేనే కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్లు, విద్యుత్ రంగం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేసింది. అమరావతి నిర్మాణానికి ఊపునివ్వడం, పోలవరం వంటి జాతీయ ప్రాజెక్టు పూర్తి దిశగా చర్యలు చేపట్టడం కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంకల్పానికి నిదర్శనమనే చెప్పాలి. గత పాలకుల విధ్వంసానికి శిథిలమైన నవ్యాంధ్రను శిఖరాగ్రానికి చేర్చడానికి శక్తివంచన లేకుండా శ్రమిస్తోంది కూటమి ప్రభుత్వం.

### నవ్యాంధ్ర అభివృద్ధికి సీఎం ప్రణాళికలు...

బాధ్యత లేని పాలకులు కుప్పకూల్చిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టడానికి ఒక సైన్యంలా యుద్ధం చేస్తున్న సాధకుడు సీఎం చంద్రబాబు. ఆయన అధికారం చేపట్టిన ఈ రెండేళ్లలో అభివృద్ధి ప్రణాళికలను ఒకసారి పరిశీలిస్తే ఆకాశమే హద్దు అనేలా నవ్యాంధ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. భవిష్యత్తు నగరంగా అమరావతి నిర్మాణం, ఏకైక రాజధానిగా కేంద్రం గెజిట్, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రాలుగా మూడు రీజియన్ల అభివృద్ధి, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, భోగాపురం విమానాశ్రయం పూర్తి, లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు- విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రారంభం. 28 నూతన అభివృద్ధి పాలసీలు, పరిశ్రమలకు రాయితీల కోసం దేశంలో తొలిసారి ఎస్క్రో ఖాతాలు, ఒక్క ఏడాదికి దేశంలోని పెట్టుబడుల్లో 25.3శాతం, రూ. 23లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, 175 నియోజక వర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కులు, కాకినాడలో ఏఎం గ్రీన్ అమోనియాకు శంకుస్థాపన... రెండేళ్లలో గ్రీన్ అమోనియా ఎగుమతి, సెమీ కండక్టర్, డిఫెన్స్, ఆటోమొబైల్ సిటీలో రూ. 5వేల కోట్లతో ఎల్‌జీ, రూ. 1,000 కోట్లతో క్యారియర్ ఏసీ పరిశ్రమ, అనకాపల్లి జిల్లాలో రూ. 1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్... ఈ విధంగా రాష్ట్రాభివృద్ధికి ఎన్నో పెట్టుబడులు సాధించారు.

### ఐటీ నుంచి ఏఐ వరకు...

అలాగే ఐటీ నుంచి నుంచి ఏఐ వరకు సీఎం చంద్రబాబు కార్యసాధన, పట్టుదలకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డేటా సైన్స్‌హబ్‌గా మలచడమే లక్ష్యంగా ఆయన కృషి చేస్తున్నారు. పరిశ్రమలు, ఐటీ కంపెనీలు ఏర్పాటుచేసి యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ హబ్‌గా మార్చేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, విశాఖపట్నంలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, విప్రో,ఇన్ఫోసిస్ వంటి సంస్థలు తమ యూనిట్లను ప్రారంభించబోతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా స్టోరేజ్ కోసం డేటా సెంటర్ల పాలసీని బలోపేతం చేశారు. అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా నాలెడ్జ్ హబ్‌గానూ అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా విద్యా సంస్థలు, ఐటీ శిక్షణాకేంద్రాల స్థాపనకు ప్రాధాన్యమిస్తున్నారు. భావితరాలకు ఆధునిక ఆంధ్రప్రదేశ్‌ను అందించడంలో ఆయన పోషిస్తున్న పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. రాష్ట్ర అభివృద్ధిలో యువతే ప్రధాన శక్తి. ప్రభుత్వ నియామకాల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటోంది. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఐటీ, సేవా రంగాల విస్తరణ ద్వారా యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

### వ్యవసాయ రంగానికి పూర్వవైభవం...

### పెట్టుబడులకు స్వర్గధామం

సంక్షోభంలో కునారిల్లుతున్న వ్యవసాయ రంగానికి ఊతమిచ్చి కొత్త ఊపిరి పోసి రైతులకు, వ్యవసాయానికి పూర్వవైభవం తెచ్చి రాష్ట్రాన్ని మళ్లీ ధాన్యాగారంగా మార్చడానికి మహా కృషి చంద్రబాబు నేతృత్వంలో మొదలైంది. ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, రైతులకు సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాల మెరుగుదల వంటి చర్యలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుస్తున్నాయి. సంక్షేమం అవసరమే కానీ అది అభివృద్ధికి అడ్డంకి కాకూడదు. ఈ సూత్రాన్ని అనుసరిస్తూ ప్రభుత్వం ఒకవైపు పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తూనే మరోవైపు ఆదాయ సృష్టి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపుపై దీర్ఘకాలిక అభివృద్ధికి కృషి చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అలంబనలయ్యే పోలవరం,అమరావతి రాజధాని నగర నిర్మాణాలను పరుగులు తీయిస్తున్నారు. 15శాతం పైగా వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తెచ్చిన పాలసీల ఫలితంగా పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా నిలుస్తోంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా చంద్రబాబు ప్రణాళికలను సిద్ధం చేశారు. ప్రజల వలన, ప్రజల కొరకు, ప్రజల చేత ఏర్పడిన ఈ ప్రజాస్వామ్యంలో పీపుల్ ఫస్ట్ అన్న నినాదాన్ని ప్రభుత్వం తొలిసారి అమలులోకి తెచ్చి ప్రజలే ముందు అన్న స్ఫూర్తిని అన్ని కార్యాలయాల్లోనూ అమలు చేయాలని బలంగా చెప్పడం గర్వించతగ్గ విషయం.

### జన సంక్షేమానికి బాటలు...

సమస్యల సుడిగుండంలోకి నెట్టబడిన రాష్ట్రాన్ని బాగు చెయ్యడం కోసం, తాను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం చంద్రబాబు అహరహం శ్రమిస్తున్నారు. అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యమని గ్రహించారు. అందుకే జన సంక్షేమానికి నిజమైన బాటలు వేసారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న ఈ నవ నిర్మాణ యజ్ఞం ఫలిస్తే, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా అవతరించడం ఖాయం. నవ నిర్మాణ వెలుగుల్లో వెలుగొందుతున్న ఈ నవ్యాంధ్ర రేపటి భారత అభివృద్ధిలో ఒక స్ఫూర్తిదాయక అధ్యాయంగా నిలవనుంది. అభివృద్ధి, సంక్షేమం, సాంకేతికతలతో వెలుగులీనుతున్న మన రాష్ట్రాన్ని ఆధునిక ఆవిష్కరణల దిశగా నడిపించే నవ నిర్మాణ ఘట్టమే నేటి నవ్యాంధ్ర అని చెప్పాలి.

- నీరుకొండ ప్రసాద్



## వాస్తవాలపై చర్చించే దమ్ము వైసీపీ నేతలకు లేదు...

# అందుకే తోకముడిచారు

- డీఎస్సీపై బహిరంగ చర్చకు పూర్తి వివరాలతో వచ్చిన ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, శాప్ చైర్మన్ రవినాయుడు
- తిరుపతి ప్రెస్ క్లబ్ వద్ద రెండు గంటలు ఎదురుచూసిన కూటమి శ్రేణులు
- ఆరోపణలు నిరూపించలేక పత్తాలేని వైసీపీ నాయకులు
- డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ ఆరోపణలు పూర్తిగా నిరాధారాలేనని స్పష్టం




తిరుపతి (చైతన్యరథం): డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా నియామకాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలు, రాజకీయ దురుద్దేశపూరితమైనవని ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, శాప్ చైర్మన్ రవినాయుడు స్పష్టం చేశారు. డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా నియామకాలపై శనివారం వారు తిరుపతిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచెర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన 16,347 మంది అభ్యర్థులు, వారి కుటుంబాల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.

### యువతకు ఇచ్చిన హామీని జగన్ తుంగలో తొక్కారు

**ఎమ్మెల్సీ శ్రీకాంత్**



2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌ను జగన్ ప్రభుత్వం అమలు చేయలేదని, ఉద్యోగాల కోసం సిద్ధమైన వేలాది మంది యువత తీవ్ర నిరాశకు గురయ్యారని ఎమ్మెల్సీ కంచెర్ల విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించి వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో కూడా పూర్తిస్థాయి ధ్రువీకరణ ప్రక్రియ అనంతరమే ఎంపికలు జరిగాయని, అర్హత కలిగిన అభ్యర్థులకే ఉద్యోగాలు లభించాయని స్పష్టం చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఉంటే ఖాళీ పోస్టులు మిగిలి ఉండేవి కాదన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, అభివృద్ధి, విద్యా రంగంలో వస్తున్న సానుకూల ఫలితాలను పక్కదారి పట్టించేందుకే వైసీపీ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకుని నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి శ్రీకాంత్ సూచించారు.

### ఆన్‌లైన్ ద్వారానే స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల ఎంపిక

స్పోర్ట్స్ కోటా నియామకాలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరిగాయని తెలిపారు. అన్ని దరఖాస్తులు డిజిటల్ రూపంలో స్వీకరించబడ్డాయని, సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారని చెప్పారు. నిపుణుల కమిటీ అర్హతలను పరిశీలించిన అనంతరమే ఎంపికలు జరిగాయని పేర్కొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఎటువంటి క్రీడా సర్టిఫికెట్లు జారీ చేయదని, గుర్తింపు పొందిన సంఘాలు, ఫెడరేషన్లు, విశ్వవిద్యాలయాలు మాత్రమే వాటిని జారీ చేస్తాయని స్పష్టం చేశారు. బ్రిడ్జ్ గేమ్‌ను పేకాటగా చిత్రీకరించడం బాధాకరమన్నారు. బ్రిడ్జ్‌కు భారత ప్రభుత్వంతో పాటు అంతర్జాతీయ క్రీడా సంస్థల గుర్తింపు ఉందని తెలిపారు. ఆసియా స్థాయి పోటీల్లో కూడా ఈ క్రీడకు ప్రాతినిధ్యం ఉందని వివరించారు. గోల్డ్ మెడలిస్ట్ దుగ్గయ్యకు ఉద్యోగం రాలేదన్న ఆరోపణలపై స్పందిస్తూ... ఆయన తన అత్యున్నత అర్హతకు సంబంధించిన సరైన సర్టిఫికెట్‌ను దరఖాస్తులో అప్‌లోడ్ చేయలేదని తెలిపారు. నియామక నిబంధనల ప్రకారం అభ్యర్థి సమర్పించిన ధ్రువపత్రాల ఆధారంగానే అర్హత నిర్ణయించబడుతుందని చెప్పారు. స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో పూర్తిస్థాయి ధ్రువీకరణ ప్రక్రియ అనంతరమే ఎంపికలు జరిగాయని, అర్హత కలిగిన అభ్యర్థులకే ఉద్యోగాలు లభించాయని స్పష్టం చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఉంటే ఖాళీ పోస్టులు మిగిలి ఉండేవి కాదన్నారు.

### పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ

**శాప్ చైర్మన్ రవినాయుడు**



అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలను ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని చెప్పారు. TCS iON సాంకేతిక వ్యవస్థ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రశ్నపత్రాలను ఎన్క్రిప్టెడ్ విధానంలో భద్రపరిచినట్టు వివరించారు. ప్రతి అభ్యర్థికీ వేర్వేరు ప్రశ్నల క్రమం అందేలా రాండమైజేషన్ అమలు చేశారని, బహుళస్థాయి భద్రతా వ్యవస్థల కారణంగా పేపర్ లీకేజీకి ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాలపై వచ్చిన ప్రతి అభ్యంతరానికీ అధికారులు, శాఖాధిపతులు ప్రభుత్వం ఇప్పటికే ఆధారాలతో సమాధానాలు ఇచ్చినప్పటికీ వైసీపీ నేతలు మళ్లీ అదే ఆరోపణలు చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సవాల్‌కు వైసీపీ ప్రతినిధులు హాజరు కాకపోవడం వారి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని నిరూపించిందన్నారు. డీఎస్సీ పరీక్షలో ర్యాంక్ సాధించిన నవీన్ అనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి విషయంలో జరుగుతున్న ప్రచారాన్ని కూడా వారు ఖండించారు. ఆయన సర్టిఫికెట్ వెరిఫికేషన్, తదుపరి ఎంపిక ప్రక్రియలకు హాజరు కాలేదని... కేవలం ర్యాంక్ రావడం మాత్రమే ఉద్యోగానికి అర్హత కాదని స్పష్టం చేశారు.

### డైవర్షన్ కోసమే వైసీపీ రాజకీయం

రాష్ట్రంలో పెట్టుబడులు, అభివృద్ధి, విద్యా రంగంలో నమోదవుతున్న సానుకూల ఫలితాలను పక్కదారి పట్టించేందుకు వైసీపీ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని రవినాయుడు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన 16వేల మందికి పైగా ఉపాధ్యాయులపై డబ్బులు ఇచ్చి ఉద్యోగాలు పొందారనే ఆరోపణలు చేయడం తీవ్ర అన్యాయమని, పేద కుటుంబాల నుంచి వచ్చి కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన యువతను అవమానించడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంతో పాటు డీఎస్సీ నిర్వహిస్తుందని, ఖాళీ పోస్టులను దశలవారీగా భర్తీ చేస్తుందని తెలిపారు. పరిశ్రమల ద్వారా లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా అంశాలపై అన్ని ఆధారాలు, పత్రాలతో బహిరంగ చర్చకు రావాలని వైసీపీ నాయకులను మరోసారి ఆహ్వానించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకుని ప్రజలను, నిరుద్యోగ యువతను రాజకీయ ప్రయోజనాల కోసం రెచ్చగొట్టే ప్రయత్నాలు విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే బదులు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సూచించారు. డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా నియామకాలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయని, ప్రభుత్వం ఉద్యోగార్థులకు అండగా నిలుస్తుందని శ్రీకాంత్, రవినాయుడు స్పష్టం చేశారు.



# స్టీల్ ప్లాంట్ కార్మికుడు సూరిబాబు మృతి... టీడీపీ అధ్యక్షుడు పల్లా సంతాపం



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు సూరిబాబు శనివారం మృతి చెందడం పట్ల గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే కేజీహెచ్‌కు చేరుకున్న ఆయన, సూరిబాబు పార్థివదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. పోస్ట్‌మార్టం సహా అధికారిక ప్రక్రియలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, యాజమాన్యం తరఫున అందాల్సిన నష్టపరిహారం, ఇతర సహాయాలు తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న పల్లా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాజమాన్యం మరింత అప్రమత్తంగా వ్యవహరించి అవసరమైన భద్రతా చర్యలను పటిష్టం చేయాలని సూచించారు.

# సింహాచలం క్షేత్రం ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక

**● నరసింహుడికి ఎంపీ శ్రీ భరత్ ప్రత్యేక పూజలు**



విశాఖపట్నం (చైతన్యరథం): పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ శనివారం ఉదయం సింహాచలంలోని శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి జె.వెంకటరావుతో పాటు ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరిసీతారామాచార్యులు ధ్వజస్తంభం వద్ద ఎంపీ శ్రీభరత్‌కి సాదరస్వాగతం పలికి ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. విశాఖపట్నంలో శుక్రవారం విజయవంతంగా నిర్వహించిన డిజి100ఎక్స్ ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా నాయకత్వ సదస్సు నిర్వహకులు, డిజి సంస్థ వ్యవస్థాపకులు హేమంత్‌సాహల్ మరియు ఆయన బృందసభ్యులు కూడా ఎంపీ శ్రీభరత్ ఆహ్వానం మేరకు సింహాచలం క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ వారికి సింహాచల క్షేత్ర చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని వివరించారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం నిర్వహించే గిరిప్రదక్షిణకు సంబంధించిన విశిష్టతను తెలియజేస్తూ, భక్తుల విశ్వాసాలకు ఈ క్షేత్రం కేంద్రబిందువుగా నిలుస్తోందన్నారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరిపౌర్ణమి గిరిప్రదక్షిణ ఈ ఏడాది జూలై 28న జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. సింహాచలం కొండ చుట్టూ సుమారు 32 కిలోమీటర్ల మేర సాగే ఈ పవిత్ర ఆధ్యాత్మిక ప్రదక్షిణ భక్తులకు అపూర్వమైన అనుభూతిని కలిగిస్తుందని పేర్కొన్నారు. దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు ఈ గిరిప్రదక్షిణలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా గిరిప్రదక్షిణ నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, రవాణా, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యమే ప్రధాన లక్ష్యంగా దేవస్థానం సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించి గిరిప్రదక్షిణను విజయవంతం చేయాలని కోరారు.

# కక్ష సాధింపు పాలనకు కాలం చెల్లి రెండేళ్లు పూర్తి

**●గొడ్డలి పార్టీ అరాచకం నుంచి వికాసం వైపు పయనిస్తున్న రాష్ట్రం**



విశాఖపట్నం (చైతన్యరథం): కక్ష సాధింపు పాలనకు కాలం చెల్లి రెండేళ్లు పూర్తియిందని, గొడ్డలి పార్టీ అరాచకం నుంచి రాష్ట్రం వికాసం వైపు పయనిస్తుందని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు వ్యాఖ్యానించారు. ఐదేళ్ల వైసీపీ పాలన విధ్వంసం, అరాచకాలు, అవినీతి, సహజ వనరులు దోపిడీ, నుండి రాష్ట్రాన్ని ప్రగతి పదంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో శాంతిభద్రతలు విఘాతం కలగకుండా అరాచక శక్తుల నుండి రాష్ట్ర ప్రజలను కాపాడుతూ 23 లక్షల కోట్లు పెట్టుబడులతో 26 జిల్లాలలో సమాన ప్రాతిపదికన అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. వైసీపీని ప్రజలు తిరస్కరించి రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ వారిలో అరాచకత్వం పోలేదని ప్రజలను భయభ్రాంతులను చేయడం మాకు అభివృద్ధి కంటే రప్పా.. రప్పా అనే విధానం ప్రధానమని మేము అధికారంలోకి వస్తే... కక్ష సాధింపులు చేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు.

# సాగు పండుగకు 'కూటమి' భరోసా...రైతన్న ముంగిటకే రాయితీ విత్తనం

**●31,058 క్వింటాళ్ల వరి విత్తనాల పంపిణీకి రంగం సిద్ధం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**



శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించి, లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా అడుగులు పడుతున్నాయి. కేవలం సచివాలయాల సమీక్షలకే పరిమితం కాకుండా, రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు ప్రత్యేక  చొరవ ,వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే అన్నదాతల ముంగిటకే రాయితీ విత్తనాలను చేరవేసే మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. సాగు ఖర్చును గణనీయంగా తగ్గించి, ప్రతి పెట్టుబడిపై రైతుకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ ప్రత్యేక కార్యాచరణ ముఖ్య ఉద్దేశం.

**పారదర్శక పంపిణీ: దళారీ వ్యవస్థకు ముకుతాడు..**

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా విత్తనాల కొరత లేదా బ్లాక్ మార్కెట్ దందాలు జరగకుండా ముందస్తుగానే గ్రామాల్లోని 'రైతు సేవా కేంద్రాల' ద్వారానే నేరుగా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు. దీనివల్ల రైతులు పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం గానీ, పంపిణీ కేంద్రాల చుట్టూ తెల్లవార్లూ క్యూ కట్టాల్సిన తిప్పలు గానీ తప్పనున్నాయి. జిల్లా వ్యాప్తంగా సాగు అవసరాలను శాస్త్రీయంగా గుర్తించి, యుద్ధప్రాతిపదికన విత్తనాలను అందుబాటులో ఉంచారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగానే ఏకంగా 31,058 క్వింటాళ్ల మేలు రకపు వరి విత్తనాల నిల్వలను ముందస్తుగా సమకూర్చారు. సాగు పెట్టుబడి తగ్గించేందుకు సాధారణ రైతులకు కిలో వరి విత్తనంపై పది రూపాయల రాయితీని అందిస్తుండగా, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన గిరిజన రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తూ ఏకంగా తొంభై శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తోంది. విత్తనాలు, ఎరువుల కొరత, అక్రమ నిల్వలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా వ్యవసాయ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**మేలు రకపు వంగడాలు.. దిగుబడికి ధీమా**

రైతుల భూములకు, వాతావరణ పరిస్థితులకు అనువైన, మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న వరి రకాలను శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎంపిక చేసి రైతు సేవా కేంద్రాలలో సిద్ధం చేశారు. తక్కువ నీటితో, రోగ నిరోధక శక్తి కలిగి ఉండే ఎంటీయు-1061, ఎంటీయు-1064, ఎంటీయు-1121, ఎంటీయు-7029, ఎంటీయు-1318, ఎంటీయు-1224, మరియు ఎంటీయు-1262 రకాలను రైతులకు పంపిణీ చేస్తున్నారు.

**భూసార రక్షణ: రసాయనాలకు స్వస్తి.. పచ్చిరొట్టే ప్రత్యామ్నాయం**

వ్యవసాయ రంగంలో ప్రస్తుతం ఎదురవుతున్న అతిపెద్ద సవాలు భూసారం క్షీణించడం. అధిక దిగుబడుల కోసమంటూ విచ్చలవిడిగా రసాయన ఎరువులను వాడటం వల్ల భూమాత క్రమంగా తన జీవాన్ని కోల్పోతోంది. ఇది పెట్టుబడి ఖర్చులను రెట్టింపు చేయడమే కాకుండా పంట నాణ్యతను దెబ్బతీస్తోంది. ఈ ట్రెండ్‌ను మార్చేందుకు కూటమి ప్రభుత్వం పచ్చిరొట్ట ఎరువుల సాగును ఒక ఉద్యమంలా ప్రోత్సహిస్తోంది. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూమికి నత్రజని, సేంద్రియ కర్బనాన్ని సహజసిద్ధంగా అందించే జీలుగ, జనుము విత్తనాలను ప్రభుత్వం పెద్దఎత్తున సరఫరా చేస్తోంది. ప్రకృతితో ముడిపడిన ఇటువంటి సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేయడం ద్వారా రసాయన ఎరువుల ఖర్చు ముప్పై శాతం వరకు తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు : టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీ, 13వ వార్డు రామకృష్ణాపురం గ్రామంలో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఈస్ట్ జోనల్ కమిషనర్ శివప్రసాద్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు 46 లక్షలు రూపాయలు వ్యయంతో సీసీ రోడ్లు మరియు కాలువల పనులు చేపడుతున్నట్లు అయన తెలిపారు. ఈ గ్రామంలో సుమారు 5 లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులతో విద్యుత్ స్తంభాలు కూడా ఏర్పాటు చేశామని, తెలుగుదేశంపార్టీ అంటేనే సంక్షేమం, అభివృద్ధికి మారుపేరని, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున తెలుగుదేశం పార్టీ నాయకులకు కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి అడుగులుకు రెండేళ్లు : కిమిడి నాగార్జున

**●వైసీపీ విమర్శలు వాస్తవాలకు దూరం... కూటమి ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి చూసి ఓర్వలేక ఆరోపణలు**

విజయనగరం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతుండటాన్ని చూసి వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. వైసీపీ చేసిన ఆరోపణలకు వ్యతిరేకంగా శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. రైతులకు అండగా ప్రభుత్వం అన్నదాతలకు సాగునీరు, మద్దతు ధరలు, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహక చర్యల ద్వారా కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తోందన్నారు.

**పెట్టుబడుల ఆకర్షణలో ముందంజ**

రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రాబట్టి పరిశ్రమల స్థాపనకు చంద్రబాబు, లోకేష్‌లు కృషి చేస్తున్నారుని అన్నారు. దీని ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు.

**అమరావతి, పోలవరం పనులకు ఊపు**


రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన అమరావతి రాజధాని నిర్మాణ పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వైసీపీ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు మళ్లీ ఊపొచ్చిందన్నారు.

**రైల్వే జోన్‌కు కార్యరూపం**

విశాఖ రైల్వే జోన్‌ను కూటమి ప్రభుత్వం ప్రారంభించిన విషయం మరిచి పోవద్దన్నారు. రాష్ట్ర ప్రయోజనాల సాధనలో కూటమి ప్రభుత్వం ముందుందని చెప్పారు.

**వైసీపీ హయాంలోనే అక్రమ నియామకాలు**

చీపురుపల్లి RECs ఉద్యోగుల నుంచి సచివాలయాల్లో హార్టికల్చర్, వెటర్నరీ విభాగాల్లో సున్నా మార్కులు వచ్చిన వారికి, దొంగ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి ఉద్యోగాలు కల్పించిన ఘనత



వైసీపీ నాయకత్వానికే దక్కుతుందని నాగార్జున ఎద్దేవా చేశారు. ఆ అంశాలపై సమాధానం చెప్పకుండా ఇప్పుడు నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్లు అభివృద్ధిని అడ్డుకున్న వారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం ప్రజలను నవ్వించే విషయమైంది. ప్రజా తీర్పును గౌరవించకుండా ఆరోపణల రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు" అని నాగార్జున వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందని, వైసీపీ నేతలు నిరాధార విమర్శలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.

# పేదలకు అండగా కొండంత భరోసాగా సీఎం సహాయ నిధి

● ప్రజలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి

● 20 మంది లబ్ధిదారులకు 9.65 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం ఉదయం గోరంట్ల వారి కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 20 మంది లబ్ధిదారులకు రూ.9.65 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఆసందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు తదితర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందన్నారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అందుతోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గని సత్యనారాయణ, కడియం మండల తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, గంగిన హనుమంతరావు, నన్ను కృష్ణ, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, కురుకూరి కిషోర్, నిమ్మలపూడి రామకృష్ణ, బాబు ఖాన్ చౌదరి, పుక్కళ్ల రాజు, నాళ్ల రమేష్ నాగిరెడ్డి రామకృష్ణ, పాతూరి రాజేష్, నిచ్చెనకోళ్ళ సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, కసిరెడ్డి దుర్గాప్రసాద్, రొంపిచర్ల ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో అభివృద్ధి కార్యక్రమాలకు ముందుకొచ్చిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్



మచిలీపట్నం (చైతన్యరథం): మచిలీపట్నంలో తాగునీరు, స్వయం ఉపాధికి అవసరమైన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ (బెంగళూరు) ముందుకొచ్చింది. మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు జయచంద్ర, యాదవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని తీర ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్యలు పరిష్కరించే లక్ష్యంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత, మహిళలకు స్వయం ఉపాధికి అవసరమైన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదించారు. తీర ప్రాంతంలో పచ్చదనం పెంపు, సివిల్ సర్వీసెస్ ఆశావాహులకు అవసరమైన ఉచిత శిక్షణా కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించారు. పైలెట్ ప్రాజెక్టుగా మచిలీపట్నం మండలంలోని పెదపట్నం, పల్లెతుమ్మలపాలెం గ్రామాల్లో తాగునీటి ప్రాజెక్టు అమలుకు సంస్థ ప్రతినిధులు తమ ప్రణాళికను వివరించారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

# కువైట్ ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు



కువైట్ (చైతన్యరథం): ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో హిందూపురం శాసనసభ్యులు, ప్రముఖ సినీ నటుడు, పద్మ భూషణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు కువైట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అభిమానులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్ కోడూరి, జనసేన కువైట్ అధ్యక్షులు యెర్రంశెట్టి హరి రాయల్, ప్రవాసాంధ్ర తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు ములకల సుబ్బారాయుడు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ కోడూరి మాట్లాడుతూ, "నందమూరి బాలకృష్ణ కేవలం సినీ నటుడు మాత్రమే కాదని... సేవా దృక్పథం కలిగిన గొప్ప వ్యక్తి అని, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేలాది మందికి వైద్య సేవలు అందించడం ఆయన మానవతా దృక్పథానికి నిదర్శనమన్నారు. ప్రజా సేవలోనూ ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.

**జనసేన కువైట్ అధ్యక్షులు యెర్రంశెట్టి హరి రాయల్ మాట్లాడుతూ...** "నటసింహం నందమూరి బాలకృష్ణ సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవలోనూ ఆదర్శప్రాయంగా నిలిచారని, ఆయన సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ప్రవాసాంధ్ర తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు ములకల సుబ్బారాయుడు మాట్లాడుతూ... "తెలుగుజాతి గర్వించే మహానటుడు, ప్రజల అభిమానాన్ని సంపాదించిన నాయకుడు బాలకృష్ణ, ఎన్టీఆర్ వారసత్వాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు.

**ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ...** "తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నటసింహం బాలకృష్ణ గారి జన్మదిన వేడుకలను నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఆయన మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాం" అన్నారు. కువైట్‌లో అనారోగ్యం వల్ల ఇబ్బందులు పడుతున్న ఒక వ్యక్తికి లోకేష్ యువసేన కువైట్ కమిటీ సభ్యులు రూ.25000, మైనార్టీ నాయకులు గోహర్ అలీ రూ.5000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కువైట్ కోశాధికారి మోహన్ రాచూరి, అస్మా, పర్వానియా, హవాలి గవర్నరెట్ అధ్యక్షులు ముస్తాక్ ఖాన్, రెడ్డయ్య చౌదరి, రవి మలిశెట్టి, ఎన్టీఆర్ సేవా సమితి ఉపాధ్యక్షులు సీ.ఆర్ రమేష్ నాయుడు, గుదే శంకర్, నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నాగేష్, మైనార్టీ నాయకులు అర్షద్, తెలుగుయువత అధ్యక్షులు మురళీ దుగ్గినేని, లోకేష్ యువసేన కువైట్ అధ్యక్షులు శ్రీనివాసులు, జనసేన నాయకులు ప్రసాద్, మల్లి ఖార్జున, శెట్టిపల్లి ప్రసాద్ తదితరులు, మహిళ అధ్యక్షురాలు నారాయణమ్మ, దేవి చౌదరి, విజయ, సరోజ, శశి, అభిమానులు, ప్రవాస తెలుగుసంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు కన్నయ్య, మోహన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో పాల్గొని బాలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# రెండేళ్ల పాలనకు విజయోత్సవ వేడుకలు చింతలపూడిలో భారీ సభకు ఏర్పాట్లు



చింతలపూడి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 15న చింతలపూడి మార్కెట్ యార్డ్‌లో భారీ విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నియోజకవర్గ, మండల, పట్టణ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేస్తూనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలకు మరింత స్పష్టంగా కనిపిస్తాయని చెప్పారు. రెండేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరించేందుకు జరుగుతున్న ఈ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 15 ఉదయం జరిగే సభకు ప్రతి గ్రామం నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. సభ విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సమావేశంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

# వెంకటరత్నం లేని లోటు తీర్చలేనిది : యార్లగడ్డ

● మూల్పూరి కుమారుడ్ని ఫోన్లో పరామర్శ



గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు మూల్పూరి వెంకటరత్నం ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు విచారం వ్యక్తం చేశారు. ఆరుగొలను గ్రామ మాజీ మనసబ్, టిడిపి నాయకులు మూల్పూరి వెంకటరత్నం శనివారం కన్నుమూశారు. వెంకటరత్నం మరణవార్త తెలిసిన వెంటనే అమెరికాలో ఉన్న యార్లగడ్డ వెంకట్రావు ఫోన్ చేసి వెంకటరత్నం కుమారుడు ప్రసాద్ ను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీలో వివిధ పదవులను సమర్ధవంతంగా నిర్వహించిన వెంకటరత్నం ఆకస్మిక మరణం బాధాకరమన్నారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షులుగాను, బాపులపాడు మండల పార్టీ అధ్యక్షులుగాను, అడ్ హాక్ కమిటీ సభ్యులుగాను విభిన్న హోదాల్లో పనిచేసిన ఆయన కడవరకు పార్టీ కోసం అంకితభావంతో, నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. మునసబ్లుగా పనిచేసిన వారిలో ఆఖరి తరం ఈయనే అయివుండొచ్చని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో తన విజయం కోసం గట్టిగా కృషి చేసారని గుర్తుచేసుకున్నారు. ఇటీవల 90వ పుట్టినరోజు వేడుక జరుపుకున్న వెంకటరత్నంను అదే వేడుకలో చివరిసారిగా కలిసానని అన్నారు. తాను అమెరికా వెళ్లేముందు వెంకటరత్నాన్ని చూడాలనిపించి ఫోన్ చేయగా హైదరాబాద్లో ఉన్నట్లు చెప్పారని అమెరికా నుండి వచ్చిన తరువాత చూసివద్దామనుకునేలోపు దేవుని వద్దకు వెళ్లిపోయారని పేర్కొన్న ఎమ్మెల్యే వెంకట్రావ్ ఫోన్లో మూల్పూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# గోపిరెడ్డికి ఎమ్మెల్యే చదలవాడ ఛాలెంజ్

● ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి కూటమి పాలన రెండేళ్లలో చేసి చూపించాం

నరసరావుపేట (చైతన్యరథం): అభివృద్ధి అంటే ఉమ్మడి కూటమి ప్రభుత్వానికే చెందుతుందని, గత వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగించిందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విమర్శించారు. వైసిపి ఐదేండ్లలో చేయలేని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసి చూపించిందని, దానికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని అన్నారు. శనివారం స్థానిక లింగంగుంట్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈనెల 15వ తేదీ సోమవారం ఉమ్మడి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న విజయోత్సవ సభకు సంబంధించి ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు శిశు కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ ఉమ్మడి కూటమి రెండేళ్ల పాలన చూసి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈర్ష్య పడుతున్నారని ఆరోపించారు. గత ఐదేళ్లలో వారు చేయలేని అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చేసి చూపించిందని, దీనికి సిగ్గుతో తలవంచుకోవాలని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పగటి కలలు కంటున్నారని, 2029 ఎన్నికల్లో కూడా నరసరావుపేట నియోజకవర్గంలో తానే ఎమ్మెల్యేగా గెలుస్తానని, రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ఐదోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యాసంస్థలు కృషి చేయాలి : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**●తలిత క్యూమీ ఉన్నాలీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): పట్టణంలోని పల్లోటి స్కూల్స్‌లో శనివారం నిర్వహించిన "తలిత క్యూమీ ఉన్నాలీ" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లోటి స్కూల్స్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దడంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యం నిర్వహించిన వివిధ కార్యక్రమాలను పరిశీలించిన తంగిరాల సౌమ్య విద్యార్థుల ప్రతిభను అభినందించి, వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేసిన టీడీపీ నేత వై.వీ.బీ రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు (చైతన్యరథం): గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలలను సరికొత్త ఆలోచనలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు మరింత బలోపేతం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. శనివారం ఉయ్యూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, దానికి ఉదాహరణ గత సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో సాధించిన ఉత్తీర్ణత, పర్సంటేజ్‌లని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట నాగేశ్వరరావు, ఎలిమంత్రి స్కూల్ హెచ్ఎం సూర్య లక్ష్మీ, స్కూల్ ఛైర్మన్ ఆరేపల్లి శివసాయి మరియు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 90% హామీలు నెరవేర్చింది

**●జోగి రమేష్ ఫేక్ ప్రచారాలు ఆపాలి**

**●టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని**

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రజలకు అందజేస్తోంది."మాట ఇచ్చి మడమ తిప్పే 'గొడ్డలి పార్టీ'కి భిన్నంగా, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను 90% నిలబెట్టుకుంటూ ప్రజారంజక పాలన అందిస్తోంది" అని ఆమె అన్నారు. "గత పాలకులు అవ్వాతాతలకు రూ.3,000 పెన్షన్ ఇస్తామని చెప్పి మోసం చేశారు. కానీ మా ప్రభుత్వం రూ.3,000 నుంచి రూ.4,000కి పెంచి గత రెండు సంవత్సరాల్లో దాదాపు 65 వేల కోట్ల రూపాయలు ప్రజలకు అందజేసింది. మేము మాట ఇచ్చినట్లు నిలబెట్టుకున్నాం.'అమ్మ ఒడి' పథకంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రతి బిడ్డకు రూ.15,000 చొప్పున 'తల్లి వందనం' అందజేశాం. రైతులకు 'రైతు భరోసా' కింద రూ.20,000 ఇస్తున్నాం. 'దీపం' పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు అందించి ఇప్పటికే 4 కోట్ల 26 లక్షల సిలిండర్లు పంపిణీ చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కింద దాదాపు 71 కోట్ల మంది మహిళలు ప్రయోజనం పొందారు. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీలో ఇప్పటికే 7 లక్షల ఉద్యోగాలు కల్పించాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 పోస్టులు, కానిస్టేబుల్ పోస్టులు 6,757 భర్తీ చేశాం. 24 నెలల్లో 23 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షించాం.'ఆడబిడ్డ నిధి' కింద 'పీ4' పథకం ద్వారా పేద కుటుంబాల మహిళలకు రూ.50,000 నుంచి లక్షలు, రెండు-మూడు లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 269 'అన్నా క్యాంటీన్లు' ప్రారంభించి పేదలకు అన్నం వడ్డిస్తున్నాం.సాగునీటి ప్రాజెక్టులకు 24 వేల కోట్లు ఖర్చు చేసి వెలుగొండ, హంద్రీనీవా, పోలవరం వంటి ప్రాజెక్టులను వేగవంతం చేశాం. ఐదు లక్షల పేదలకు ఇళ్లు అందించాం. డిసెంబర్‌లో మరో ఐదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం. గతంలో 85% హామీలు నెరవేర్చని 'గొడ్డలి పార్టీ' నవరత్నాల పేరుతో నవమోసాలు చేసింది.

## వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించం

**●సద్విమర్శలను స్వాగతిస్తాం... లేదంటే తగిన బుద్ధి చెబుతాం**

**●రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కనిపించలేదా ?**

**●మండిపడిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు**



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ శ్రేణులు ప్రజాహితమైన అంశాలపై మాట్లాడితే స్వాగతిస్తామని, ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే మాత్రం తోకలు కత్తిరిస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. శనివారం రాత్రి స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో సువర్ణపాలన అందించామని, వైసీపీ మాత్రం అడ్డగోలు విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. రెండేళ్ల కాలంలో తల్లికి వందనం అమలు చేసినందుకా ? సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసినందుకా? స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం అందించినందుకా ? పింఛన్లు పెంచినందుకా ? అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలను చేరువచేసినందుకా ? దేనికి వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని ప్రశ్నించారు. సైకో జగన్ బెంగళూరు విహారయాత్రలు చేస్తూ తమ కార్యకర్తలను ఉత్తేజపరిచేందుకు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటారని దుయ్యబట్టారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి డ్రాయర్ల కంపెనీలు కూడా తీసుకురాలేని జగన్ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని, వారి వైఖరిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయలతో అమరావతి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. పోలవరంతోపాటు పారిశ్రామిక ప్రగతికి బాటలు వేసిందన్నారు. గూగుల్ తో పాటు ప్రధాన కంపెనీలు రాష్ట్రానికి క్యూ కట్టాయని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా డీఎస్సీని సమర్థవంతంగా అమలు చేశామన్నారు. తాము ప్రజలకు 24 గంటలపాటు అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఏదైనా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై మాట్లాడాలని హితవు పలికారు. గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి మహర్దశ తీసుకొచ్చామని తెలిపారు ప్రతి గడపలోనూ సంతోషాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా చెప్పని కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

**సర్ పై అపోహలొద్దు**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమంపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిందని తెలిపారు. సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ ఈశ్వర్ రావు, టీడీపీ నేతలు రాజా మాస్టర్ , జాగర్లమూడి శ్రీనివాస్, సజీల, గోళ్ల ప్రభాకర్, భారతి, యల్లావుల అశోక్, పోతురాజు సమత, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వేమూరులో సర్ శిక్షణ అవగాహన సదస్సు

**●నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): వేమూరు గ్రామంలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన Special Intensive Revision (SIR) శిక్షణ మరియు అవగాహన సమావేశం విజయవంతంగా జరిగింది. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, దీూాలు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వేమూరు శాసనసభ్యులు, మాజీమంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి బలమైన పునాది ఖచ్చితమైన ఓటరు జాబితా అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడటం, అనర్హ పేర్లను తొలగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న Special Intensive Revision (SIR) కార్యక్రమంపై సమగ్ర అవగాహన కల్పించిన ఆయన, జూన్ 15 నుండి జూలై 14 వరకు BLO\T ఇంటింటికి వెళ్లి Enumeration Forms పంపిణీ చేయనున్న నేపథ్యంలో ప్రతి BLA, కార్యకర్త BLOలతో సమన్వయం చేసుకుంటూ ప్రతి ఇంటిని సందర్శించాలని సూచించారు. శిక్షణలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల సవరణ, చిరునామా మార్పులు, పేర్లలో తప్పుల సరిదిద్దడం, కుటుంబ సభ్యుల వివరాల పరిశీలన వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అలాగే Form-6, Form-7, Form-8 వినియోగంపై కూడా వివరించారు. ప్రతి బూత్‌లో 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయడం, వివాహం అనంతరం గ్రామానికి వచ్చిన మహిళల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించడం, వలస వెళ్లినవారు మరియు మరణించిన వారి వివరాలను సేకరించడం వంటి అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు. BLA\Â£" ప్రత్యేక మార్గదర్శకాలు అందిస్తూ, ప్రతి రోజు ఇంటింటి సర్వే నిర్వహించడం, కొత్త ఓటర్లు, మరణించిన వారు, వేరే ప్రాంతాలకు వెళ్లిన వారు, సవరణలు అవసరమైన వారి జాబితాలను సిద్ధంగా ఉంచడం, BLOతో నిరంతరం సమన్వయం కొనసాగించడం వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం కార్యకర్తల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, దీూాలు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో చీఫ్ విప్ 'జీవీ' ప్రజా దర్బార్



వినుకొండ (చైతన్యరథం): పట్టణ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం వినుకొండ చీఫ్ విప్ కార్యాలయం వద్ద "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జీవీ ఆంజనేయులు స్వయంగా ప్రజల నుండి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరిస్తారు. వినుకొండ పట్టణంలోని అన్ని వార్డుల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణ ప్రజలు ఈ ప్రజా దర్బార్‌కు హాజరై తమ సమస్యలను దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి తక్షణమే కృషి చేస్తానని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# అన్నదాతలకు అండగా సీఎం చంద్రబాబు ప్రభుత్వం

## యూరియా కొరత లేదన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయని,.. అన్నదాతలు యూరియా పై అపోహలు వీడాలని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరులోని తమ కార్యాలయం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేగారు మాట్లాడారు.కోవూరు నియోజకవర్గంలో యూరియా కొరత ఉందనేది కేవలం అపోహ మాత్రమే అన్నారు.ప్రతిపక్షాలు పనిలేక చేస్తున్నారని,రైతులు అర్దం చేసుకోవాలన్నారు.రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.ప్రస్తుత సీజన్ లో కోవూరు నియోజకవర్గంలో మొత్తం 55 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారన్నారు. ఇప్పటికే 42 వేల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయన్నారు.మరో 10రోజుల్లో మిగతా 13 వేల ఎకరాల్లోనాట్లు పూర్తవుతాయన్నారు.నియోజకవర్గానికి మొత్తం 7 వేల టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటికి 4.5 వేల టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు.ప్రస్తుతం వెయ్యి టన్నులు రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. అదనంగా కోవూరు మండలంలోని ఇనమడుగు గోదాముల్లో మరో 2.5 వేల టన్నులు సిద్ధంగా ఉన్నాయన్నారు.అవసరమైతే కొన్ని గంటల్లోనే సొసైటీలు, డీలర్ల వద్దకు చేరుతాయన్నారు.కోవూరు మండలంలో 9 వేల ఎకరాలకు గాను 850 టన్నులు ఇచ్చామని,కొడవలూరు మండలంలో 10,200ఎకరాలకు గాను1100 టన్నులు ఇచ్చామన్నారు.విడవలూరు మండలంలో 8,800 ఎకరాలకు గాను 1 వెయ్యి టన్నులు పంపిణీ చేయగా,బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 7600ఎకరాలకు గాను 1350 టన్నులు ఇచ్చామన్నారు.ఇందుకూరుపేటలో 6 వేల ఎకరాలకు గాను 600టన్నులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సీజన్ లో నియోజకవర్గానికి సరిపడా యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయనీ,రైతులు ఆందోళన చేందాల్సిన అవసరం లేదన్నారు.క్షేత్ర స్థాయిలో రైతులకు యూరియా కొరత ఉండకూడదని,యూరియా పంపిణీలో అక్రమాలకు తావు లేకుండా ఉండాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏపీ ఏఐఎంఎస్ యాప్ తీసుకువచ్చిందన్నారు.ఈ యాప్ ప్రయోగాత్మకంగా నెల్లూరులో ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లా లో వ్యసాయశాఖ యాప్ ద్వారానే యూరియా పంపిణీ చేస్తోందన్నారు.యాప్‌లో మొదట ఎకరాకు ఒకటిన్నర బస్తాలు ఉండగా అది సరిపోదని సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.వారు రెండున్నర బస్తాలకు పెంచారన్నారు.రైతుల విజ్ఞప్తి మేరకు మళ్లీ సంప్రదించి ఇప్పుడు ఎకరాకు 3 బస్తాలు వచ్చేలా చేశామన్నారు.భూమి యజమానులకు, చెరువు భూములు, వెబ్‌ల్యాండ్ రిజిస్టర్ కాని వారికి కూడా యాప్‌లో సమస్యలు లేవన్నారు.కేవలం కొందరు కౌలు రైతులకు మాత్రమే పంపిణీలో ఆలస్యం అవుతోందని,కౌలు రైతులకు భూమి యజమాని వివరాలు తెలియక పోవడమే ఈ ఆలస్యానికి కారణమన్నారు.వ్యవసాయ శాఖా అధికారులు రైతుల వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారని త్వరలోనే సమస్య తీరిపోతుందన్నారు. ఎవరైనా యూరియా లేదంటూ ప్రచారం చేస్తే నమ్మవద్దన్నారు.పంట సాగు చేస్తున్నఏఒక్క రైతు నష్టపోకూడదన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు.రైతులు, డీలర్లు,అధికారులు, అందరూ సమన్వయంతో యూరియా పంపిణీ సజావుగా అందరికి అందేలా చర్యలు చేపడతున్నారన్నారు. ఇప్పటి వరకు నాట్లు వేయని రైతులు కూడా ధైర్యంగా నాట్లు వేసుకోవాలని, అవసరమైనప్పుడే యూరియా తీసుకోవచ్చన్నారు.ప్రతి రైతు సంతోషంగా ఉండాలని, అందరికీ మంచి దిగుబడులు రావాలని కోరుకుంటున్నానన్నారు.

బుచ్చిరెడ్డిపాలెంలో 7600 ఎకరాలకు 1350 టన్నుల యూరియాను ఈపాటికి అందజేశామని, రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేక వేరే పని లేక యూరియాపై రాద్ధాం చేస్తున్నారన్నారు. యూరియా కొరత ఉందని పని కట్టుకొని ఆందోళన చేస్తున్నారన్నారు. రైతులు నమ్మవద్దన్నారు. .రైతులలో సన్న, చిన్న కారు రైతులు ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యాప్ ను తీసుకొచ్చిందన్నారు.అర ఎకరా ఉన్న రైతుకు కూడా యూరియా అందాలనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు.జిల్లాలో యూరియాకి కొరత లేదన్నారు.జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. అన్నదాతలకు అవసరమైన మేరకు యూరియాను అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా కమిటి ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావిళ్ల వీరేంద్రనాయుడు, కోవూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కొల్లారెడ్డి సునీల్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# గిద్దలూరులో ప్రజాదర్బార్

## పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

మార్కాపురం (చైతన్యరథం): గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి" ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు. " ముఖ్యంగా పట్టణంలోని పూల బజార్ నందు నీటి సమస్య సరఫరా లో కలుషితం వంటి సమస్యల గురించి తెలుపగా సమస్యను మున్సిపల్ అధికారులతో మాట్లాడి వెంటనే ఎమ్మెల్యే పరిష్కరించారు" మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారన్నారు. "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు.

# సీఎం చంద్రబాబు పాలనకు నీరాజనాలు

## టీడీఎపీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్



తిరుపతి (చైతన్యరథం): కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బీజేపీ అధ్యక్షులు మాధవ్ టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఐటీ శాఖామంత్రి నారా లోకేష్,ఈ రెండు సంవత్సరాల పాలన సభకు విచ్చేసిన నాయకులకు,పార్టీ కార్యకర్తలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఎప్పుడు జరగని విధంగా సభ భారీ ఎత్తున విజయం సాధించిందని,ప్రజల ఆదరభిమానాలె ఈ సభ విజయానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ అన్నారు.శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు సంవత్సరాల కూటమి పాలన ప్రజల నమ్మకానికి,రాష్ట్ర అభివృద్ధికి,పేదల సంక్షేమానికి అద్దం పడుతుందని అన్నారు. గత పాలకుల విధ్వంసం నుండి, వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను, వ్యవస్థలను ఎన్డీఏ ప్రభుత్వం పట్టాలెక్కించిందని తెలిపారు.శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని అన్నారు.

# కావలిలో సమస్య మీది.. పరిష్కారం నాది!



కావలి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో నిర్వహిస్తున్న "ఇంటింటికీ ఎమ్మెల్యే, సమస్య మీది, పరిష్కారం నాది" కార్యక్రమం కావలి నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా కావలి శాసనసభ్యులు దగుమాటి కావ్య కృష్ణారెడ్డి శనివారం కావలి పట్టణంలోని 15వ వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. వారి సమస్యలు, ఇబ్బందులు, స్థానిక అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకుంటూ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించగా, మరికొన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను కార్యాలయాలకు పరిమితం కాకుండా నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి తెలుసుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కార మార్గాలను అమలు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడం తమ బాధ్యత అని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. 15వ వార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందిస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.'

# ఊపందుకున్న వెలుగొండ పనులు

ఒంగోలు (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి మరో అడుగు ముందుకు పడింది. ఇప్పటివరకు హామీలు తప్ప ఆర్థికప రంగా బడ్జెట్‌లో కేటాయింపులు లేక ఆందోళన చెందుతున్న నిర్వాసితులకు రాష్ట్రప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం, పున రావాస చర్యలకు సంబంధించి ప్రస్తుత ఏడాది బడ్జెట్‌లో మరో రూ.906 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిర్వాసితులకు త్వరలో ఆ నిధులు అందనున్నాయి. ఈ ఏడాది నీరు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. దీంతో పునరావాసంపైనా దృష్టి సారించింది. గతంలో గుర్తించిన 7,321 నిర్వాసిత కుటుంబాల్లో ప్యాకేజీ పొందిన 96 కుటుంబాలు పోను మిగతా 7,225 కుటుంబాల వారికి ప్యాకేజీ, అలాగే పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, అందుకు అవసరమైన భూసేకరణ కోసం సుమారు రూ.1,025 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుత ఏడాది (2026-27) బడ్జెట్‌లో వెలిగొండకు కేటాయించిన రూ.532 కోట్లలో పునరావాస చర్యల కింద కేవలం రూ.80కోట్లు మాత్రమే చూపారు. మిగిలిన నిధులు జరుగుతున్న పనులకే సరిపోయే అవకాశం లేదు. ఈనేపథ్యంలో రానున్న ఆగస్టులో రిజర్వాయర్‌కు నీరు ఇచ్చేందుకు నిర్వాసితుల పునరావాసం అత్యవసర మని మంత్రి నిమ్మల రామానాయుడు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత నెలలో నిర్వహించిన సమీక్షలో నిర్వాసితులకు అవసరమైన నిధులను ఈ బడ్జెట్ కేటాయింపులలో చేర్చాలని ఉన్నతస్థాయి అధికారులను సీఎం ఆదేశించారు.

# ఆది దంపతులకు అమూల్య కానుకలు



శ్రీశైలం (చైతన్యరథం): ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు భక్తులు భారీ విరాళాన్ని అందజేశారు. కోటి రూపాయలు విలువచేసే బంగారు, వెండి వస్తువులను మల్లన్న స్వామికి దాతలు సమర్పించారు. కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన శ్రీ లలితా ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ మట్టే శ్రీనివాస్ దంపతులు వెండి వస్తువులు, బంగారు అభరణాలను స్వామిఅమ్మవార్లకు సమర్పించినట్లు ఈఓ శ్రీనివాసరావు వెల్లడించారు. బంగారు నామాలు, చంద్రవంక కలిగిన వెండి జటాజూటం, పలు వెండి పూజావస్తువులు, బంగారు రుద్రాక్షమాల, మంగళసూత్రాలను సమర్పించారని ఈఓ తెలిపారు. వెండి వస్తువుల బరువు 42 కేజీల 516 గ్రాములు ఉండగా, బంగారు అభరణాల బరువు 73 గ్రాముల 500 మిల్లీ గ్రాములుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్‌లో వీటి విలువ సుమారు కోటి రూపాయల వరకు ఉంటుందని చెప్పారు. బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఆలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో దేవస్థానానికి దాతలు అందజేశారు.



అనంతపురం క్యాంపు కార్యాలయం రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, నాయకులు, కార్యకర్తలతో సమావేశమై, ప్రజా దర్బార్ నిర్వహించారు.

# టీడీపీలోకి భారీగా చేరికలు



కావలి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని కావలి శాసనసభ్యులు దగుమాటి కావ్య కృష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి.మాజీ కౌన్సిలర్ ఉప్పు వెంకటస్వామి, బిట్రగుంట వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ అనుచరులు అయిన వల్లెపు తిప్పరాజు, వల్లెపు శ్రీనివాసులు, వల్లెపు తిరుపతిరావు, వల్లెపు నవీన్, వల్లెపు ప్రసాద్, బెల్లంకొండ బలరాం, వల్లెపు రాజు, ఉప్పు ఏడుకొండలు, దేవర్ల శీను తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, తెలుగుదేశం పార్టీ ప్రజల ఆశయాల కోసం పనిచేసే పార్టీ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు, పారదర్శక పాలన వంటి అంశాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు.ప్రజల విశ్వాసమే తెలుగుదేశం పార్టీకి బలం అని పేర్కొన్న ఎమ్మెల్యే, పార్టీలో చేరిన వారందరికీ తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఇకపై అందరూ కలిసి కావలి అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు.“రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని చూసి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు. ఈరోజు నుంచి మీరు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. మనమంతా కలిసికట్టుగా పనిచేసి కావలిని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దాం” అని ఎమ్మెల్యే అన్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉప్పు వెంకటస్వామి, టిడిపి నాయకులు సింగమనేని హరిబాబు,బిట్రగుంట వెంకట్రావు మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు. చేరికలతో 15వ వార్డులో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమైందని నాయకులు పేర్కొన్నారు..

# ఓర్వలేకే కూటమిపై వైసీపీ విమర్శలు

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంపై ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసీపీ సైకో బ్యాచ్ రోడ్లపైకి వస్తున్నారని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విరుచుకుపడ్డారు. విధ్వంసాలకు గొడ్డలి పార్టీకి పెట్టింది పేరన్నారు. రెండేళ్ల కూటమిపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నిరుద్యోగులను దగా చేసింది వైసీపీ కాదా అని ప్రశ్నిస్తున్న. ఒక్క డీఎస్సీ అయినా ఇచ్చారా, మీరు ఒక్క ఉద్యోగం అయినా ఇచ్చారా, మెగా డీఎస్సీ ప్రకటించి ఉద్యోగాలు ఇస్తే అనవసరమైన దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి ప్రచారాలను తిప్పి కొట్టాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నిరంతరం ప్రజల కోసం, ప్రజల బాగోగులు కోసం, విద్యా, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కొత్త పరిశ్రమలను రప్పించేందుకు చేస్తున్న కృషి చూస్తున్నారన్నారు. ఐదేళ్ల విధ్వంసకర పాలనలో గొడ్డలి పార్టీ నేత ముఖ్యమంత్రిగా ఒక్కరోజైనా ప్రజల మధ్యకు వచ్చాడా అని ప్రశ్నిస్తున్నామన్నారు. మీరు ప్రజల్లోకి ఎలా వస్తారనిప్రశ్నించారు. గొడ్డలి పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లరు ప్రజా సమస్యలు మాట్లాడరు నియోజకవర్గాల్లో ప్రజలను మాత్రం రెచ్చగొడతారు. అభివృద్ధికి సహకరించరు, జరుగుతున్న అభివృద్ధికి అండగా నిలబడకుండా ఇలాంటి విద్వేషపూరితమైన మాటలు మాట్లాడడం ప్రజలు చూస్తూ ఊరుకోరు. పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులని మాట్లాడుతున్నారు నిజంగా కూటమి ప్రభుత్వంలో పోలీసులతో అక్రమ కేసులు పెట్టిస్తే మీరు దర్శి నియోజకవర్గంలో ఆందోళనలు ఎలా చేస్తారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం రాజ్యాంగాన్ని కాపాడడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మాది అంబేద్కర్ రాజ్యాంగం మీది రాజారెడ్డి రాజ్యాంగం. మీరు దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా జన రంజక ప్రభుత్వాన్ని గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రెండేళ్ల కూటమిపాలనలో దర్శిలో అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నాం. జరుగుతున్న అభివృద్ధిని చూసి అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలలో భాగంగా ఫేక్ పార్టీలు ఫేక్ ప్రచారాలు చేస్తున్నాయన్నారు.

# మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు పెద్దపీట

## మాజీమంత్రి పల్లె, ఎస్పీ సతీష్‌బాబు




ఓడి చెరువు (చైతన్యరథం): మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చేపట్టిన “ఆపరేషన్ దండయాన్” కార్యక్రమంలో భాగంగా శనివారం ఓడి చెరువు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ బాబు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ బాబు మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంతో పాటు నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణగా “ఆపరేషన్ దండయాన్” కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి కేసులోనూ 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసిందని తెలిపారు. మహిళలపై అత్యాచారాలు, పోక్సో, వేధింపుల కేసుల్లో ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానం పాటిస్తోందని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కేసుల విచారణను వేగవంతం చేసి తీవ్రమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేయడం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, జియో ట్యాగింగ్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. బాధితులకు న్యాయ సహాయం అందించడంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రత్యేక కౌన్సెలింగ్ సేవలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల భద్రత ప్రతి కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలకు విద్యా ,వైద్యం,ఆర్థికాభివృద్ధికి, మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. మహిళల భద్రత కోసం కూటమి ప్రభుత్వంలో ఒక మహిళకే హోం శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లోనూ ప్రభుత్వ పదవుల్లో నే కాకుండా మహిళలకు సముచిత గౌరవం కల్పించాలని ఉద్దేశంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు సంక్షేమ పథకాలను మహిళల పేరుతోనే అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆస్తిలో మహిళలకు వాటా కల్పించింది కూడా టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కూడా మహిళా బిల్లుకు కూటమి ప్రభుత్వం తగిన మద్దతు ఇస్తోందని తెలిపారు. ఇంట్లో మహిళ బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందని అలాగే మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే ఆ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నల్లమాడ సీఐ శ్రీనివాస్, ఓడి చెరువు ఎస్ఐ మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## మహిళా సాధికారత దిశగా...

# అన్న ఎన్టీఆర్ బాటలోనే మనుమడు లోకేష్

### ఆక్లాండ్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి, నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఎమ్మెల్యే బండారు శ్రావణి హాజరు



**ఆక్లాండ్ (న్యూజిలాండ్):** నాడు ఆస్తిలో ఆడబిడ్డలకు సమాన హక్కు ఇచ్చి అన్న ఎన్టీఆర్ మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టారు... నేడు యువ నేత నారా లోకేష్ చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు ప్రకటించి మహిళా లోకానికి తోబుట్టువుగా నిలిచాడని ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ అన్నారు. తెలుగు జాతికి గర్వకారణం, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహా నేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి, ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని ఆక్లాండ్ నగరంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ న్యూజిలాండ్ అధ్యక్షుడు ఆదిశేషయ్య నల్లపనేని నాయకత్వంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ మాట్లాడుతూ... 'ప్రపంచంలోని వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు తెలుగుదేశం పార్టీ న్యూజిలాండ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఎన్టీఆర్ సిద్ధాంతాలు, ప్రజాసేవా భావం యువతకు ఆదర్శంగా నిలుస్తాయి' అన్నారు. మరో ముఖ్య అతిథి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ... 'తెలుగు ప్రజల గౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఎన్టీఆర్. ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకం, ప్రవాస భారతీయులు తమ మూలాలు, సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించడం అభినందనీయం' అన్నారు.

ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. న్యూజిలాండ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రవాసాంధ్ర కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలను, తెలుగు జాతి గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తృతంగా చాటిచెప్పేందుకు తెలుగుదేశం పార్టీ న్యూజిలాండ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

కార్యక్రమంలో న్యూజిలాండ్ టీడీపీ నేతలు అడిశేషయ్య నల్లపనేని, కళ్యాణ్‌రామ్ వల్లభనేని, ప్రవీణ దరువూరి, మైథిలి కంచర్ల, శ్రీకాంత్ అన్నే, చౌదరి గడ్డిపాటి, మధు చెరుకూరి, దిలీప్ వంకాయలపాటి, అశోక్ అంబటి, రాకేష్ కోడూరి, శ్రీనివాస్ నాయుడు లంకెపల్లి, ప్రసాద్ ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్వీన్స్‌ల్యాండ్‌లో ఘనంగా మినీ మహానాడు వేడుకలు

**క్వీన్స్‌ల్యాండ్:** ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్‌లో మినీ మహానాడు-2026 వేడుకలు ఘనంగా జరిగాయి. విజయనగరం పార్లమెంట్ సభ్యుడు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కలిశెట్టి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహానాడు వేడుకలను ఘనంగా నిర్వహించడం టీడీపీ గొప్పతనానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ నేతృత్వాన ఏపీ అభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత, రైతులు, సామాన్య ప్రజల్లో లోకేష్‌పై పెరుగుతున్న ఆదరణ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు బలమైన సంకేతమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి పాల్గొన్నారు.







# కువైట్‌లో కూటమి ప్రభుత్వ విజయోత్సవ వేడుకలు

**కువైట్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో కువైట్‌లో టీడీపీ, జనసేన నాయకులు వేడుకలు నిర్వహించారు. ఫర్వానియాలోని ద్వైహి ప్యాలెస్ హోటల్లో జరిగిన సంబరాలకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. గల్ఫ్ ఎంపవర్‌మెంట్ కో-ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకరరావు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని, అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించారు. జనసేన గల్ఫ్ జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నమ్మకానికి మారుపేరని, మరో పదిహేను సంవత్సరాలు ఇదే ఐక్యతతో కొనసాగాలని ఆకాక్షించారు. 'పద్మభూషణ్' నందమూరి బాలకృష్ణ 66వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుదరవల్లి సుధాకరరావు, మద్దిన ఈశ్వర్‌నాయుడు, మాలేపాటి సురేష్‌బాబు, రషీదా బేగం, ఈడుపుగంటి దుర్గాప్రసాద్, వీసీ సుబ్బారెడ్డి, గజులపల్లి సుబ్బారెడ్డి, కొల్లి ఆంజనేయులు, పోలారపు బాబునాయుడు, కట్టా రామచంద్రనాయుడు, ఆర్.వెంకట సుబ్బయ్య, లాస్యరాజు, రాపాక రాజేష్, ఆషిష్, శివరాజు, జనసేన నాయకులు కంచన శ్రీకాంత్, రామచంద్రనాయక్, అంజనకుమార్ పగడాల, ఆకుల రాజేష్, బిరడ సూర్యనారాయణ, ఇమ్మిడిశెట్టి సూర్యనారాయణ, ఓబులేస్, ఆలీ షేక్, గిడుగు రాంబాబు, గిడిగు యేసుబాబు, దండు వేణు, గంగారపు చంద్రశేఖర్, కొమ్మినేని బాలాజీ, ముండ్లపాటి మురళి, విను రాయల్, కొట్టిడి శివ, కోలా శ్రీకాంత్, ఉగ్గు పెంచలయ్య, అప్పిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.








# ఫ్రాన్స్, స్లోవేకియాల్లో మోదీ పర్యటన




### జీ7 శిఖరాగ్ర సమావేశానికి హాజరు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఫ్రాన్స్, స్లోవేకియాల వారం రోజుల పర్యటనకు శనివారం బయలుదేరారు. అక్కడ ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. భారతదేశ వ్యూహాత్మక దార్శనికతలో ఫ్రాన్స్‌ను ఓ కీలక భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించినప్పటి నుంచి సాధించిన పురోగతిని సమీక్షించడంపై.. తాను ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నట్టు తెలిపారు. ఈ భేటీలో ఇరు దేశాధినేతలు పలు ప్రధాన ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా ధీరజ్ సేథ్

### భారత ప్రభుత్వం కీలక నిర్ణయం



ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను తదుపరి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా నియమిస్తూ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ ఏడాది జూన్ 30న పదవీ విరమణ చేయబోతున్నారు. ధీరజ్ సేథ్ జూన్ 30 మధ్యాహ్నం నుంచి ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయన పదవీకాలం 2028 ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి అయిన ధీరజ్ సేథ్ 1986లో భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో వివిధ హోదాల్లో పని చేశారు. ధీరజ్ సేథ్ దక్షిణ కమాండ్, దక్షిణ పశ్చిమ కమాండ్‌లకు సారథ్యం వహించడంతో పాటు, ఆర్మీ ప్రధాన కార్యాలయంలోనూ కీలక పదవులు చేపట్టారు. సైన్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు పరమ్ విశిష్ట సేవా మెడల్, ఉత్తమ్ యుద్ధ సేవా మెడల్, అతి విశిష్ట సేవా మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.

# టీఎంసీపీపీలో కొనసాగుతున్న సంక్షోభం

### దీదీకి తాజాగా షాకిచ్చిన ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్





తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. అనంతరం మరో అసమ్మతి ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. 19 మంది ఎంపీలతో కలిసి తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సోమవారం కలుసుకోనున్నట్టు రెబల్స్ గ్రూప్ ప్రకటించిన నేపథ్యంలో సుదీప్ బందోపాధ్యాయ్ ఆ గ్రూపులో కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**19 మంది ఎంపీలతో సంతకాలు**

జూన్ 8 నుంచి టీఎంసీ అసమ్మతి ఎంపీల సంతకాల సేకరణ చేపట్టామని, 19 ఎంపీలు సంతకాలు చేశారని రెబల్ ఎంపీ చంద్ర బర్మ బసునియా వెల్లడించారు. ఇప్పటికే ఒకసారి స్పీకర్‌ను కలిసిన తాము ఈనెల 15న మరోసారి కలిసి తమ గ్రూపునే నిజమైన టీఎంసీగా గుర్తించాలని కోరనున్నట్టు చెప్పారు. ఓంబిర్లాను కలవడానికి ముందు టీఎంసీ రెబల్స్ న్యూఢిల్లీలో సమావేశం అవుతారని, అందులో పాల్గొనేందుకు 20 మంది ఎంపీలు న్యూఢిల్లీ చేరుకుంటారని అసమ్మతి వర్గ నేత ఒకరు చెప్పారు.

**చట్టబద్ధత లేదు: టీఎంసీ**

కాగా, తిరుగుబాటు వర్గం వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వారి వాదనకు ఎలాంటి చట్టబద్ధత లేదని పార్టీ ఎంపీ మహువా మొయిత్ర తెలిపారు. పార్టీలో చీలిక ప్రొవిజన్‌ను రాజ్యాంగంలోని 91వ సవరణ తొలగించినట్టు చెప్పారు. 19 మంది 'ద్రోహులు' పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేయాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మహువా మొయిత్ర పేర్కొన్నారు. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ఫిరాయింపులకు బీజేపీ వ్యూహరచన చేసిందని, పార్టీని చీల్చాలనే ప్రయత్నం ఏమాత్రం సఫలం కాదని టీఎంసీ మరో ఎంపీ కీర్తి ఆజాద్ అన్నారు.

### అస్సాంలో కూలిన ఏఎన్-32 విమానం: పైలట్ సహా ఐదుగురు మృతి

అస్సాంలోని జోర్హాట్ రౌరియా విమానాశ్రయంలో భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 విమానం కూలిపోయింది. ఈ ఘటనలో పైలట్ సహా ఐదుగురు మృతిచెందినట్టు అధికారులు వెల్లడించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఎగువ అస్సాంలోని వ్యూహాత్మకంగా ముఖ్యమైన వైమానిక స్థావరం సమీపంలో ఈ ప్రమాదంలో జరిగినట్లు అధికారులు భావించారు. విమానాన్ని ల్యాండ్ చేసేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం అనంతరం విమానంలో మంటలు చెలరేగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటనాస్థలం నుంచి దట్టమైన పొగలు ఎగసిపడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమాచారం అందుకున్న రక్షణ సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.

### కాంగ్రెస్ కూటమిలో తొలగని విభేదాలు

నాలుగు రాష్ట్రాల ఎన్నికల అనంతరం ఇటీవల 'ఇండియా' కూటమి సమావేశమై ఐక్యతారాగం ఆలపించినప్పటికీ కూటమిలో అభిప్రాయ భేదాలు ఇంకా తొలగినట్టు కనిపించడం లేదు. కేరళలో లెఫ్ట్ పార్టీ పట్ల అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ అధినాయకత్వాన్ని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబి శనివారం బాహాటంగా ప్రశ్నించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) బీజేపీతో రహస్య అవగాహన కుదుర్చుకుందంటూ రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే సహా పలువురు కాంగ్రెస్ నేతలు పదేపదే ఆరోపణలు చేశారని అన్నారు. కేరళలో రాజకీయ విభేదాలున్న కారణంగానే పినరయి విజయన్‌ను తాను హగ్ చేసుకోలేదంటూ రాహుల్ గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఎంఏ బేబీ తప్పుపట్టారు. రాజకీయ ప్రత్యర్థులైనప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పార్లమెంటులో హగ్ చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. మోదీని ఆలింగనం చేసుకోవడంలో రాహుల్‌కు ఎలాంటి ఇబ్బందీ లేనప్పుడు పినరయి విజయన్‌ను దూరం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. పినరయి విజయన్‌ను అరెస్టు చేయాలంటూ కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయడంపై కూడా సీపీఎం నేత అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలని చెబుతున్న నేతలు ఒకే విపక్ష కూటమికి చెందినవారైనప్పటికీ ఒకరిపై మరొకరు ఇలాంటి ఆరోపణలకు దిగడం సరికాదని అన్నారు. నిజంగా విపక్షాల ఐక్యతను కోరుకుంటే ఇండియా కూటమిలోని పార్టీలన్నీ దాన్ని ఆచరణలో కూడా చూపించాలని హితవు పలికారు. ఇండియా కూటమి నేతలు జూన్ 8న న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. అంతా ఐక్యంగా ఉండాలని సమావేశంలో తీర్మానించారు. అయితే సీపీఎం నేత బేబీ తాజా వ్యాఖ్యలు కూటమిలో ఉద్రిక్తతలు, అసమ్మతులు ఇంకా తొలగలేదనే అభిప్రాయాలకు తావిస్తోందని అంటున్నారు.

# అభిషేక్ నివాసంలో పోలీసుల అర్ధరాత్రి తనిఖీలు



తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీనివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి. సోదాల అనంతరం పోలీస్ టీమ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఆశచూపి కొందరి నుంచి సుమిత్ రాయ్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ఈ సోదాలు జరిపినట్టు చెబుతున్నారు. పోలీసుల తనిఖీలపై అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. పోలీసులు వచ్చినప్పుడు తన ఇంటికి తాళం వేసి ఉందని, తాళాలు పగులగొట్టి మరీ సోదాలు జరిపారని చెప్పారు. 'నా ఇల్లు మొత్తం గాలించారు. ఆయనను (సుమిత్ రాయ్) నేను దాచిపెట్టానో లేదో దర్యాప్తు ఏజెన్సీని అడగండి' అని మీడియాతో అన్నారు.

**టికెట్లు ఆశ చూపి వసూళ్లకు పాల్పడ్డాడని ఆరోపణలు**

దీనికి ముందు శుక్రవారం అభిషేక్ బెనర్జీకి సీబీడీ నోటీసులు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసిన ఆరోపణలపై జూన్ 16న తమ ముందు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది. నేరుగా నోటీసులు అందజేసేందుకు అభిషేక్ నివాసానికి సీబీడీ టీమ్ వెళ్లింది. అయితే ఆ సమయంలో ఆయన అక్కడ లేకపోవడంతో సుమారు రెండు గంటల వేచి చూసిన అధికారులు కార్యాలయంలోని ఉద్యోగులకు నోటీసు అందజేసి వెళ్లిపోయారు. అభిషేక్ వ్యాఖ్యలపై బాగుయాటి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కావడంతో సైబర్ క్రైమ్ పోలీసులు తొలుత విచారణ జరిపారు. అనంతరం కేసును సీబీడీకి అప్పగించారు.

**మదన్ మిత్రా నివాసాలపై దాడులు**

కాగా, టీఎంసీ ఎమ్మెల్యే మదన్ మిత్రాకు చెందిన పలు నివాసాలపై ఈడీ అధికారులు శనివారంనాడు దాడులు జరిపారు. భవానీపూర్‌లోని ఆయన నివాసంతో పాటు ఎనిమిది ప్రాంతాల్లో ఈడీ దాడులు జరిపినట్టు తెలుస్తోంది. మున్సిపల్ రిక్రూట్‌మెంట్ స్కామ్‌కు సంబంధించి ఈడీ ఈ దాడులు జరిపినట్టు చెబుతున్నారు.

# రూ.500 కోట్లతో 'కేజ్ ఫైట్'

## ట్రంప్ పుట్టినరోజుకు అట్టహాసంగా ఏర్పాట్లు





అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 80వ పుట్టిన రోజును ఘనంగా చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం అధ్యక్ష భవనంలో యూఎఫ్‌సీ 'కేజ్ ఫైట్' నిర్వహించనున్నారు. వైట్ హౌస్ చరిత్రలోనే తొలిసారిగా ఇటువంటి కార్యక్రమం కోసం భారీ వేదికను ఏర్పాటుచేయడం విశేషం. ఆదివారం(జులై 14న) రాత్రి నిర్వహించే ఈవెంట్‌కు 60 మిలియన్ డాలర్లు(సుమారు రూ.500కోట్లు) ఖర్చు చేయనున్నట్లు అంచనా. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాన్ని (జులై 4) పురస్కరించుకొని ఈకార్యక్రమానికి యూఎఫ్‌సీ ఫ్రీడమ్ 250అని పేరు పెట్టారు.

### ట్రంప్ కోరిక మేరకు..

యూఎఫ్‌సీ.. అంటే అల్టిమేట్ ఫైటింగ్ చాంపియన్‌షిప్. అధ్యక్షుడు ట్రంప్ నకు ఈ పోటీలంటే ఎంతో ఇష్టం. యూఎఫ్‌సీ సీఈవో డానా వైట్ కూడా ట్రంప్ నకు సన్నిహితుడు. గతంలో చాలా ఈవెంట్లకు వెళ్లిన ట్రంప్.. ప్రత్యక్షంగా వీక్షించారు. వీరి స్నేహానికి ప్రతీకగానే వైట్‌హౌస్ లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏడాది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం రాత్రి జరిగే ఫ్రీడమ్ 250లో పలు దేశాలకు చెందిన ప్రముఖ ఫైటర్లు తలపడనున్నారు.

### 'ది క్లా' పేరుతో భారీ వేదిక

యూఎఫ్‌సీ ఫ్రీడమ్ 250 ఈవెంట్ కోసం వైట్ హౌస్ సౌత్ లాన్ ముస్తాబైంది. 'ది క్లా' పేరుతో భారీ వేదికను రూపొందించారు. 92 అడుగుల ఎత్తు, 154 అడుగుల వెడల్పు, 600 టన్నుల భారీ స్థాయిలో తాత్కాలిక పైకప్పును నిర్మించారు.

వేదిక మధ్యలో యూఎఫ్‌సీ ఆక్టాగాన్ (కేజ్) తోపాటు మూడు నుంచి నాలుగు వేల మంది అతిథులు కూర్చొని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. వేలాది మంది సామాన్యులు చూసేందుకు వైట్ హౌస్ బయట కూడా భారీ స్క్రీన్లను పెట్టారు. అయితే, ఈ తాత్కాలిక నిర్మాణం ఈఫిల్ టవర్ మాదిరిగా శాశ్వతంగా ఉండిపోయే అవకాశం ఉందని ట్రంప్ చెప్పడం విశేషం.

### విమర్శలు.. కోర్టులో సవాళ్లు...

ట్రంప్ పుట్టినరోజు సందర్భంగా వైట్ హౌస్‌లో యూఎఫ్‌సీ పోటీలు నిర్వహించడం స్థానికంగా తీవ్ర విమర్శలకు కారణమైంది. ప్రభుత్వ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రైవేటు క్రీడా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

అయితే, ఇందులో జోక్యం చేసుకోవడానికి స్థానిక డిస్ట్రిక్ట్ కోర్టు నిరాకరించింది. మరోవైపు, వైట్ హౌస్ ఈ కార్యక్రమాన్ని సమర్థించుకుంది. దీని నిర్వహణ ఖర్చును యూఎఫ్‌సీనే భరిస్తోందని స్పష్టం చేసింది.

# ఒమన్ తీరంలో విషాదం

## వైద్యం అందక భారత నావికుడు మృతి

సకాలంలో వైద్యం అందకపోవడంతో ఒమన్ తీరంలో భారత నావికుడు మృతిచెందినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్‌యూఐ) వెల్లడించింది. ఒమన్ తీరంలో ఉన్న 'ఎంటీ సెలెస్టియల్' నౌక సెకండ్ ఆఫీసర్ నిశాంత్ (35) ఇటీవల అనారోగ్యానికి గురైనట్లు తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులు ఉండటంతో ఒమన్ లోని పోర్ట్ దుక్మ్ వైపై కమ్యూనికేషన్లను నిలిపివేసిందని



పేర్కొంది. దీంతో అత్యవసర వైద్య సాయం కోసం విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించలేదని తెలిపింది. ఫలితంగా వైద్యం అందక గురువారం నిశాంత్ మరణించినట్లు వెల్లడించింది. మృతుడు తమిళనాడుకు చెందిన వారు. మృతదేహాన్ని కూడా సరైన సంరక్షణ లేకుండా నౌకలోనే వదిలివేయడంతో... కుళ్లిపోయే స్థితిలో ఉందని ఎఫ్ఎస్‌యూఐ ఆందోళన వ్యక్తం చేసింది. 'నావికులు నెలల తరబడి సముద్రంలో ప్రయాణం చేస్తూ.. ప్రపంచ వాణిజ్యాన్ని ముందుకు. నడిపిస్తున్నారు. కానీ వారి గురించి ఎవరూ పట్టించుకోవట్లేదు. చివరికి వారి మృతదేహాలను భద్రపరచడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇతర దేశాల సముద్ర జలాల్లో మరణించిన నావికుల మృతదేహాలను గౌరవంగా స్వదేశానికి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాం' అని ఎఫ్ఎస్‌యూఐ ఆవేదన వ్యక్తం చేసింది.

కాగా సాయం కోసం తాము చేసిన అభ్యర్థనలను నౌక యజమానులైన రొమానా షిప్ మేనేజ్మెంట్ కో లిమిటెడ్, వారి స్థానిక ఏజెంట్ పట్టించుకోవడం లేదని నౌక కెప్టెన్ ఆరోపించారు. అధికారులకు సమాచారం ఇచ్చినా.. పోర్ట్ కంట్రోల్‌ను పలుమార్లు సంప్రదించినా ఎటువంటి సాయం అందలేదన్నారు.

# 'హర్ముజ్'లో రుసుము చెల్లించాల్సిందే..



హర్ముజ్ జలసంధి ఫ్రీ జోన్ ఎంత మాత్రం కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేశారు. పశ్చిమాసియా యుద్ధంపై శాంతి చర్చల వేళ అరాగ్చీ ఈ కీలక ప్రకటన చేశారు. హర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలకు ఇకపై ఉచితంగా ప్రయాణం ఉండదని స్పష్టం చేశారు. ఈ మేరకై ఇరాన్, ఒమన్ మధ్య కీలక ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ అంశమై ఇరు దేశాలు త్వరలోనే ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రకటించారు.

పశ్చిమాసియా యుద్ధంలో ప్రధానంగా చర్చంతా హర్ముజ్‌పైనే జరుగుతుండటం తెలిసిందే. యుద్ధం ప్రారంభంలోనే హర్ముజ్‌ని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ చమురురవాణాకు ఆటంకంతలెత్తింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఈ జలసంధిని తెరవాలని అమెరికా ఎన్నిసార్లు కోరినా ఇరాన్ ససేమిరా అంది. తాజాగా శాంతి చర్చల ప్రస్థావన నేపథ్యంలో అబ్బాస్ అరాగ్చీ మాట్లాడుతూ జలసంధి నిర్వహణ మునుపటిలా ఉండబోదని తేల్చిచెప్పారు. ఇందులో అంతర్జాతీయ జలమార్గం ఏది లేదు. ఇది పూర్తిగా ఇరాన్, ఒమన్ సౌర్వభౌమాధికారం కిందకి వస్తుంది. ఈ జలసంధి గుండా పయణించే నౌకలకు అందించే సేవలు ఇకపై ఉచితంగా ఉండవు. ఇందులో నుంచి ప్రయాణించే నౌకలు ఖచ్చితంగా రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విషయమై ఒమన్‌తో చర్చలు పూర్తయ్యాయి. హర్ముజ్ జలసంధి భద్రత, నియంత్రణపై ఇరు దేశాలు త్వరలో సంయుక్త కార్యాచరణ ప్రకటిస్తాయన్నారు. కాగా ఇదివరకు హర్ముజ్ గుండా ప్రయాణించే నౌకలకు ఎటువంటి రుసుము ఉండేది కాదు.




### అమెరికా దాడుల్లో


# 'రక్తపిపాసి' నేత హతం

దక్షిణ అమెరికా దేశం వెనెజువెలాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌పై దృష్టిపెట్టిన అగ్రరాజ్యం అమెరికా తాజాగా కీలక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో డ్రగ్స్ ముఠా ట్రెన్ డి ఆరాగ్వా గ్యాంగ్‌కు చెందిన నాయకుడు హెక్టర్ రస్తెన్‌ఫోర్డ్ గురెరో ఫ్లోర్స్ హతమయ్యాడు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా వెల్లడించారు. "ట్రెన్ డి ఆరాగ్వా ఉగ్రవాదులకు వెనెజువెలాలోనే కాదు.. ఈ భూమ్మీద ఎక్కడా సురక్షిత స్థావరం అనేదే ఉండదు. హంతకులు, డ్రగ్ లార్డ్స్ ఎక్కడున్నా వేటాడుతాం. వారిని నరకానికి పంపిస్తాం" అని ట్రంప్ వెల్లడించారు. ఈ వారం ఆరంభంలో అమెరికా ఈఆపరేషన్‌ను చేపట్టింది. అత్యంత పక్కాసమాచారంతో ట్రెన్ డి ఆరాగ్వా ముఠాకు చెందిన ఓ స్థావరంపై బాంబుల వర్షం కురిపించింది. ఈ ఘటనలో గురెరో అక్కడికక్కడే మృతిచెందినట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వీడియోను వైట్ హౌస్ షేర్ చేసింది.

ఈ ముఠాను అమెరికా గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. గురెరో తలపై 5 మిలియన్ డాలర్ల రివార్డ్ కూడా ఉంది. అమెరికాలో డ్రగ్స్ అక్రమ రవాణాతో పాటు హింసాత్మక ఘటనల వెనుక ఈ ముఠా హస్తం ఉందని అగ్రరాజ్యం ఆరోపిస్తోంది. ట్రెన్ డి ఆరాగ్వా ముఠా దశాబ్దం క్రితం ఆరాగ్వా నగరంలోని ఓ జైల్లో ఏర్పాటైంది. వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో నియంత్రణలో ఈ గ్యాంగ్ పనిచేస్తోందనే ఆరోపణలున్నాయి. ఇటీవలి కాలంలో ఈ ముఠా ఆగడాలు మితిమీరిపోయాయి. జైళ్లనే స్థావరాలుగా మార్చుకొని.. అక్కడి నుంచే దోపిడీలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి నేరాలకు పాల్పడుతున్నట్లు అమెరికా వెల్లడించింది. ఈ ముఠాను స్థానికంగా 'రక్తపిపాసి'గా పిలుస్తారు.

# యూట్యూబ్‌లో 50 కోట్ల సబ్‌స్క్రైబర్లు!

## మిస్టర్ బీస్ట్ సరికొత్త రికార్డ్



ప్రపంచంలోనే నం.1 యూట్యూబర్‌గా పేరొందిన మిస్టర్ బీస్ట్ సరికొత్త రికార్డ్ సృష్టించాడు. యూట్యూబ్‌లో 50 కోట్ల సబ్‌స్క్రైబర్లు దాటిన తొలి క్రియేటర్‌గా నిలిచాడు. ఈనెల 12న మిస్టర్ బీస్ట్ తన అధికారిక యూట్యూబ్ ఛానల్ లైవ్‌లో ఉన్న సమయంలో 50కోట్ల సబ్ర్స్క్రైబర్ల మార్క్‌ను చేరుకున్నాడు. యూట్యూబ్ చరిత్రలో ఇది మరో మైలురాయి. మిస్టర్ బీస్ట్ ఫిబ్రవరి 2012లో తన యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించాడు. అప్పుడు అతడి వయసు 13ఏళ్లు. 2017లో అతడు అంకెలను లక్ష వరకు లెక్క పెడుతూ చేసిన వీడియోకు విస్తృత ప్రజాదరణ లభించింది.

మిస్టర్ బీస్ట్ అసలు పేరు జేమ్స్ డోనాల్డ్‌సన్. అతడు తన 'బీస్ట్ ఫిలాంత్రపీ' ఛానల్ పైన వచ్చే మొత్తం ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకే వెచ్చిస్తుంటాడు. చెట్లను నాటడం, సముద్రాల శుభ్రత, పేదలకు ఇళ్లు, ఆహారం అందించే ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపడుతుంటాడు. బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలకు విముక్తి కలిగించడంతో పాటు... 'లైట్ ఏఐ' అనే ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టి స్మార్ట్‌ఫోన్, ఏఐ పరిజ్ఞానంతో వైద్య పరీక్షలు చేయిస్తూ అవసరం అయిన వారికి చికిత్సలూ చేయిస్తున్నాడు. 'ఘనా మేక్ ఎ డిఫరెన్స్' అనే స్థానిక స్వచ్ఛందసంస్థతో కలిసి గుండెజబ్బులున్న పిల్లలకు శస్త్రచికిత్సలు చేసేందుకు వీలుగా అత్యాధునిక సదుపాయాలతో సర్జికల్ సెంటర్‌ను కూడా ప్రారంభించాడు. కెన్యా, జింబాబ్వే, ఉగాండా ప్రాంతాల్లోని పిల్లలకు మంచి నీరు అందించడం కోసం వందబావులు తవ్వించాడు. వీటన్నింటి వీడియోలను ఆయన యూట్యూబ్‌లో పంచుకుంటాడు. దీంతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది మిస్టర్ బీస్ట్‌ను అభిమానిస్తారు.

# కెనడా లక్కీలేడీ..వారంలో రెండు జాక్‌పాట్లు

సాధారణంగా అదృష్టం ఒకసారి వరించడమే గొప్ప విషయం. అలాంటిది కెనడాకు చెందిన ఓ మహిళకు రెండుసార్లు అదృష్టం వచ్చి పడింది. వారం వ్యవధిలోనే ఆమె రెండు లాటరీలు గెలుచుకొని.. కోట్ల రూపాయలు సొంతం చేసుకున్నారు. ఒంటారియోలోని మిస్సిసాగకు చెందిన ట్రాంగ్ ఫామ్ తన నలుగురు సహోద్యోగులతో కలిసి గతేడాది ఒక లాటరీని కొనుగోలు చేశారు. దానికి 60 మిలియన్ల కెనెడియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.407 కోట్లకు పైగా) జాక్‌పాట్ తగిలింది. దాన్ని ఆ ఐదుగురూ సమానంగా పంచుకున్నారు. ఒక వారం వ్యవధిలోనే ఆమె స్క్రాచ్ కార్డ్ అనే మరో లాటరీని కొనుగోలు చేశారు. ఆశ్చర్యకరంగా.. దానికి కూడా జాక్‌పాట్ తగిలింది. ఈ లాటరీతో 2,50,000 కెనడియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.1.60 కోట్లకు పైగా) వచ్చాయి. అయితే, ఈ లాటరీని ఆమె ఎవరితోనైనా కలిసి కొనుగోలు చేశారా లేక ఒంటరిగా కొన్నారా అనే విషయం తెలియరాలేదు. సాధారణంగా జీవితంలో ఒకసారి లాటరీ తగలడమే చాలా అరుదు. అలాంటిది ట్రాంగ్ వారం వ్యవధిలోనే రెండుసార్లు భారీ మొత్తంలో లాటరీని దక్కించుకోవడం కెనడా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అనేక మంది లాటరీ నిపుణులు కూడా ఇది అసాధ్యమంటూ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. సోషల్ మీడియాలోను 'లక్కీ లేడీ' అంటూ నెటిజన్లు పోస్టులు పెట్టారు.



# గిల్ జిగేల్.. భారత్ సూపర్ విక్టరీ

**- అఫ్గాన్‌తో తొలి వన్‌డే**




అఫ్గానిస్థాన్‌తో మూడువన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. ధర్మశాల వేదికగా శనివారం జరిగిన తొలి వన్డేలో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా ఆటను 25 ఓవర్లకు కుదించగా.. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ 24.5 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌటైంది. ఈ లక్ష్యాన్ని టీమిండియా 22.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (84 నాటౌట్: 66 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. ఇషాన్ కిషన్ (34). కేఎల్ రాహుల్ (39 నాటౌట్: 19 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు), రోహిత్ శర్మ (16) పరుగులు చేశారు. రెండో వన్డే బుధవారం (జూన్ 17) లక్నోలో జరగనుంది.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అఫ్గాన్.. 24.5 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌటైంది. భారత్‌కు 195 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఒక దశలో 26 పరుగులకే అఫ్గాన్ మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్(102; 51 బంతుల్లో 8 ఫోర్లు, 8 సిక్స్‌లు) సూపర్ సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. గుర్బాజ్ మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ రాణించలేదు. హష్మతుల్లా షాహిది(27), అజ్మతుల్లా ఒమర్జాయ్(26) మినహా మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే ఔటయ్యారు. భారత బౌలర్ల ధాటికి వరుసగా పెవిలియన్ బాట పట్టారు. అరంగేట్రంలోనే హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్ చెరో 3 వికెట్లతో మెరిసారు. అర్ష్‌దీప్ సింగ్ 2, నితీశ్ కుమార్ రెడ్డి 2 వికెట్లు తీశారు.

# దక్షిణాఫ్రికాపై ఆసీస్ ఘన విజయం

- ◆ జార్జియా వేర్‌హామ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన
- ◆ మహిళల టీ 20 వరల్డ్ కప్




ఇంగ్లండ్‌లో జరుగుతున్న టీ 20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. శనివారం ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా దక్షిణా ఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 65 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. అనంతరం 173 పరుగుల లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా 16.4 ఓవర్లలో 107 పరుగులకు ఆలవుట్ అయింది. ఆల్‌రవుండ్ ప్రతిహ కనబర్చిన ఆస్ట్రేలియా ప్లేయర్ జార్జియా వేర్‌హామ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. బ్యాటింగ్‌లో 22 బంతుల్లో 32 పరుగులు చేసిన వేర్‌హామ్ బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసి ఆస్ట్రేలియా విజయంలో కీలక పాత్ర పోషించింది.

## మహిళల టీ 20 వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ బోణీ

**- శ్రీలంకపై 87 పరుగులతో ఘన విజయం**

**- వ్యాట్ హాట్జ్ మెరుపు సెంచరీ**




మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 శుక్రవారం ఘనంగా ప్రారంభం కాగా ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 87 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 219 పరుగుల భారీ స్కోర్ చేసింది.

ఇంగ్లండ్ బ్యాటర్లలో వ్యాట్ హాట్జ్ (62 బంతుల్లో 105 పరుగులు) మెరుపుసెంచరీతో విధ్వంసంసృష్టించింది. ఆమెకు తోడు అమీ జోన్స్(53), నాట్ సీవర్(46లి) అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో ఇంగ్లండ్ 219పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం 220పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 132 పరుగులకు కుప్పకూలింది. ఆ జట్టులో నీలక్షిక సిల్వా (39) టాప్ స్కోరర్ నిలిచింది.

హర్షిత సమరవిక్రమ 29పరుగులు చేసింది.లంక జట్టులో ఇద్దరు డకౌట్ కాగా, మొత్తం ఐదుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఫ్రేయ కెంప్ 4 వికెట్లు తీసి శ్రీలంక పతనాన్ని శాసించింది. వ్యాట్ హాట్జ్ ప్లేయర్ 'ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకుంది. ఇంగ్లండ్ జూన్ 16న ఐర్లాండ్‌తో తలపడనుండగా.. అదే రోజు శ్రీలంక.. న్యూజిలాండ్‌తో ఆడనుంది.

### ఆస్ట్రేలియా ఓపెన్‌లో ముగిసిన సింధు పోరాటం



ఈ ఏడాది తొలి టైటిల్ వేటలో ఉన్న భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు మరో సారి నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీ సెమీ ఫైనల్లో టాప్ సీడ్ యమగుచి (జపాన్) చేతిలో సింధు ఓటమిపాలైంది. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ అయిన యమ గుచి చేతిలో 22-20, 21-12 తేడాతో భారత స్టార్ షట్లర్ సింధు పరాజయం చవిచూసి ఫైనల్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి గేమ్‌లో చాలాసేపు సింధు ఆధిక్యంలో నిలిచింది. కానీ, యమగుచి పట్టువదలకుండా పోరాడటంతో 20-20తో స్కోరు సమం అయింది. ఆ తర్వాత యమగుచి వరుసగా రెండు పాయింట్లు సాధించి గేమును సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో యమగుచి జోరు కొనసాగించి సునాయసంగా విజయం సాధించింది.

# నాలుగు గోల్స్‌తో మెరిసిన అమెరికా

**- ఫిఫా వరల్డ్ కప్‌లో పరాగ్వేపై ఘన విజయం**



ఆతిథ్య అమెరికా ఫిఫా వరల్డ్‌కప్‌లో శుభా రంభం చేసింది. పరాగ్వేపై ఆధిపత్యం ప్రదర్శిస్తూ సూపర్ విక్టరీ నమోదు చేసింది. ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలోనే ఒక మ్యాచ్‌లో నాలుగు గోల్స్ చేయడం అమెరికాకిదే తొలిసారి. గతంలో ఎన్న డూ అమెరికా ఈ ఫీట్‌ను సాధించలేదు. మొద ట్నుంచీ దూకుడుగానే ఆడినఅమెరికా..పరాగ్వేకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. మ్యాచ్ ముగిసే సరికి 4-1తేడాతో పరాగ్వేను అమెరికా చిత్తు చేసింది.

**మొదటి నుంచే..**

సొంత ప్రేక్షకుల మధ్య అమెరికా చెలరేగి పరాగ్వేపై ఎదురుదాడి చేసింది. ఆట ప్రారంభ మైన ఏడు నిమిషాలకే డామియన్ గోల్ సాధించి అమెరికాకు ఆధిక్యంఅందించాడు. ఇక ఫోలారిన్ వరుసగా రెండు గోల్స్ కొట్టడంతో అమెరికా ముం దు పరాగ్వే నిలవలేకపోయింది. దీంతో తొలి అర్ధభాగం సమయానికే 3-0 ఆధిక్యంలోకి అమెరికా వెళ్లిపోయింది. రెండో హాఫ్‌లో 73వ నిమిషం వద్ద పరాగ్వే ఆటగాడు మౌరిసియో గోల్ కొట్టాడు. దీంతో అమెరికా లీడ్ 3-1కి తగ్గింది. ఆట అదనపు సమయంలో అమెరికా (90.8 నిమిషాల వద్ద) ప్లేయర్ గివోన్ని రీనా అదిరిపోయే గోల్ కొట్టి.. పరాగ్వేకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 4-1 తేడాతో తన జట్టును గెలిపించాడు. పరాగ్వే (37 శాతం)తో పోలిస్తే బంతిపై నియంత్రణ అమెరికాకే (63 శాతం) ఎక్కువగా ఉంది.

**కెనడా - బోస్నియా మ్యాచ్ డ్రా**

అంతకుముందు అర్ధరాత్రి మరో ఆతిథ్య దేశం కెనడా తన తొలి మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. గ్రూప్ డీలో బోస్నియాతో జరిగిన పోరులో 1-1తో కెనడా సమంగా నిలిచింది. అయితే ఫిఫా ప్రపంచ కప్‌లో తొలిసారి కెనడా పాయింటు సాధించడం గమనార్హం. గత ఎడిషన్లలో ఆరు మ్యాచుల్లోనూ ఓడిపోయిన కెనడా.. ఈసారి డ్రా చేసుకుని పాయింటును సొంతం చేసుకుంది.

# అదంతా ఫ్రాంచైజీలే చూసుకోవాలి

**విదేశీ ఆటగాళ్ల విషయంలో బీసీసీఐ స్పష్టీకరణ**

ఐపీఎల్‌కు సంబంధించిన పలు కీలక అంశా లపై బీసీసీఐ సమీక్ష నిర్వహించింది. ఐపీఎల్ 2026లో విదేశీ ప్లేయర్ల విషయంలో ఫ్రాంచైజీల అసంతృప్తి వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. గాయా ల కారణంగా కొందరు, ఆయా జాతీయ జట్లకు ఆడుతుండటం వల్ల కొందరు స్టార్ ప్లేయర్లు ఈ సీజన్‌లో ఆలస్యంగా హాజరయ్యారు. మరొకొంద రు టోర్నీమొత్తానికే దూరమయ్యారు.ఈఅంశంలో ఫ్రాంచైజీల ఫిర్యాదులపై బీసీసీఐ స్పందించింది. విదేశీ ప్లేయర్లు, ఫ్రాంచైజీల విషయంలో బీసీసీఐ జోక్యం చేసుకోదని తేల్చి చెప్పింది. అలాగే వచ్చే వేలంకోసం పర్స్‌విలువను పెంచాలనే ఫ్రాంచైజీల విజ్ఞప్తిని కూడా బీసీసీఐ తిరస్కరించింది.

విదేశీ ప్లేయర్ల అందుబాటు విషయంలో ఇటీ వల ముగిసిన ఐపీఎల్ 2026 సమయంలో ఫ్రాం చైజీలు ఆందోళన వ్యక్తం చేశాయి. దీనిపై బీసీసీఐ చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపించాయి. ఈ అంశంలో జట్లకు, ఆటగాళ్లకు మధ్యవర్తిత్వం చేసే ఉద్దేశం తమకు లేదని బీసీసీఐ స్పష్టం చేసిం ది. 'ఆటగాళ్ల విషయంలో ఫ్రాంచైజీలే బాధ్యత వహించాలి. అందుబాటులో ఉండటంపై వారికే వదిలేస్తున్నాం.కొందరు తమజాతీయ జట్టు కోసం ఐపీఎల్‌లో ఆడకూడదని అనుకుంటారు.. మరి కొందరు ఐపీఎల్‌కే ప్రాధాన్యం ఇస్తారు. అది వాళ్ల ఇష్టం.కానీ మారూల్స్ మాత్రం స్పష్టంగా ఉన్నా యి. గాయం మినహా.. మరే ఇతర కారణంతో అయినా టోర్నీనివీడితే రెండేళ్లపాటు బ్యాన్ విధి స్తాం' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

**పర్స్ పెంపుపై..**

ప్రస్తుతం ఐపీఎల్ వేలంలోకి ప్రతి ఫ్రాంచైజీ రూ.125కోట్లుతో వెళ్తుంది. అయితే దీనిని మరింత పెంచాలనే డిమాండ్లు వస్తున్నాయి. ప్రపంచంలోని ఇతర ప్రముఖలీగ్‌లతో ఐపీఎల్‌ను పోల్చ డం ఆపేయాలని బీసీసీఐ స్పష్టంచేసింది. ఒకేసారి పెద్ద మొత్తం కాకుండా..నెమ్మదిగా పర్స్ విలువను పెంచుతూ వెళ్తామని తెలిపింది.

**2028 నుంచి 94 మ్యాచ్‌లు?**

ప్రస్తుతం 74మ్యాచ్‌లతో జరుగుతున్న ఐపీఎల్ ను 2028 నుంచి 94 మ్యాచ్‌లకు విస్తరించాలని బీసీసీఐ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందు కోసం టోర్నీని మార్చి తొలివారంలో ప్రారంభించి మే మధ్య వరకు నిర్వహించడం ఉత్తమమార్గమని భావిస్తోంది. 'ప్రస్తుత షెడ్యూల్‌లో 94 మ్యాచ్‌లు నిర్వహించడం కష్టమే. మే తర్వాత వర్షాకాలం ప్రారంభమవుతుంది. అందుకే మార్చి తొలి వారం నుంచి మే 15వరకు టోర్నీ నిర్వహిస్తే అనుకూ లంగా ఉంటుంది'అని బోర్డువర్గాలు పేర్కొన్నాయి.

చైతన్య రథం
సినిమా
ఆదివారం 14 జూన్ 2026 X

# తమన్ ఓజీ టూర్ కాన్సర్ట్ మరోసారి వాయిదా




ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్.తమన్ శనివారం నిర్వహించాల్సిన ఓజీ టూర్ – హైదరాబాద్ లైవ్ కాన్సర్ట్ మరోసారి వాయిదా పడింది. ఎస్. తమన్ 'ఓజీ టూర్ ఇండియా' పేరుతో పలు నగరాల్లో లైవ్ కన్సర్ట్స్‌ను ప్లాన్ చేశారు. అందులో భాగంగా హైదరాబాద్‌లో తొలుత ఈ నెల 6న ఈవెంట్ జరపాలనుకున్నారు. కానీ అప్పుడు వాతావరణం అనుకూలించక పోవడంతో దానిని 13వ తేదీకి వాయిదా వేశారు. కానీ శనివారం కూడా ప్రతికూల వాతావరణం కారణంగా మరోసారి వాయిదా వేశారు. నిర్వహాకులు ఈ విషయాన్ని తెలియచేస్తూ, భారీ వర్షాల కారణంగా ప్రేక్షకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

అన్నీ అనుకున్నట్టుగా జరిగితే ఇవాళ హైదరాబాద్‌లోని బౌల్డర్ హిల్స్ లో ఈ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగి ఉండేది. అయితే కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని నిర్వాహకులు చెప్పారు. తొలుత హైదరాబాద్‌లో ఈ ఈవెంట్ ను నిర్వహించి, ఆ తర్వాత జూలై 11న బెంగళూరులో, ఆగస్టు 15న చెన్నైలో, సెప్టెంబర్ 25న వైజాగ్‌లో ఈవెంట్లు నిర్వహించాలని అనుకున్నారు. తొలి ఈ వెంటే వాయిదా పడటంతో తరువాతి కార్యక్రమాలు కూడా వాయదా వేయాల్సి వచ్చింది. ప్రస్తుతం తమన్... బాలకృష్ణ, చిరంజీవి, వెంకటేశ్ వంటి సీనియర్ హీరోల సినిమాలతో పాటు అఖిల్, అనీశ్ చిత్రాలకు సంగీతం అందిస్తున్నారు.

# 18 నుంచి ఓటీటీలో 'దృశ్యం 3'



మళయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ కీలక పాత్రలో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో వచ్చిన తాజా క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్ 'దృశ్యం 3'. మలయాళంతో పాటు, తెలుగులోనూ విడుదలైన ఈ సినిమా మిశ్రమ స్పందనలకే పరిమితమైనా.. బాక్సాఫీసు వద్ద మాత్రం మంచి వసూళ్లు రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.200 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోనూ అలరించేందుకు సిద్ధమైంది. జూన్ 18 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని అమెజాన్.. శనివారం అధికారికంగా ప్రకటించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ప్రసారం కానుంది.

'దృశ్యం 2' ఎక్కడైతే ముగిసిందో.. అక్కడినుంచే ఈ మూడో భాగం కథ మొదలవుతుంది. వరుణ్ హత్య కేసును హైకోర్టు కొట్టేయడంతో జార్జ్ (మోహన్‌లాల్) కుటుంబానికి గొప్ప ఉపశమనం దొరుకుతుంది. వాళ్లంతా తమ చేదు గతాన్ని మర్చిపోయి ప్రశాంతంగా జీవించడం ప్రారంభిస్తారు.

ఆ తర్వాత కొన్నాళ్లకు జార్జ్ తమ కథనే 'దృశ్యం' పేరుతో సినిమాగా తీసి నిర్మాతగా భారీ విజయాన్ని అందుకుంటాడు. మరోవైపు, పెద్ద కూతురు అంజు (అన్సిబా హాసన్)కి పెళ్లి చేయాలనే ప్రయత్నాలు చేస్తుంటాడు. అయితే, కుదిరిన ప్రతి సంబంధం.. ఆఖరి నిమిషంలో ఆగిపోతుండటంతో జార్జ్ ఓ అనుమానం మొదలవుతుంది. దాని గురించి కాస్త లోతుగా ఆరా తీయగా.. కొందరు శత్రువులు తన కుమార్తెకి పెళ్లి కానివ్వకుండా చేయాలని.. ఆమెని జైలు పాల్టేయాలనే ఉద్దేశంతో పెద్ద కుట్రకి తెరలేపారని అర్థమవుతుంది. ఆ కుట్ర చేస్తున్నది ఎవరు? దీనికి, వరుణ్ కుటుంబానికి ఉన్న సంబంధం ఏంటి? జార్జిని దెబ్బకొట్టాలని చూస్తున్న పోలీసులు ఈ కుట్రను ఎలా వాడుకున్నారు? ఈసారి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి జార్జ్ ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.

# ఆకట్టుకుంటున్న 'ఓ సుకుమారి..' టీజర్




తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్ గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు. టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది.

టీజర్ విషయానికొస్తే.. దామిని(ఐశ్వర్య రాజేష్).. చిన్నతనం నుంచి దేవుడు ఒకటి తీసుకెళ్తే ఇంకా ఏదో గొప్పది ఇస్తాడు అని నమ్ముతూ పెరుగుతుంది. ఆమెకు మనుషులను ముట్టుకుంటే షాక్ కొట్టే ఒక సమస్య ఉంటుంది. ఇక అదే ఊళ్ళో యాది( తిరువీర్) పెద్ద రాజకీయ నాయకుడిగా ఎదగాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. ఇక దామినిని చూసిన యాది ప్రేమలో పడి ఇంట్లోవారిని ఒప్పించి పెళ్ళి చేసుకుంటాడు. దామిని తండ్రి.. తన కూతురుకు ఉన్న సమస్య గురించి చెప్తే పెళ్ళి చేసుకోడేమో అని ఆ విషయాన్నీ యాది దగ్గర దాచి పెళ్ళి చేస్తాడు. ఆ తరువాత దామిని సమస్య తెలుసుకున్న యాది ఏం చేశాడు.. ? అసలు దామినికి ఆ సమస్య ఎప్పటినుంచి ఉంది.. ? ఈ సమస్య వలన యాది– దామిని మధ్య జరిగిన పరిణామాలు ఏంటి..? అనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

ఇక తిరువీర్ నటించిన గత చిత్రం పాపం ప్రతాప్‌లో కూడా పెళ్ళి తరువాత ఒక సమస్య.. దానివలన పడిన ఇబ్బందులు చూపించారు. ఇప్పుడు ఓ సుకుమారిలో మరో సమస్యను పెట్టారు. అయితే ఇందులో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు ఉండబోతున్నాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరిని ముట్టుకున్నా షాక్ కొడుతుంది. ఇది కొత్త కాన్సెప్ట్ లానే అనిపిస్తుంది. మరి ఈ సినిమాతో తిరువీర్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.



# అది ఫేక్ అకౌంట్..

లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం.. బ్లాక్‌బస్టర్ హిట్లతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న నటి మీనాక్షి చౌదరి తాజా ఫేక్ అకౌంట్ బాధితురాలిగా మారారు. ఇటీవల తన పేరు, ఫొటో, నంబర్ వైరల్ అవుతున్న ఒక ఫేక్ అకౌంట్‌పై ఆమె స్పందించారు. తన ఫొటో, ఫేక్ నంబర్‌తో మోసం చేయడానికి ఎవరో ప్రయత్నిస్తున్నారని అభిమానులను అప్రమత్తం చేశారు. దీనికి సంబంధించి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా మీనాక్షి స్పందించారు. ఈ నంబర్ నుంచి మీకు కాల్ వస్తే రిపోర్ట్ చేయండి. ఇది నేను కాదు. ఈ సమాచారాన్ని అందించి నన్ను అప్రమత్తం చేసిన వారికి ధన్యవాదాలు.. అని ఆమె చెప్పారు. ప్రస్తుతానికి అనేక ప్రాజెక్టుల్లో మీనాక్షి బిజీగా ఉన్నారు. నాగచైతన్య కథానాయకుడిగా, కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న 'వృషకర్మ'లో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు. అభిమానులు, సినీ ప్రేమికుల్లో భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం డిసెంబరులో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఇల్లు'.. 14 నుంచి ఈటీవీ విన్ కథాసుథలో



హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, అనీశ్ కురువిల్ల, పవన్ రమేశ్, క్యాంప్ శశి కీలక పాత్రలు పోషించిన షార్ట్ ఫిల్మ్ 'ఇల్లు'. ఈటీవీ విన్ లోని కథాసుథ కోసం దీనిని కిశోర్ మారిశెట్టి నిర్మించారు. రోహిత్, శశి తెరకెక్కించిన 'ఇల్లు' ఈ నెల 14 నుండి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం మీడియాకు స్పెషల్ స్క్రీనింగ్ చేసి, ఆ తర్వాత మీడియా సమావేశాన్ని చిత్ర బృందం ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ, 'ఒక సాధారణ కథను సహజ సిద్ధంగా, అందంగా ప్రేక్షకులు ముందుకు తీసుకుని రావడం అనేది ఎంతో క్లిష్టమైన విషయం. జూన్ 14 నుంచి స్ట్రీమింగ్ కానున్న 'ఇల్లు' మీ మనసులో ఎంతో ప్రశాంతతను నింపుతుంది' అని అన్నారు. నటి బిందు చంద్రమౌళి మాట్లాడుతూ, ' నాకు ఈ చిత్ర దర్శకులు రోహిత్, శశి ఎంతో కాలం నుండి తెలుసు. నాకు 'ఇల్లు'లో నటించేందుకు అవకాశం ఇచ్చిన వీరికి ధన్యవాదాలు. మేం రెగ్యులర్ గా చేసే నటనకు ఇది కాస్త భిన్నంగా ఉంటుంది. మొదటిసారి నేను 'ఇల్లు' చూసినప్పుడు నాకు ఏం చెప్పాలో కూడా మాటలు రాలేదు, అంత బాగుంది. నాకు బాగా నచ్చేసింది. వివేక్ సాగర్ సంగీతం చాలా అద్భుతంగా అనిపించిందన్నారు. నటుడు అనీష్ కురువిల్ల మాట్లాడుతూ, 'దర్శకులు శశి, రోహిత్ కష్టాన్ని, వారి ఆలోచనలను నేను దగ్గరగా గమనించాను. ఇటువంటి ప్రతిభ ఉన్న వారిని ఎంకరేజ్ చేసినందుకు ఈటీవీ విన్ వారికి థ్యాంక్స్. ఇటువంటి సహజ సిద్ధమైన పాత్రలో నటించడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఇటువంటి కథలకు ఇది ఆరంభం మాత్రమే' అని అన్నారు. దర్శకుడు రోహిత్ మాట్లాడుతూ, 'ఈ సినిమాను చాలా పద్ధతిగా చేశాం. ఈ రోజుల్లో ఒక చిన్న కథను చూపించడం, దానికి సంగీతం తోడుగా ఉండి ప్రేక్షకులకు చేరడం ఒక ప్రత్యేకమైన విషయం. అని చెప్పారు. నిర్మాత కిషోర్ మారిశెట్టి మాట్లాడుతూ, 'నేను మనోహరి ఆర్ట్స్ ద్వారా ముందుగా 'రాణి' అని ఆహాలో ఒక ప్రాజెక్ట్ చేశాం. సినిమాలు కూడా చేశాను. ఇప్పుడు నిర్మాతగా మారడానికి కారణం రామానాయుడు, రామోజీ వంటి పెద్దలే. ఒక ఆర్టిస్టుగా నేను ఇండస్ట్రీకి వచ్చినప్పటికీ ప్రొడక్షన్ ఎలా చేయాలి అనేది నేర్చుకున్నాను. కొత్త కంటెంట్ తీసుకునే రావడం నాకు సంతోషాన్నిస్తోంది. ఈ ప్రాజెక్ట్ నా దగ్గరకి వచ్చినప్పుడు నాకు దర్శకులపై మంచి నమ్మకం కలిగింది. వీరి దర్శకత్వ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. వారి ఆలోచన చూసి నేను ఆశ్చర్యపోయాను. హర్షవర్ధన్ లాంటి సీనియర్ నటుడు ఈ పాత్ర చేయడం ఒక పెద్ద విషయం' అని అన్నారు.

# ఎనభై దాటినా తగ్గని ఎనర్జీ..

పని విషయంలో కుర్రాళ్లు కూడా తనతో పోటీ పడలేరని నిరూపించారు బాలీవుడ్‌దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్. వయసు కేవలం ఓ సంఖ్య మాత్రమే.. పనిపై ఆసక్తి ఉంటే అలుపనేదే రాదని మరోసారి రుజువు చేశారు. ఎనభై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో ఒకేరోజు ఏకంగా12లఘు చిత్రాల షూటింగ్ పూర్తిచేసి అందరినీ అవాక్కయ్యేలా చేశారు. ఈ విషయాన్ని ఆయన తన బ్లాగ్ పోస్ట్‌లో శనివారం



వెల్లడించారు. "పని అంటే పనే.. ఒక్కరోజే 12 లఘు చిత్రాల షూటింగ్, 2 స్టిల్ షూట్లు పూర్తయ్యాయి. ఆ పనులన్నీ సాగుతూనే ఉంటాయి. కానీ, మీతో ఈ విషయాలు పంచుకోవడం ఆగదు" అని ఆయన బ్లాగ్ లో రాసుకొచ్చారు. "శ్రద్ధగా అధ్యయనం చేయడం..పరిస్థితులకు రాజీ పడకపోవడం.. ఏసీ గదుల్లో సౌకర్యవంతమైన దుస్తులు ధరించినప్పటికీ పనిపై అంకితభావం తగ్గకపోవడం" అనే క్యాప్షన్‌తో బ్లాగ్‌లో ఆయన ఫొటోలు పంచుకున్నారు. పరిస్థితులు మారుతున్నప్పటికీ నేర్చుకోవడం కొనసాగించాలని, ఎప్పుడూ రాజీ పడకూడదని అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ షూటింగ్‌లో అమితాబ్ బిజీగా ఉన్నారు.